ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 74 పేజీలు: 12 వెల: 6.50

వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు
జెనీవాలో వేలానికి గోల్కొండ నీలి వజ్రం
9లో

## నేషనల్ హెరాల్డ్‌కేసులో సోనియా, రాహుల్ పేర్లు

### చార్జిషీట్ దాఖలు చేసిన ఇడి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ విదేశీ విభాగం చీఫ్ సామ్ పిట్రోడాపై మంగళవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రత్యేక కోర్టు ఏప్రిల్ 25ను విచారణ తేదీగా నిర్ణయించింది. ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఫిర్యాదును తదుపరి విచారణకు తీసుకుంటారు, అభియోగం ఆధారంగా... కక్షిదారుల తరపు ప్రత్యేక న్యాయవాది మరియు దర్యాప్తు అధికారి కూడా కేసు డైరీలను కోర్టు పరిశీలన కోసం సమర్పించేలా చూసుకోవాలి అని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై చార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. శనివారం ఇడి రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనంకోసం నోటీసులు జారీచేసింది. వీటిని నవంబర్ 2023లో >>2


మంగళవారం మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం

- రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లుతో హైకోర్టు భవనాల నిర్మాణం
- స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటుకు ఓకే
- విశాఖలో ఐటీ హిల్-3 పైన టిసిఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయింపు : సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఏప్రిల్15, ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌ను రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. సమావేశంలోదాదాపు 24అజెండా అంశాలపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రి వర్గంలో కీలక చర్చ జరిగింది.రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

దీనిపై మంత్రివర్గంలో చర్చించి తుదినిర్ణయం తీసుకుంది.మంత్రి వర్గం సిఆర్‌డిఎ 46 ఆధారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు ఆమోదం తెలిపింది.ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించింది.. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ + జీ+3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు... ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించనుంది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్సైపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదిస్తుంది. రూ. 30, 667 కోట్ల పెట్టుబలతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపిబిలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపింది. విశాఖ ఐటీ హిల్స్‌లో టిసిఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతుంది. టిసిఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర >>2



## చదువుకు పేదరికం అడ్డు కాదు

### 'షైనింగ్ స్టార్స్2025'లో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారని, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్.. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం.. మిమ్మల్నిచూసి చాలా గర్వపడుతున్నాని భావోద్వేగానికి గురయ్యారు. ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్‌లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్ 2025' >>2

## విజయసాయికి సిట్ నోటీసులు

**విజయవాడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో తన ప్రమేయం లేదని విజయసాయిరెడ్డి వాదిస్తున్నారు.ఇప్పటికే ఆ మేరకు ఆయన వాంగ్మూలం ఇచ్చారు.ఈ క్రమంలో సిఐడి ఆయనపై విచారణ చేస్తూనే ఉంది.ఈ క్రమంలో ఈ నెల 18న విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. విచారణకు హజరయ్యేందుకు విజయసాయి సుముఖంగా ఉన్నట్లు సమాచారం.ఈ కేసులో ఇప్పటికే ఆయన న్యాయ పోరాటం చేస్తున్నారు.

## పోలవరం, అమరావతి నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

### సచివాలయంలో మంత్రులు కేబినెట్ వివరాల వెల్లడి

**విజయవాడ. ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి జీవనాడి పోలవరం,అమరావతి మహా నగరాన్ని నిర్మించే దిశలో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోందని రాష్ట్ర మంత్రులు తెలిపారు.అయిదేళ్ల విధ్వంస పాలననుంచి ఆర్దికంగాను, సామాజికంగాను 10 నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సాధించామని తెలిపారు. రాష్ట్ర జల వనరులు, సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు, డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్‌లు మంగళవారం సచివాలయం ప్రాంగణంలో ప్రభుత్వం పథకాలు, మంత్రివర్గంలో తీసుకున్న పలు నిర్ణయాలు మీడియాకు వివరించారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ప్యాకేజీలకు సంబంధించి నల్లమల జలాశయాన్ని నింపడానికి అవసరమైన కీలక పనులకు రూ.106.39 కోట్ల పరిపాలనామోదానికి చేసిన ప్రతిపాదనలకు,"ఫీడర్ కాలువ మరియు తీగలేరు కాలువ హెడ్ వర్క్" పనులు కొనసాగించడానికి ఎంఇఐఎల్,హైదరాబాద్ కు మరియు "తూర్పు ప్రధాన కాలువ యొక్క హెడ్ రెగ్యులేటర్" పనులను ఎస్.సి.ఎల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్, హైదరాబాద్‌కు వర్క్ ఆర్డర్ జారీకి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రవర్గం ఆమోదం తెలిపింది. పోలవరం ప్రాజెక్ట్ యొక్క మిగిలిన హెడ్ వర్క్స్ పనులు అప్పగించబడిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు, ఒప్పంద షరతుల ప్రకారం చెల్లించవలసిన రూ.57.56 కోట్ల మొత్తాన్ని మరియు తుదిబిల్లుతో పాటు చెల్లించవలసిన రూ.36.37 కోట్ల చెల్లించేందుకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పేషీలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఒక వీడియోగ్రాఫర్ పోస్ట్‌ను నెలకు రూ.60,000/ పారితోషికంతో నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈవీడియోగ్రాఫర్ పదవీ కాలం ఉప మంత్రిపదవీ కాలానికి అనుగుణంగా కొనసాగించబడుతుంది. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం,రెల్లి గ్రామంలో రాష్ట్ర హోం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రానికి సర్వే నెంబర్లు 3671, 368లలో గల 516.58 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరం రూ. 27లక్షలకు కేటాయి స్తూ గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 630 ను రద్దు పరుస్తూ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2018 ఆగస్టులో సంభవించిన తుఫాన్ కారణంగా కురిచిన భారీ వర్షాలకు యర్రకాల్వ పరివాహక ప్రాంతంలో పడిన గండ్లు ఇతర 48 పునరుద్ధరణ పనులను తాత్కాలిక ప్రాతిపదికన రూ.331 లక్షల అంచనా వ్యయంతో చేసిన పనులకు పోస్ట్ ప్యాక్టో పరిపాలన ఆమోదానికి చేసినప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, బైరుగనిపల్లె మొత్తం 1.99 ఎకరాల ప్రభుత్వ భూమిని, అదే గ్రామం లోని మొత్తం 1.31 ఎకరాల పట్టా భూమితో మార్పిడి చేయడానికి మంత్రివర్గం ఆమోదించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా,ముత్తుకూరు వ కృష్ణపట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాలను సమానంగా చూడాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఈ సందర్భంగా దామాషా పద్ధతిలో ఎవరెవరికి ఏ రకమైన ప్రయోజనాలు కల్పించాలన్న ఆలోచనకు రూపమే కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో నియంతృత్వం, కక్షసాధింపు తప్ప మరే ఆలోచన చేయని గత ప్రభుత్వానికి, అందరికీ మంచి >>2


మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు నిమ్మల, దుర్గేష్, అనిత, వీరాంజనేయ స్వామి

## కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను సృష్టిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1136 ఎస్జీటీలు, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆటిజం సహా, మానసిక వైకల్యం కలిగిన వారికి విద్యను బోధించేలా ఈ ప్రత్యేక ఉపాధ్యాయులను భర్తీ చేయాల్సిందిగా పేర్కొంటూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఇక మెగా డిఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 439, బిసి సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి.

## అమరావతి భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు

### - మంత్రి నారాయణ


మంగళవారం మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారని.. దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో >>2

## సకల సౌకర్యాలతో అలిపిరిలో బేస్‌క్యాంప్!



### 25వేలమంది భక్తులు వేచివుండేలా ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన....త్వరితగతిన దర్శనం చేయించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం దేశం నుండి తిరుమలకు వచ్చే భక్తులను అలిపిరివద్ద వేచివుండేందుకు వీలుగా 15 హెక్టార్ల విస్తీర్ణంలో 'బేస్‌క్యాంపు' ఏర్పాటు చేయాలని ఇప్పటికే టిటిడి ట్రస్ట్‌బోర్డు నిర్ణయించింది. గతనెలలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై వెల్లడించడంతో ప్రస్తుతం కార్యాచరణ దిశగా అడుగులేస్తోంది. తిరుమలలో ప్రస్తుతం ఉన్న అతిథిగృహాలు, విశ్రాంతి గృహాలు, కాటేజీలు 7,700వరకు గదులు ఉన్నాయి. యాత్రికుల వసతి సముదాయాలు 1,2,3లలో బసచేసేందుకు వీలుగా 6,800 లాకర్లు ఉన్నాయి. ఈ సౌకర్యాలతో 50వేలమంది వరకు భక్తులకు మాత్రమే వసతి కల్పించడం సులభమవుతుంది. ఆపై >>2

## 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?



**విజయవాడ, ఏప్రిల్ 15:** ఆంధ్రప్రదేశ్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆదాయానిచ్చే ఆక్వా సాగు ఆశాజనకంగానే ఉన్నా ట్రంప్ సుంకాల భారంతో కుదేలైపోయి, వాటి సాగుదారులు పంట విరామం (క్రాప్ హాలిడే) యోచనలో పడ్డారు.

ఈ సంక్లిష్ట పరిస్థితుల నుంచి రైతు ఎప్పటికీ బయట పడతాడో చెప్పలేని పరిస్థితి ఉంది.ప్రస్తుతమున్న తరుణంలో తమ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం 'క్రాప్ హాలిడే' (పంట విరామం) గురించి ఆలోచిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి చేతి కొచ్చి, సాగు కోసం చేసిన అప్పులు తీరతాయో లేదో అర్థం కాని పరిస్థితిలో తలపట్టుకుని కూర్చున్నాడు. ట్రంప్ సుంకంతో అమెరికాకు ప్రధానంగా వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు ఆగిపోయాయి. ఆ సమస్య నుంచి ఎప్పటికి గట్టెక్కుతామో, అసలు గట్టెక్కుతామో లేదోకూడా తెలియని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సాగుకు ముందు హెచ్చరికలు ఉండి ఉంటే రైతులు ప్రత్యామ్నాయం ఆలోచించుకుని ఉండే వారు. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు. సాగు బాగా జరిగి తీరా చెప్పుకోదగిన పంట చేతికందాకా అమెరికా సుంకాల భారం నెత్తిన పడింది. దాంతో రొయ్యల పంట ముందుకు కదిలే దారి లేదు. ఆక్వా రైతు ఇరుకున పడ్డాడు. అతని పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరిగా మారింది.

సుంకాల భారంతో విదేశాలకు వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు స్వదేశంలోనే ఉండి పోయాయి. ప్రస్తుతం రొయ్యల ఉత్పత్తులు చెరువుల్లోనే ఉన్నాయి. వాటిని నిల్వచేసిన సందర్భంలోనూ నిల్వ ఛార్జీల భారం పెరిగింది. అయినా సాగు ఉత్పత్తుల్ని నిల్వ చేయగల శీతల గిడ్డంగులు కూడా తగినన్ని లేవు. పూర్తిగా ఎగుమతులు జరిగితే తప్ప కొత్త పంట వేసేందుకు అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఏమి చేసినా ఆక్వా రైతులకు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి కనిపించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆక్వా రైతును ఊరడించడం సాధ్యమయ్యే పని కాదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం తాను చేయగలిగినంతా చేస్తున్నామన్న నమ్మకం కలిగించే ప్రయత్నంచేస్తోంది. ఆక్వా రైతు నిలబడాలంటే >>2

## రెండు నెలలు సముద్రంలో వేట నిషేధం

### ఉత్తర్వులు జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో వేటనిషేధం అమలులోకి వచ్చింది.ప్రతి ఏడాది రెండు నెలల పాటు సముద్రంలో మత్స్య సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వేట నిషేధం అమలు చేస్తుంది. దానికి అనుగుణంగా జూన్ 15 వరకు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకుండా కోస్ట్ కార్డ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేశారు. మరోవైపు వేట విరామం పరిహారం డబ్బులు ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఏడాదిలో పదినెలలు సముద్ర గర్భంలో మత్స్య సంపదను పట్టుకుని కుటుంబాలను పోషిస్తారు. కాకినాడ జిల్లాలో, ఆరు మండలాలలో 24,500 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. జిల్లాలో మెకనైజ్డ్ బోట్లు 483, మోటార్ బోట్లు 3,800 ఉన్నాయి.ఆ బోట్లకు ఉన్న ఇంజన్‌ల వల్ల సముద్రంలో గుడ్లు పూర్తిగా నాశనం అయిపోతున్నాయి. ఈ కాలంలో ఎక్కువగా మత్స్య సంపద అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఈ బోట్లు వలన అంతకంతకు తగ్గిపోతున్నాయి. దాని వలన నిషేధం అమలు చేస్తున్నారు. మరోవైపు జిల్లాలో 419 సాంప్రదాయ బోట్లు ఉన్నాయి. వాటి వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు ఇంజన్లు ఉండవు కాబట్టి ప్రమాదం లేదని వాటికి నిషేధం లేదు. యధావిధిగా ఆ బోటులు వేసుకుని సముద్రంలో వేటకు వెళ్లొచ్చు..ఒక్కొక్క బోటు మీద పదిమంది ఆధారపడి జీవనం సాగిస్తారు. కానీ వేట విరామం కావడంతో ఇళ్లకే పరి >>2

16-4pg2exHMNWJQE.qxd:16-4pg2exHMNWJQE.qxd 16/04/25 11:37 PM Page 1





ప్రధాని మోడీ హర్యానా పర్యటనలో మంగళవారం వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరితో భేటీ అయిన దృశ్యం

# నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

>> చేయాలన్న ఆలోచన, అందరినీ సమాన భాగస్వామ్యులను చేస్తూ ప్రజాస్వామిక విధానంలో పరిపాలన చేస్తున్న నేటి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా కేబినెట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఎలా అమలు చేస్తుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతుందన్నారు. తద్వారా ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టే అవకాశం ఉందన్నారు. అంతేగాక ప్రజలకు అవసరమైన అంశాలను ప్రధానంగా చర్చించి రూపకల్పన చేసేందుకు కేబినెట్ సమావేశాలు దోహదపడుతున్నాయన్నారు.

కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులతో చర్చించి ప్రజాస్వామిక విధానంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటున్నారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు నీళ్లొదిలేసి నాలుగు గోడల మధ్య నిర్ణయించుకున్న పరిస్థితులకు భిన్నంగా నేడు ప్రజల ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఏ రకమైన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చన్న విధానంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు చూపిస్తున్న చొరవ రాష్ట్రానికి శుభసూచకమని ప్రతి ఒక్కరూ భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలన్న ఆలోచనతో, అవకాశాలు లభించక వెనకబడిపోతున్న వర్గాలకు సరైన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు.

పర్యాటకం, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం, నాణ్యమైన ఎరువుల సరఫరా, ప్రకృతి వ్యవసాయం పెంపొందించడం తదితర అంశాలతో ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరమైన అంశాలను భూతద్దంలో చూపించి, దుష్ప్రచారాలు చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదని హెచ్చరించారు. మనుషులను కులాలు, మతాలు, వర్గాలుగా విడదీసి ఏదో రకంగా ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం విపక్షానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు ప్రధాన పార్టీల సమన్వయంతో నడిచే ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే ప్రభుత్వమిది అన్నారు. అధికారపక్షంపై విపక్షం ఎంత బురదజల్లాలనుకున్నా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా, లేని విషయం ఉన్నట్లుగా చిత్రీకరించినా, సూటిపోటి మాటలతో బురద జల్లినా, ప్రజలను భ్రమింపజేయాలని చూసినా ఇకపై వారి ఆటలు సాగవని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు.

# భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు

>> సిఎం ఉన్నారని మంత్రి తెలిపారు...అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు.. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని...అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్‌ను కోరుకుంటున్నారని అన్నారు. భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రెయిన్లు,ఇతర మౌలిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు...ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు. ..అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు...అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు..అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యంగత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది. దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు. అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయేకు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ గతంలో అనంతవరం కొండను సీఆర్డీయేకు కేటాయించారని అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్లలోతు వరకూ తవ్వేశారని అన్నారు. అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు.

ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిరాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నా యన్నారు. ఒక నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

# కేబినెట్ ఆమోదం

>> పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయింపుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డిపిఆర్‌లకు ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం... నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఎపిఐఐసికు భూ కేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది.అమరావతి నిర్మాణం కోసం అవసరమైన నిధుల సమీకరించుకునేందుకు సమావేశంలో మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చించింది..ఇందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి ఇచ్చింది.. రాజధాని పరిధిలో 92 పనులకు గాను 65 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. అందుకు మంత్రి మండలి సుదీర్ఘ చర్చించిన మీదట అనుమతినిచ్చింది.

నూతన అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్ దక్కించుకున్న సంస్థలకు పనులు కేటాయించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 5వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దాదాపు 30,667 కోట్ల పెట్టుబడులు, 32,133 ఉద్యోగాలు వచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలియజేసింది. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపు చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ నివేదిక పైనా చర్చించి నిర్ణయం తీసుకుంది.అన్ని విధాలు ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి మండలి నిర్ణయించింది,రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారపద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థల పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలకు ఎస్ఐపిబిఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో టిసిఎస్ కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. మంత్రిమండలిలో రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారపద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సి రంగాల్లో 16 సంస్థల పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలకు టిసిఎస్ ఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. ఇవే అంశాలపై మంత్రి మండలి సమావేశంలో కీలకంగా చర్చించి ఆమోదం తెలిపారు.

# సోనియా, రాహుల్ పేర్లు

>> కాంగ్రెస్ నియంత్రణలో ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ లేదా ఎజెఎల్ ఇడి మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తుకు జత చేసింది.ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని కోరుతూ జారీ చేసిన నోటీసులు ఢిల్లీ, ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఆస్తులు మరియు లక్నోలోని బిశేశ్వర్ నాథ్ రోడ్‌లోని తిరిలి భవనంపై అతికించారు.ఈ కేసుపై ఇడి దర్యాప్తు 2021లో ప్రారంభమైంది, జూన్ 26, 2014న న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పాటియాలా హౌస్ కోర్టులు జారీ చేసిన ఉత్తర్వు ఆధారంగా. ఈ కేసు బిజెపికి చెందిన సుబ్రమణియన్ స్వామి దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా జరిగింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరియు అనేక మంది ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు యంగ్ ఇండియ అనే ప్రైవేట్ కంపెనీతో సహా అనేక మంది ప్రముఖ రాజకీయ నాయకులు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కి చెందిన రూ. 2000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు ఆరోపించింది.నేషనల్ హెరాల్డ్‌ను ఎజెఎల్ ప్రచురిస్తున్న సంగతి తెలిసిందే. మరియు యంగ్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉంది. కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ యంగ్ ఇండియలో మెజారిటీ వాటాదారులు, వారిలో ఒక్కొక్కరు 38 శాతం వాటాలను కలిగి ఉన్నారు.ఇదిలా ఉండగా, హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా భర్త మరియు రాహుల్ గాంధీ బావమరిది అయిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన కొన్ని గంటలకే చార్జిషీట్ దాఖలు చేసింది.తనపై వచ్చిన ఆరోపణలను రాజకీయ ప్రతీకారంగా వాద్రా తోసిపుచ్చారు, ఏజెన్సీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి తాను ఇప్పటికే గంటలు గడిపానని మరియు వేల పేజీల పత్రాలను సమర్పించానని చెప్పారు.

**ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఇడి నోటీసులు**

వ్యాపారవేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి నోటీసులు పంపింది. హర్యానాలోని శికోపూర్ గ్రామంలో జరిగిన భూమి కొనుగోళ్లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మంగళవారం విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. ఇడి సమన్లు జారీ అయిన తర్వాత వాద్ర తన నివాసం నుంచి ఢిల్లీలోని ఇడి కార్యలయానికి కాలినడకన వెళ్లారు. ఈ సందర్భంగా ఇడి కార్యలయం ముందు మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఏదైనా మంచి చేసినప్పుడల్లా తనను అణచివేయడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. ఇడి సమన్లు జారీ చేయడాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థల అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. తన దగ్గర ఏమి లేదని, అందుకే తనకు ఎటువంటి భయం లేదని తెలిపారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చెప్పారు.

# వేట నిషేధం

>> మితం కావలసి వస్తుంది.గంగపుత్రులుకి వేరేపని చేయడం కూడా రాదు. బోట్లు రిపేరు చేసుకోవడం, వలలు కట్టుకోవడం వంటి పనులు చేసుకుని కాలక్షేపం చేస్తారు. మరోవైపు గత ప్రభుత్వంలో వేట విరామం సమయంలో ఒక్కొక్క కుటుంబానికి 10,000 ప్రభుత్వం తరఫున సాయం అందించారు. అయితే ఆ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా ఆ డబ్బులు ఇవ్వలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10,000 ను ఇరవై వేలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి గత ఏడాది పెండింగ్ 10000 ఇవ్వడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది నుంచి పెంచిన 20000 ఎప్పుడు ఇస్తారో ఇంకా క్లారిటీ రాలేదు. అర్హుల జాబితాను నిర్ధారించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.తదియ మ.1.16
అనూరాధ పూర్తి
వర్జ్యం ఉ.7.38-ఉ.9.25
దు.ఉ.11.43-మ.12.33
శుభసమయం : ఉ.9.30-10.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారించుకుంటారు.

**సింహం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం పెరుగుతుంది.

**కన్య :** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఋణపత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ఎదుటవారిని ఆకట్టుకుంటారు. విలువైన ఆభరణాలు కోనుగోలు చేస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశా జనకంగా వుంటాయి.

**కుంభం:** ఊహించని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. అనుకోని ఆహ్వానాలు.

**మీనం :** సన్నిహితులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?

>> ఎన్నో చేయాలి. అన్ని రకాలా మేలు చేసే పనిలో ప్రభుత్వ పెద్దలు నిమగ్నమైనారు. ఆక్వా రైతుకు నష్టం లేకుండా చేయలేకపోతే మరో పంటకు వెళ్లలేని పరిస్థితిలో కొంత కాలం పంటకు విరామం (క్రాప్ హాలిడే) ప్రకటించడమొక్కటే వారి ముందున్న తక్షణ కర్తవ్యం. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు విదేశీ మారక ద్రవ్య నష్టం ఒకటి, ఆక్వా రైతు పంటల మార్పిడికి అవకాశం లేక దిగాలు పడడం రెండవది. వీటిలో ఏది జరిగినా .... వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత భూ ఆధార సాగు మీద ఆధార పడిన రైతు కుమిలిపోయి నష్టపోతే చివరకు అంతిమ నష్టం ప్రభుత్వానిదే అవుతుంది.

అమెరికా ఎగుమతులు, సుంకాల విషయంలో ఎప్పుడు స్పష్టత వస్తుందో చెప్పలేని పరిస్థితి. దానాదీనా మహా అయితే 27 శాతం సుంకం నుంచి 26 శాతానికి తగ్గుతుందనే మాట వినవస్తున్నా అది రైతుకు చెప్పుకోదగిన ఊరట కాదు. విదేశీ సంస్థలతో రొయ్యల పెంపకం దారులు, ఎగుమతి సంస్థలు చేసుకున్న ఒప్పందాల మేరకు కొత్త సుంకాల భారంతో గిట్టుబాటు కాక వారి మధ్య ఒప్పందాలు రద్దు చేసుకుంటున్నారని బోగట్టా. దేశీయంగా ఇతర రాష్ట్రాలకు, లేదా ఇతర దేశాలకు రొయ్యల ఉత్పత్తులు ఎగుమతి చేద్దామన్నా రొయ్యల కొనుగోలు సంస్థలు సిండికేట్‌గా ఏర్పడి రొయ్యల కౌంట్ ధరలు తగ్గించేయడం వలన రైతులు చేతులెత్తేశారు. ఆది నుంచి రొయ్యలు, చేపల మార్కెటింగ్‌పై మత్స్య శాఖకు ప్రత్యేక నియంత్రణ ఏదీ లేదు. విదేశీ సుంకాల వ్యవస్థ అస్తవ్యస్త గతి పట్టినప్పుడు కొత్తగా చేయగలిగిన కాయకల్ప చికిత్సలేవీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేవు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏదో చేయాలని తపన పడుతోంది. ఈ నేపథ్యంలో రొయ్యల మేత తయారీ దారుల బీద మస్తాన్ రావుతో సంప్రదించి కేజీకి నాలుగు రూపాయలు తగ్గింపుపై రైతులకు మేత అందించే నిర్ణయం తీసుకోగలిగారు. వారికి ఏ విధంగా మేలు చేయగలమనే విషయంలో ఆక్వా అనుబంధ సంస్థలతో ముమ్మరంగా సమావేశాలు నిర్వహిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధిలో ప్రధానంగా కోస్తా జిల్లాలోని ఆరు జిల్లాల ఆక్వా పెంపకం దారులు ఆధారపడి జీవిస్తుంటారు. 2023-24 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ ఎగుమతులలో ప్రధానంగా రొయ్యలు అగ్రభాగాన్ని ఆక్రమించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండి 2.3 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన 327 వేల టన్నుల రొయ్యలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. కృష్ణాజిల్లాలో చెరువు యాజమానులవద్ద సాలుసరి కౌలుకు తీసుకుని రొయ్యల సాగు చేసుకునే పెంపకం దారులు ఎక్కువ మంది. వారు కౌలు సొమ్ము ముందే చెల్లించి చెరువులు తీసుకోవడం వల్ల, ఈసారి ఎదురయ్యే నష్టాలకు వారే జవాబు దారి వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌలు దారు నష్టం పూడ్చడం కష్టమే. అయినా ప్రభుత్వం కాస్త ముందడుగువేసి నష్ట పరిహారాన్ని చెల్లించగలిగితే, వారికి కొంత ఊరట లభించే అవకాశం ఉంది. ఈసారి పరిస్థితులను బట్టిల్లో కౌలు సాగుదారులకి ఎక్కువ ఇబ్బంది ఏర్పడిందన్నది ఎవరూ కాదనలేని నిజం. రొయ్యల సాగు, ఉత్పత్తుల కోల్డ్ స్టోరేజ్, రవాణా కార్యకలాపాల్లో పాల్గొనే వారంతా ఇప్పుడు పరోక్షంగా,ప్రత్యక్షంగా నష్టపోతున్న వారే. గత ఏడాది సెప్టెంబరు నాటికి అనధికారికంగా ఈ లెక్కలను పరిశీలిస్తే చేపలు, రొయ్యల చెరువులు మీద పని చేసే వారి సంఖ్య చూస్తే 20 లక్షల మంది ఉంటారని ఒక అంచనా. అమెరికా తీరుతో ఆక్వా రైతులు, వ్యాపారులు స్వల్ప వ్యవధిలో వందల కోట్ల రూపాయల మేరకు నష్టపోయారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయిన వాటిలో 92 శాతం రొయ్యలే. ఈక్వెడార్ వంటి దేశాలకు ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమేఉండగా భారతదేశం విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ సుంకాల విధింపులో వ్యత్యాసం వలన మత్స్య వాణిజ్య ఎగుమతులలో ఇతర దేశాలకు అనుకూలంగా మారింది. అన్ని సుంకాలను కలుపు కుంటే ఈక్వెడార్కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటుంది . మన రైతాంగం నష్టపోయినట్లే.

ఈ పరిణామాలతో ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి. ఆక్వా రైతులు ఎగుమతి దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భరోసా ఇచ్చింది.



జమ్ములో అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లకోసం మంగళవారం బారులు తీరిన యాత్రికులు

# చదువుకు పేదరికం అడ్డు కాదు

>> పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన 'షైనింగ్ స్టార్స్ 2025' కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు నా హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేట్ చేసుకునేందుకు ఇక్కడకు రావడం జరిగింది. పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు ఆదేశించడం జరిగింది. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు.. తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందని చెప్పడం జరిగింది.ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారుమీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్ నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు.

**మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి**

మిమ్మల్ని చూసి చాలామంది ఇన్ స్పైర్ కావాలి. టాప్ మార్కులు సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉన్నారు. వ్యాపారంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తారు. చదువు, వ్యాపారంలో నాకంటే బ్రాహ్మణి చాలా బెటర్. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి. అన్నివిధాల ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు విదేశీ విద్యకు ప్రత్నామ్నాయం తీసుకువస్తాం. నేను స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చదివేందుకు వెళ్లినప్పుడు మీ వద్ద ఎన్ని డబ్బులు ఉన్నాయి, బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉందని అడగలేదు. ఇంటర్వ్యూ తర్వాత కావాల్సిన వారికి లోన్, ఇంటర్న్‌షిప్ అందిస్తారు.

**పేదరికం వల్ల విద్య ఆగిపోకూడదనేది మా లక్ష్యం**

డబ్బులు లేవని పిల్లలు ఇబ్బందిపడకూడదనేది మా లక్ష్యం. మీరు ఈ స్థాయికి వచ్చారంటే తల్లిదండ్రుల త్యాగాల వల్లే. ఇది మర్చిపోకూడదు. కఠిన సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలి. 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకుని పోటీ చేశా. అనేక ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించాను. స్ట్రగుల్ ఉన్నప్పుడే గెలుస్తారు. కష్టమైనా ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. టార్గెట్ పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు ఈ శాఖను అప్పగించారు. ఇంటర్ తర్వాత కూడా ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి. అందరూ ఐటీ వైపే వెళ్లానుకోవడం కరెక్ట్ కాదు. ఇవాళ సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఒకటి క్లియర్ అయింది. నెల్లూరు, అనకాపల్లి సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు వస్తున్నాయి. కనిగిరిలో రిలయన్స్ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ ను ఏర్పాటుచేసింది. కొత్త సెక్టార్స్ వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయా రంగాలను ఎంచుకోవాలి.

**కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది**

జీవితం అనేది జర్నీ.. నాట్ డెస్టినేషన్. ఈ మధ్య కాలంలో విద్యార్థులు బాగా సున్నితంగా ఉంటున్నారు. ఇంటర్ ఫలితాలు ఎలా విడుదల చేయాలనేది మేం రెండు గంటల పాటు చర్చించాం. లక్ష్యం కోసం పనిచేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో వసతులను మెగురుపరుస్తాం. ఇంటర్మీడియట్‌లో యూనిఫాం అందిస్తే బాగుంటుందని చాలా మంది విద్యార్థులు కోరారు. మీ ఫీడ్ బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. సమస్యలు ఏవైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం. ఇంటర్ తర్వాత కాలేజీలకు వెళ్తారు. ఫ్రీడమ్‌ను దుర్వినియోగం చేసుకోవద్దు. కాలేజీల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ ను చేపట్టాం అన్నారు.

# నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటకరంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డాక్టర్ బుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్ఠాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు.

కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ,నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాల ప్రదానంనాటక, సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాల ఎంపిక జరిగినట్లు తెలిపారు.

# అలిపిరిలో బేస్‌క్యాంప్!

>> భక్తులు తిరుమలకు చేరుకుంటే ఖాళీస్థలాల్లో, పార్కుల్లో, రోడ్డపక్కన విశ్రాంతి తీసుకోవడం కనిపిస్తుంది. వర్షాకాలం,శీతాకాలంలో భక్తుల అవస్థలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో తిరుమలలో వసతి కష్టాల నుండి భక్తులకు ఉపశమనం కల్పించి, తిరుపతి అలిపిరి వద్ద వేచివుండేలా చూడనున్నారు. ఇందుకు బేస్‌క్యాంప్ నిర్మాణం అవసరంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చర్చించారు. విజన్ 2047లో అలిపిరిలో బేస్‌క్యాంప్ కూడా ఒక భాగం.ఇప్పటికే తిరుపతి అలిపిరి సమీపంలో వివిధ హోటళ్ళకు ఇచ్చిన స్థలాల లీజును కూడా టిటిడి ట్రస్ట్‌బోర్డు రద్దుచేసిన విషయం విదితమే.

**అలిపిరి వద్ద బేస్‌క్యాంప్:**

కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకొంటుండగా రోజువారీగా 70వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. వస్తున్న లక్షమంది భక్తులకు సకాలంలో దర్శనం చేయించడం, వసతి కల్పించడం టిటిడికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇప్పటికే తిరుమలలో దర్శనం టిక్కెట్, టోకెన్ ఉంటేనే భక్తులకు గదులు కేటాయింపు జరుగుతోంది. ఇవేమీ లేకుంటే గదులు ఇవ్వడం లేదు. తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంప్ నిర్మాణం వల్ల 25వేలమంది భక్తులకు పూర్తిసదుపాయాలతో వేచి వుండేందుకు వీలుగా విశ్రాంతి హాళ్లు, స్నానాల గదులు, అన్నప్రసాదం స్వీకరించేందుకు ప్రత్యేక హాళ్లు, లాకర్లు సదుపాయం కలుగుతుంది. భక్తులకు అలిపిరి వద్దే వసతి కోసం గదుల కేటాయింపు కేంద్రాలు, దర్శన టోకెన్ కౌంటర్లు ఏర్పాటు అవుతాయి. కళాప్రదర్శన కేంద్రం, ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉంటాయి. తిరుమలలో వాహనాల ట్రాఫిక్‌ను నియంత్రించడానికి బేస్‌క్యాంప్ కీలకం కానుంది.

**యాత్రికులవాహనాలు అలిపిరిలోనే:**

శేషాచలం కొండల్లో ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు యాత్రికుల వాహనాలు, డీజిల్,పెట్రోల్‌తో నడిచే వాహనాలను ఈ బేస్‌క్యాంప్ వరకే అనుమతించి,అక్కడ నుండి తిరుమలకు ఆర్టీసి బస్సులు, విద్యుత్‌తో నడిచే బస్సుల్లో యాత్రికులను చేర్చాలనే ప్రతిసాదన కూడా ఉంది. వాహనరద్దీ, కాలుష్యం తగ్గించే యోచనలో టిటిడి అధికారులు కూడా బేస్‌క్యాంప్ ఏర్పాటుపై ముందుకు కదులుతున్నారు.తిరుమలలో భక్తుల రద్దీ నియంత్రణతోబాటు వాహనాలను కొంతవరకు క్రమబద్ధీకరించేందుకు కూడా సులభమవుతుంది.

# మే 8 న విశాఖ లో తలసేమియా రన్


## రన్‌లో పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి

విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమౌతోంది. 2025 జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్‌వైజాగ్"ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా 10కే, 5కే లేదా 3కే రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు.ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు +91 9652974235/9100433499 నెంబర్ల కు సంప్రదించాలని కోరారు.

# 27న ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర పోటు వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఈనెల 27వతేదీ తిరుమలలో జరగనున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి అయిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఉత్వర్వులు జారీచేశారు. ఎన్నికల అధికారిగా వి.సురేష్‌బాబు నియమితులయ్యారు. మంగళవారం ఎన్నికల నిర్వహణ వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీలో 471మంది ఓటర్లు ఉన్నారన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడుగురు డైరెక్టర్లకు అవకాశం ఉంటుందని, 17వతేదీ గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ఈనెల 21వతేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. 22న నామినేషన్ల పరిశీలన, 23వతేదీ నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి మిగిలిన కార్యక్రమాలు నందకం వెనుకభాగంలో ఉన్న నీలారామ్ బిల్డింగ్‌లో జరుగుతాయన్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏడుమందికంటే ఎక్కువ పోటీలో ఉన్నట్లయితే ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఎన్నికలు ఎస్వీ హైస్కూల్లో నిర్వహించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నుండి అనుమతితీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రక్రియలో మరో నోటిఫికేషన్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్ష,కార్యదర్శి పదవులకు ఎంపిక ఉంటుందన్నారు.



# జగన్ కుట్రల్లో పడకండి

## - సిఎం చంద్రబాబు

- అంతర్గత విషయాలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకురండి
- అమరావతిలో మే2నపర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్,ఆయన పార్టీకి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలులేవని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అందుకే జగన్ కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టాలని అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నాడన్నారు.అతని కుట్రలను నమ్మవద్దన్నారు.పార్టీలో అంతర్గత విబేధాలు సహజం వాటిని అధిష్టానం దృష్టికి తీసుకుని రండి,బజారున పడటం,అధిష్టానికి అల్టిమేటం ఇవ్వడం వంటి అంశాలను ఎంత మాత్రం సహించమన్నారు.మంత్రులు,ఎంఎల్ఏ ముందు పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.,సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు. అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.అమరావతిలోప్రధాని నరేంద్ర మోదీ మే 2నపర్యటించనున్నట్లు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన మే 2వ తేదీన ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

3 ఏళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రహదారులు పూర్తి చేయాలన్న సీఎం వెల్లడించారు ఇన్ ఛార్జ్ మంత్రుల పర్యటనల్లో 3 పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని తేల్చి చెప్పారు. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.

# ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ పై విచారణ చేపట్టాలి

## - డిఎంఇని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిన ఘటన పట్ల వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్రమైన నివేదికను అందజేయాలని డిఎంఇ డాక్టర్ నరసింహంను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనకు దారితీసిన వ్యవస్థాగత, వ్యక్తిగత లోపాలపై దృష్టి సారించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యల్ని తీసుకునే దిశగా నివేదిక ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం


## శ్రీవారి ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,ఏప్రిల్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం ఎంఎల్ఎ పరిటాల సునీత, కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ మురళీపురుషోత్తమన్ వేర్వేరుగాఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏడుకొండలపై యధేచ్ఛగా డ్రోన్లు

## - విజిలెన్స్ అదుపులో రాజస్థాన్ యూట్యూబర్




**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పొరబాట్లు పైన పొరబాట్లు...అపచారాలు వెరసి కలియుగవైకుంఠం తిరుమల ఆలయ భద్రత గాలిలో దీపంలా మారింది. కొండపై అనుక్షణం అప్రమత్తంగా,డేగకళ్లతో పహారాకాయాల్సిన భద్రత సిబ్బంది పనితీరు నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. సాక్షాత్తు శ్రీవారు కొలువైన ఆలయంపై పరిసరాల్లో మంగళవారం సాయంత్రం ఓ అనుమానిత డ్రోన్ 10నిమిషాలపైగా ఎగురుతూ పరిసరాలు చిత్రీకరించినా తక్షణం కనిపెట్టలేని దుస్థితిలో విజిలెన్స్ వ్యవస్థ, సెక్యూరిటీ ఉండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆ తరువాత అందిన సమాచారంతో అప్రమత్తమైన టిటిడి విజిలెన్స్ నిఘా వర్గాలు డ్రోన్ ఎగిరిన ఆధారాలతో సిసికెమెరా ఫుటేజీని గమనించారు. ఆ తరువాత ఆలయం ముందున్న రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ అన్షుమన్ తరెజాను విజిలెన్స్ సిబ్బంది హరినామ సంకీర్తన మండపం వద్ద అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం సమగ్ర విచారణకు తిరుమల 1టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తిరుమలకు రావడం ఏకంగా ఆలయం పరిసరాల్లో,ఆలయంపైభాగాన డ్రోన్‌ను ఎగురవేసి చిత్రీకరించడం సంచలనం రేపుతోంది. ఇప్పటికే తరచూ ఆలయంపై విమానాలు ప్రయాణించడం ఆందోళన కలిగిస్తుంటే ఏకంగా ఓ భక్తుడు తిరుమలలో డ్రోన్‌ను ఎగురవేయడం భద్రతావ్యవస్థ పనితీరును మరోసారి హెచ్చరించడమేనని భక్తులు చెబుతున్నారు. మొన్నటికిమొన్న ఆలయంలోనికి ఏకంగా మహారాష్ట్ర భక్తులు పాదరక్షలతో మహద్వారం వద్దకు రావడం, మద్యం బాటిళ్ళు పట్టుబడటం, మద్యం సేవించి మాఢవీధుల్లో ఆగడాలు చేయడం వంటివి జరుగుతున్నా టిటిడి ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కఠినంగా ఆదేశాలిస్తున్నా అధికారులు మాత్రం షరామామూలే అన్నట్లు తయారయ్యారు. ఎవరైనా అనుమానాస్పదంగా నిషేధిత పదార్థాలు, ఇతర వస్తువులతో వచ్చినా విజిలెన్స్, పోలీసు వ్యవస్థ చేసేదేముండదనేది విమర్శలు. రాజస్థాన్ యూట్యూబర్ డ్రోన్‌తో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎలా తప్పించువచ్చాడనేది ఇప్పుడు సమాధానాలు లేని ప్రశ్నలే. అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎస్‌పిఎఫ్ సిబ్బంది స్థానంలో లాఅండ్‌ఆర్డర్ సివిల్, ఏఆర్ పోలీసులను నియమించాలని, టిటిడి సెక్యూరిటీగాకుండా వారిస్థానంలో ఆక్టోపస్ సిబ్బందిని తనిఖీలకు ఉంచాలనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు.

# కేంద్ర గిరిజన వర్సిటీ నిర్మాణానికి సహకారం :సిఎం చంద్రబాబు

## - ముఖ్యమంత్రిని కలిసిన వర్సిటీ విసి, అధికారులు

**విజయవాడ ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి....భవనాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం చెప్పారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా...ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా...ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని వర్సిటి అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రం నుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు.2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటి నుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని...

.నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువులు సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.



## ఎస్సీ,ఎస్టీ వర్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబువైపే

### - మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** సమాజం లో ఎస్సీ ఎస్టీ వర్గాలు 90శాతం చంద్రబాబుకి జై కొడుతున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి తెలిపారు.మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలుచేపట్టిన తర్వాత అట్టడుగు వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నారన్నారు. ప్రతికుటుంబానికి ఆదుకునే విధంగా ప్రణాళికలు రచిస్తూ సమాజంలోని అన్నివర్గాలను భాగస్వాములను చేస్తూ ఇది ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తుచేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.పి ఫోర్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో నలుమూలలు పర్యటిస్తూ ఆర్థిక వ్యత్యాసాలను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు.ఈ విషయాన్నిజీర్ణించుకోవాలని వైకాపా నాయకులు పనికట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తు న్నారన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ నియోజకవర్గంలో దళితులైన రెండు వర్గాలను ఒక వేదికమీదకు తెచ్చి వారి అభివృద్ధి బాధ్యతను తీసుకుంటున్నట్లు ప్రకటించడంపై రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎస్టీలు హర్షం వ్యక్తంచేస్తున్నారని వివరించారు.వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని రెండు దశాబ్దాల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారని అదే విషయం ఇప్పుడు కార్యరూపం దాల్చిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండే వర్గీకరణ మతాల మధ్య ముస్లీం సంబంధించి

## ఇంద్రకీలాద్రిపై చోరీ

**విజయవాడ, ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద కారులో ఉంచిన బంగారం చోరీకి గురైంది. ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద పార్క్ చేసిన కారులోని బంగారం భారీగా చోరీ అయింది. 25 కాసులకుపైగా బంగారం చోరీ అయిందని బాధితులు వాపోయారు.

అమలాపురంలో జరగనున్న వివాహానికి హాజరయ్యేందుకు వెళ్తూ.. మార్గ మధ్యలో దుర్గమ్మ వారిని దర్శించుకొనేందుకు కారును ఓంకారం టర్నింగ్ వద్ద ఉంచారు. అనంతరం వారంతా దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి కారులోని బంగారం మాయమైనట్లు గుర్తించారు.

దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే బంగారం చోరీకి గురైన ప్రాంతంలో సీసీ ఫుటేజ్ పరిశీలించేందుకు పోలీసులు సమాయత్త మయ్యారు. అయితే సదరు సీసీ కెమెరాలు పని చేయడం లేదని పోలీసులు ఈ సందర్భంగా గుర్తించారు.

# జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటనపై పోలీసుల ఫోకస్

- పైలెట్, కో పైలెట్‌కు నోటీసులు ఇచ్చిన సికెపల్లి పోలీసులు
- నేడు న్యాయ వాదుల సమక్షంలో విచారణకు రానున్న పైలెట్లు
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి ఈ నెల 8వ తేదిన హెలీక్యాప్టర్‌లో వచ్చినప్పుడు కుంటిమద్ది హెలీప్యాడ్‌లో జరిగిన సంఘటనలపై సికెపల్లి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కుంటిమద్ది హెలీప్యాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివచణ ఇవ్వాలంటూ పైలెట్ అనిల్‌కుమార్‌తోపాటు కో పైలెట్ త్రయాజ్ జైన్‌కు సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. జిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కూడా నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదిన విచారణకు రావాలని 161 సిఆర్‌పిసి కింద సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కుంటిమద్దిలోని హెలీప్యాడ్‌లో హెలీక్యాప్టర్‌కు సంబంధించిన విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలీక్యాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైఎస్.జగన్ పర్యటన తర్వాత కుంటిమద్ది నుంచి హెలీక్యాప్టర్‌ను డెస్టినేషన్ పాయింట్‌కు తీసుకెళ్లకుండా హెలీక్యాప్టర్‌ను ఎక్కడకు తీసుకెళ్లారన్న కోణంలో కూడా పోలీసులు విచారించనున్నట్లు సమాచారం. బెంగుళూరు జక్కూర్‌లోని ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ కుంటిమద్దికి వచ్చినట్లు తెలుస్తోంది. కుంటిమద్ది నుంచి జక్కూర్‌కు మళ్లీ వెళ్లలేదని పోలీసుల అనుమానం. అదే విధంగా కుంటిమద్దిలో హెలీక్యాప్టర్ దిగేందుకు పోలీసుల అనుమతి తీసుకోలేదని కూడా పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో హెలీక్యాప్టర్‌కు సంబంధించి జిప్సన్‌ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాత్రం సరిగా స్పందించలేదని, తామంతా ఏవియేషన్ అధికారుల సూచనల మేరకు హెలీక్యాప్టర్ ల్యాండింగ్ డెస్టినేషన్ ఉంటుందని, తాము పక్కాగా నిబంధనలను పాటిస్తామని ఆ సంస్థ అధికారులు చెబుతున్నట్లు తెలియవచ్చింది. హెలీక్యాప్టర్‌లో విండ్ షీల్డ్ దెబ్బతిన్న తర్వాత విఐపిలను తీసుకుని వెళ్ల కూడదని తామైతే వెళ్లవచ్చని చెప్పడం ద్వారానే వైఎస్.జగన్ రోడ్డు మార్గాన వెళ్లారన్నారు.



పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్ జగన్

# రేపు విదేశాలకు సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిరోజులు విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం. బుధవారం రాత్రి చంద్రబాబు కుటుంబం విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లనుంది. గురువారం సాయంత్రం ఢిల్లీ నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం కావటంతో కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం. ఇది సీఎం చంద్రబాబు వ్యక్తిగత పర్యటన కావటంతో వివరాలను గోప్యంగా ఉంచారు.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

## - మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ను ఏవియేషన్ హబ్ గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ం రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. అందులో భాగంగా సచివాలయంలోని ఆర్ బీ మంత్రి కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని తెలియజేసారని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పెట్టుబడుదారులకు భరోసా ఇవ్వడం జరిగింది.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 120/MAU61-ADMN0IS(APWS)/4/2025-IS/2nd call, Dated:11.04.2025
ProcurementShort Tender Notice-Second Call
Name of Work :APCRDA-"Engaging an agency to maintain the HAPPYNEST website (https://www.happynest.live) for the period of 1 year" - Estimate Contract Value: Rs.20,40,000/- (Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from 16.04.2025 to 23.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 23.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 23.04.2025 @16.00Hrs.For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Addl. Commissioner, APCRDA, Vijayawada.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం. 01/e-pro./TO/2025-26 తేది: 11.04.2025
పనిపేరు: NTR జిల్లాలో ఇంద్రకీలాద్రి టన్నల్ ద్వారా NH-9 కు NH-5 కనెక్టింగ్ లింక్ రోడ్ యొక్క 4/8 కిమీ వద్ద ఎర్రకట్ట ROB కు ఎప్రోచ్ మరమ్మతులు మరియు జాయింట్ విస్తరింపుకు అత్యవసర మరమ్మతులు. అంచనా విలువ: రూ.4.90 లక్షలు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ/సమయం: 17.04.2025 నుండి 23.04.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in వీక్షించండి. ఫోన్ నం. 9963813422.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, విజయవాడ.
DIPR.NO. 16107/CL/ADVT/1/1/2022-23 తేది: 15.04.2025

"ఫారం నం. INC-26"
(కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 నిబంధన 30కు అనుగుణంగా)
ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క మార్పు కొరకు వార్తా పత్రికలో ప్రచురణ చేయనున్న ప్రకటన
కేంద్ర ప్రభుత్వం ఎదుట
రీజినల్ డైరక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, హైదరాబాద్, తెలంగాణ
కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 30 యొక్క ఉప నిబంధన (6) యొక్క క్లాజ్ (ఎ) మరియు కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) యొక్క విషయంలో
మరియు
మునారా అగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ 202, చందన్ టవర్స్, 1వ అంతస్తు, శ్రామిక విద్యాపీఠ్ రోడ్, మొగల్రాజపురం, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా, 520010 వద్ద దాని నమోదిత కార్యాలయం కలిగి వున్నదాని విషయంలో.
...పిటిషనర్
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, ఈ కంపెనీ, కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 13 క్రింద, 02వ రోజు ఏప్రిల్ 2025 బుధవారంన నిర్వర్తించబడిన అసాధారణ జనరల్ సమావేశంలో పాస్ట్ అయిన ప్రత్యేక తీర్మానం యొక్క టెరమ్స్ ప్రకారం కంపెనీ యొక్క మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు యొక్క నిర్ధారణ కోరుతూ దాని నమోదిత కార్యాలయం 'ఆంధ్రప్రదేశ్ యొక్క రాష్ట్రం' నుండి 'తెలంగాణ యొక్క రాష్ట్రానికి' కంపెనీ మార్పు చేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వానికి ఒక దరఖాస్తు పెట్టడానికి కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటిస్తున్నది.
కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు కారణంగా వారి ఆసక్తి ప్రభావితం అయ్యేటట్లు వున్న ఏ వ్యక్తి అయినా, MCA -21 పోర్టల్ (www.mca.gov.in) పై పెట్టుబడిదారు ఫిర్యాదు ఫారం దాఖలు చేయటంచే గానీ లేదా అందచేయవలసిన కారణం, అందచేయవచ్చు. అతడు/ఆమె యొక్క అభ్యంతరాలు అతడు/ఆమె యొక్క ఆసక్తి స్వభావం వ్యక్తీకరించే అఫిడవిట్ సపోర్ట్‌తో మరియు వ్యతిరేకత యొక్క ఆధారాలను, ఈ ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజులలోపుగా రీజినల్ డైరక్టర్, సౌత్ ఈస్ట్రన్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068 తెలంగాణ, ఇ-మెయిల్ ఐడి: rd.ser@mca.gov.in క్రింద పేర్కొనబడిన చిరునామా వద్ద దాని నమోదిత కార్యాలయం వద్దకు అప్లికంట్ కంపెనీకి కాపీతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించవలెను.
నమోదిత కార్యాలయం : 202, చందన్ టవర్స్, 1వ అంతస్తు, శ్రామిక విద్యాపీఠ్ రోడ్, మొగల్రాజపురం, కృష్ణా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా-520010.
దరఖాస్తుదారుని యొక్క తరపున మరియు కొరకు
మునారా అగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
సం/-. శ్రీరాములు నాయుడు చుక్కా
డైరెక్టర్
DIN: 08476683
తేది : 15.04.2025
ప్రదేశం : విజయవాడ.

వార్త

లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్య సిద్ధి జరుగుతుంది.

-డబ్ల్యు ఎమర్సన్


# ముందడుగు

విజయ్‌మాల్యా, మోహుల్ చోక్సీ, నీరవ్‌మోడీ, లలిత్ మోడీ వీళ్లెవరూ భారతీయ ఆత్మలు కాదు. లాభ సాటి వ్యాపారాలతో బాగా గడించి దేశ సరిహద్దులుదాటి మరో దేశంలో దాగిఉన్నవారే. స్వదేశంలో బాగా ఆర్జించాక వారి లొసుగులు వీరి విలాసాలు ఒక్కొక్కటి బయటపడే సరికి ముఖం చాటేశారు. భారత దేశ ఆర్థిక సంపదను కొల్లగొట్టి విదేశాలకు పారిపోయి దాక్కున్నవారే. ఇప్పుడు ఒక్కరొక్కరే కలుగులోంచి బయటపడుతున్నారు. కొందరు ఆర్థిక నేరగాళ్లయితే, కొందరు దేశ వినాశనానికి విధ్వంస రచన చేసిన వారు, వీళ్లను ఇండియాకు రప్పించడంలో కాస్తంత జాప్యం జరిగినా భారతీయ దౌత్యనీతి వారిని భారతీయ జైళ్లలో కూర్చో బెట్టగలిగింది. విజయ్ మాల్యా ఒకప్పటి లలిత్ మోడీ భారతీయ వాణిజ్యవర్గాల్లో బాగా పేరొందిన వారే. ప్రధానంగా ఆర్థిక నేరస్థులుగా ప్రకటితమయిన వారు బ్యాంకులను మోసగించారు. నిన్నగాక మొన్న బెల్జియంలో అరెస్టు అయిన వజ్రాల వ్యాపారి మోహుల్ చోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్ల మేరకు మోసం చేశారు. భారత దర్యాప్తు సంస్థలు సిబిసి ఐడి, ఇడి అభ్యర్థన మేరకు చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు రూ.13,800 కోట్లకుపైగా మోసం చేసినట్లు అభియోగాలున్నాయి. చిన్నచిన్న రుణాలకే వెంటపడి వేధించి వసూలు చేసే బ్యాంకులు, భారీ ఎత్తున గ్యారెంటీలు రాయించుకునే బ్యాంకులు ఎందుకంత ఉదాసీనంగా వ్యవహరించాయో ఆ లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక. 2018లో చోక్సీ అతని మేనల్లుడు నీరవ్ మోడీలిద్దరూ బ్యాంకు కుంభకోణాలు బయటపడగానే పారిపోయారు. ఆశ్రయించిన దేశాల పౌరసత్వాన్ని కూడా పొందగలిగారు. చోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం సాధించారు. దాంతో ఆ దేశ విదేశాంగ మంత్రి ఈఫీ ఛెత్‌గ్రీన్‌తో భారతదేశ దౌత్యాధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది తెలవగానే చోక్సీ బెల్జియం పౌరసత్వాన్ని పొందారు. ఇలా నేరస్థులకు దొరికినన్ని దారులు తక్కువేమీ కాదు. ఎన్నిదారులు వెతికినా అవన్నీ తప్పుడు పత్రాల సృష్టి ద్వారానే అన్నది విశదమే. చోక్సీ ఇప్పటికి భారతీయ పౌరుడే. ఇలా బహుళ పౌరసత్వంలో ఉన్నవారికి ప్రయోజనాలు అన్ని విధాలే. ఆయన మేనల్లుడు నీరవ్ మోడీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు స్కామ్ విజిల్ బ్లోయర్ హరిప్రసాద్ ఈ సందర్భంగా అభినందనీయుడు. భారతీయ దర్యాప్తు సంస్థలు విశ్వప్రయత్నం చేస్తే కొందరు ఆర్థిక నేరగాళ్లు బయటి కొస్తున్నారు. వారు దోచుకున్న బ్యాంకుల సొమ్మును కక్కించడమొక్కటే ముందుంది. ఖరీదైన న్యాయవాదులు ఇప్పటికే ఈ నేరస్తుల తరపున వకాల్తా పుచ్చుకుని వీళ్లే వరూ జైలు ఊచలు లెక్కించకుండా 'రోగాల పాట' మొద లెట్టేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఆర్థిక నేరస్థులంతా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకున్నా చివరికి చట్టం చేతికి దొరకక తప్పలేదు. పైగా ఖజానాలను బొక్కే సిన ఆర్థిక నేరస్థులకు అరదండాలు తప్పవని సాక్షాత్తూ ప్రధాని నరేంద్రమోడీ నిష్కర్షగా చెప్పనే చెప్పారు. ఇక ఆలస్యమేముంది. వాళ్లంతా దర్యాప్తు సంస్థల గాలానికి దాదాపు చిక్కినట్లే. 2020లో బెల్జియం భారత్ ఖైదీల మార్పిడి ఒప్పందాన్ని ప్రధాని మోడీ కొనసాగించడంతో చోక్సీ భారత్ దర్యాప్తు సంస్థలకు చిక్కారు. క్యాన్సర్ చికిత్స పేరిట తప్పించుకునే ప్రయత్నాన్ని భారత్ నిలువరించాలి. మానవ హక్కులు, రాజకీయ వేధింపులు, అక్రమ అరెస్టులు, అనారోగ్య సమస్యలు వంటి సవాలక్ష కారణాలు ఇలాంటి నేరస్థులను తాత్కాలికంగా రక్షిస్తూంటాయి. విచారణకు చిక్కకుండా శిక్షల వరకు రాకుండా కాపాడుతుంటాయి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ వ్యవస్థాపకుడు విజయమాల్యా ఎట్టకేలకు భారతీయ బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టిన సొమ్ములో కొంత మొత్తాన్ని కట్టేందుకు అంగీకరించారన్న సమాచారం వినవచ్చింది. కింగ్ ఫిషర్స్ ఎయిర్‌లైన్స్ నడపడం కోసం బ్యాంకుల నుండి మోసపూరిత లావాదేవీల్లో భాగంగా రూ.9.990 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. నిధులు విదేశాలకు తరలింపు, నిధుల దుర్వినియోగం ఆయనపై మోపబడిన నేరాలు. ఆయనపై బ్రిటన్‌లో దివాలా ప్రక్రియ నిరాకరించారు. ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్న విజయ్‌మాల్యాపై రూ.11,291 కోట్ల మేరకు విలువైన ఆర్థిక నేరాలున్నాయి. బిసిసిఐ మాజీ ప్రెసిడెంట్ లలిత్ మోడీపై రూ.3000 కోట్ల విలువైన ఆర్థిక అవకతవకల కేసులు ప్రధానంగా విదేశీ మారక ద్రవ్య ఉల్లంఘనల కేసుల్లో 16 చార్జిషీట్లు నమోదయ్యాయి. బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)లో రూ. 468 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగపరిచారు. మరో విదేశీ ఉల్లంఘనకేసు కూడా వెరశి రూ.5100 కోట్ల జరిమానా వేయదగిన కేసుల్లో నేరస్థుడు. కానీ భారతదేశం నుంచి తప్పించుకొని విదేశాల్లో తిరుగుతున్నాడు. లలిత్ మోడీ పనామా పాస్ట్ పోర్టు రద్దు, వంటి చర్యలు మాత్రమే అమలు జరిగాయి. ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులను 2017లోనే తిరస్కరించింది. తమకు వీలైన దారుల్లో వీరు దాక్కోవడం గమనించదగిన విషయం. ఇటీవల మోడీప్రభుత్వం సాధించిన విజయమేమిటంటే భారత్‌లోని ముంబయిలో జరిగిన విధ్వంస రచనకు బాధ్యుడైన తహవూర్ రణానానుఅరెస్టు చేసి విచారణలోకి దింపడం, వీటన్నిటిపై ప్రాసిక్యూషన్ నిరూపించగలిగి ప్రభుత్వ ఖజానాకు బ్యాంకుల నుండి కాజేసిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయగలిగితే భారత ప్రభుత్వం విజయం సాధించినట్లే!



మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.

షేక్స్పియర్



మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.

ప్లినీ

# ప్రజావాక్కు



## ప్రజల మనసును గెలవాలి

ఏప్రిల్ 7వ తారీఖున అహ్మదాబాద్‌లో నిర్వహించిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో రాహుల్ గాంధీతోబాటు అతిరథ మహారథులందరు పాల్గొన్నారు. దేశ సమస్యల మీద దృష్టిని పెట్టి పరిష్కారానికి మార్గాలు సూచించక కేవలం భారతీయ జనతా పార్టీ పరిపాలనను విమర్శించడంతోనే సమావేశం ముగిసింది. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనవంతు మాట్లాడిన విధానం నిజంగా కాంగ్రెసు పార్టీకిపునరుజ్జీవం పోసినట్టుగా చాలా బాగుంది. అయితే కొన్ని అపశ్రుతులు ఉన్నాయనిపిస్తోంది. మాది గాంధీ పరివార్ అయితే బిజెపిది గాడ్సే పరివార్ అనడం విన్నవారికి రుచించలేదు. చీటికి మాటికి పార్లమెంటులో గొడవలు చేయడం, వాకౌట్లు చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదే. అందరి ప్రజల మనసులను గెలవాలి. కొన్నివర్గాల వారినిమాత్రమే సంతుష్టి పరచాలనుకుంటే మాత్రం అనుకున్న ఫలితాలు అందని ద్రాక్షే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మాతృభాషను కాపాడుకుందాం

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగు భాషను మనం మరుగున పడేస్తున్నాం. ఇదంతా భాష మీద మనకున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మనం మన మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగి పోతూ వున్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ వున్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసివానిని సీజ్ చేయాలి.

-సి. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతి సరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపుపయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్న విషయం ఆందోళనకరం. ఇది ముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాల హాని తలపెట్టే పనులు ఇకనుంచి అయినా మానుకోవాలి. ప్రపంచ దేశాలకే పెను సవాళ్లుగా ఎదురవుతున్న గ్లోబల్ వార్మింగ్‌కై సమష్టి కృషితో ప్రయత్నించాలి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కార్పొరేట్ విద్యపై నియంత్రణ అవసరం

ఇటీవల కాలంలో దాదాపు ఒక రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా పరిషత్తు మండల పరిషత్తు మేనేజ్మెంట్ పాఠశాలలో, మున్సిపల్ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాలను పూర్వ విద్యార్థులు, దాతలు ఇచ్చిన విరాళాలతో పాఠశాల ప్రాంగణాల్లో నిర్మిస్తూ ఉన్నారు. వాటితోపాటు స్వామి వివేకానందుడు సర్వేపల్లి రాధాకృష్ణ గౌతమ బుద్ధుడు మొదలగు విగ్రహాలను నిర్మిస్తూ ఉన్నారు. ఒక్కోసారి కళామతల్లివిగ్రహం, తెలుగు తల్లి విగ్రహం కూడా నిర్మిస్తూ ఉన్నారు. నిజానికి ఇలాంటివి నిర్మించేటప్పుడు సంబంధిత యాజమాన్యాలకు తెలియచేసి వారి అనుమతి తీసుకుని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేయాలి. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యధేచ్ఛగా దోపిడీ చేస్తూ ఉన్నాయి. సందట్లో సెడేమియాగా ప్రైవేటు కార్పొరేటు వైద్యసంస్థలు ప్రజలను భయభ్రాంతులను చేస్తూదోపిడీ చేస్తూ ఉన్నాయి. వీటిని అరికట్టే బాధ్యత ప్రభుత్వాలకు లేదా?

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## ఉత్తమ ఉపాధ్యాయులను నియమించాలి

ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాడు. పాఠం చక్కగా ప్రిపేర్ అవుతాడు. విద్యార్థులను డౌట్స్ అడగమని ప్రోత్సహిస్తాడు. తరచుగా పరీక్షలు నిర్వహిస్తాడు. క్విజ్ నిర్వహిస్తాడు. ఆటలు ఆడిస్తాడు. జోక్స్, కథలు చెబుతాడు. బహుమతులు ఇస్తాడు. తక్కువ హోం వర్క్ ఇస్తాడు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాడు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రాతను మార్చే మూల్యాంకనం

**ఉపాధ్యాయులు లేదాపట్టభద్రులే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన ఓట్లు మునిగిపోతున్న రోజులివి. మనం ఎవరిని పరీక్షిస్తున్నాము ఎందుకు పరీక్షిస్తున్నాము ఏ విధంగా పరీక్షిస్తున్నాము అనే విషయాలు తెలియనంత కాలం పరీక్షలు, వాటి మూల్యాంకనం, ఫలితాలు అన్ని ఒక ప్రహసనంగానే నిలిచిపోతాయి. దారుణమైన మూల్యాంకనానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. జవాబు ఎన్ని పేజీలు రాశాడో చూసి మార్కులు వేయడం, జవాబు పత్రం బరువును చూసి మార్కులు వేయడం, ఇంగ్లీష్ మీడియం పేపర్లు తెలుగు మీడియం టీచర్లు దిద్దడం, తెలుగు మీడియం పేపర్లు ఇంగ్లీష్ మీడియం బోధించే టీచర్లు దిద్దడంలాంటి అసంబద్ధమైన విషయాలు మూల్యాంకనంలో చోటు చేసుకుని విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. ఈప్రక్రియలు అన్నింటినీ సజావుగా లోపరహితంగా పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తే విద్యార్థిలోకం నిజంగా హర్షిస్తుంది.**

శ్రీ శ్రీ కుమార్

మన దేశంలో పరీక్షలు ఒక ప్రహసనం లాంటివి. ఏడాది పొడుగునా చదివిన విద్యార్థి తెలివితేటలు కేవలం ఒక మూడు గంటల్లోనే పరీక్షించబడి అతడి భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తే ఆ ప్రభుత్వం 'పాస్' అయినట్లే. అదేమి విచిత్రమో ప్రశ్నాపత్రం చాలా రహస్యంగా తయారు చేయించి ముద్రించినా కొన్ని కార్పొరేట్ సంస్థలకు అంతే రహస్యంగా చేరి వారి విద్యార్థులకు అత్యధిక మార్కులు వచ్చే విధంగా నెట్వర్క్ జరుగుతుంది. ఇక పరీక్షాహాల్లో పరీక్ష నిర్వహణ కూడా ఒక 'పథకం ప్రకారం జరుగుతుంది. తనిఖీకి వచ్చిన అధికారులు పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మాత్రమే ప్రకటిస్తారు. సజావుగా జరుగుతున్నట్లు చెప్పరు. ఇక మూల్యాంకన దశ మొదలవుతుంది. అనుభవమున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లేదా అధ్యాపకులు ముఖ్యంగా 10వ తరగతి బోధిస్తున్న లేదా ఇంటర్మీడియట్ బోధిస్తున్న వారిని ఎగ్జామినర్లుగా నియమించాలి. ఈ ప్రక్రియలో కొందరు సిబ్బంది తమకు ఆరోగ్యం బాలేదని ఇంకా రకరకాల వ్యక్తిగత కారణాలతో స్పాట్ నుండి మినహాయింపు కోరుతారు. కొందరు మాత్రం అర్హత లేకపోయినా సదరు సబ్జెక్టు బోధించకపోయినా 'మేనేజ్ చేసుకుని మూల్యాంకనానికి హాజరవుతారు. ప్రభుత్వమేమో పరీక్షలు పూర్తయిన వెంటనే మూల్యాంకనం ప్రారంభించి కేవలం 40రోజుల్లోనే ఫలితాలు ప్రకటిస్తామని చెబుతుంది. ఎగ్జామినర్లు రోజుకు నిర్దిష్ట సంఖ్యలో జవాబు పత్రాలు దిద్దవలసి ఉంటుంది. కానీ క్యాంపు అధికారులు వారిపై ఒత్తిడి చేసి అంతకుమించిన సంఖ్యలో జవాబు పత్రాలు దిద్దిస్తారు. ఫలితంగా తప్పులు దొర్లుతాయి. ఎగ్జామినర్లకు 'కీ' పేపర్ ఎప్పుడు ఇవ్వరు. కేవలం ప్రతి ప్రశ్నకు రాయాల్సిన జవాబులో ఉండవలసిన పాయింట్ల (దాన్నే ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాల్యుయేషన్ అంటారు) ప్రకారంగా జవాబు పత్రాల మూల్యాంకనం జరగాలి. అంటే కచ్చితంగా సబ్జెక్టు బోధించినవారు మాత్రమే అభ్యర్థికి సరియైన న్యాయం చేయగలుగుతారు. కానీ ఇతరులు దిద్దినట్లయితే ఏమైనా జరగవచ్చు. బాగా రాసిన అభ్యర్థికి తక్కువ మార్కులు వేయవచ్చు, సరిగ్గారాయని అభ్యర్థికి ఎక్కువ మార్కులు వేయవచ్చు. ఏ అద్భుతమైన జరగవచ్చు. ఒక్కొక్కసారి ప్రశ్నకు కేటాయించిన మార్కుల కన్నా ఎక్కువ మార్కులు కూడా వేసిన సందర్భాలున్నాయి. ఎగ్జామినర్లు దిద్దినజవాబు పత్రాల్లో కొన్నింటినీ వారి పైన ఉండే చీఫ్ ఎగ్జామినర్లు దిద్దుతారు. ఇంటర్మీడియట్‌లో అయితే సబ్జెక్ట్ ఎక్స్పర్ట్‌కూడా ఉంటారు. జవాబు పత్రాలు అన్నింటినీలోను మార్కుల మొత్తాన్ని సరిచూచేవారు కూడా ఉంటారు. ఇంత మందిని దాటి కూడా తప్పులు జరుగుతున్నాయి. కొన్నేళ్లుగా తమకు వచ్చిన మార్కులపై సందేహాలు ఉన్న వారు తమ జవాబు పత్రాల జిరాక్స్ కాపీలు తెప్పించుకొని తమకు అన్యాయం జరిగిందని నిర్ధారించుకొని రివాల్యుయేషన్‌లో ఎక్కువ మార్కులు పొందిన వారు వందల్లో ఉంటున్నారు. రీవాల్యుయేషన్లో అంతరం ఎక్కువగా ఉన్నట్లయితే సదరు ఎగ్జామినర్‌కు కొంత శిక్ష ఉంటుంది. అందుకు భయ పడి ఎగ్జామినర్లు ఇతోధికంగా ఇబ్బడిముబ్బడిగా యధేచ్ఛగా మార్కులు వేయడం కూడా చూస్తున్నాం. ఒకప్పుడు పదవ తరగతి తెలుగు మీడియం ఆంగ్ల ప్రశ్నపత్రంలో ఒక పేరాగ్రాఫ్ కింద ఆరువాక్యాలు ఇచ్చి అందులో సరియైన మూడింటిని గుర్తించమని ప్రశ్న ఉండేది. కొందరు అన్ని వాక్యాలు సరియైనవేనని టిక్ పెట్టినట్లయితే వాటికి కూడా మార్కులు వేయమని చెప్పిన ప్రబుద్ధులు ఉన్నారు. నేటి పరీక్షా విధానం ఏ విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదు అనే ఒక విశాల దృక్పథంతో తయారయింది. అందుకే ఈరోజుల్లో ఫెయిల్ కావడం చాలా కష్టమైనపని. మూల్యాంకన ప్రక్రియ చాలా జటిలమైనది. ఎగ్జామినర్లు ఎంతో శ్రద్ధతో



ఏకాగ్రతతో చేయవలసిన పని. ఏరకమైన ఆటంకాలు, ఇంకా బయట నుండి అలజడులు లేకుండా దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి. బయట వ్యక్తులు ప్రవేశించకూడదు. వారి ప్రమేయం ఉండకూడదు. అందుకు తగిన వాతావరణం కల్పించవలసిన బాధ్యత మూల్యాంకనం సజావుగా జరిపిం చవలసిన బాధ్యత క్యాంపు అధికారులదే. మొబైల్ కూడా వాడకూడదు అనే నియమం కేవలం కాగితాలకే పరిమితమైంది. ఇంత మందిని దాటి ఫలితాల్లో తప్పులు దొర్లుతున్నాయి అంటే అది మూల్యాంకన సిబ్బందిపైన సంబంధిత అధికారుల ఒత్తిడి మాత్రమే కారణం. గతంలో కొన్ని సబ్జెక్టుల జవాబు పత్రాలు అనుభవమున్నవారు ఎవరైనా దిద్దవచ్చు. సదర సబ్జెక్టు బోధనలో వారికి నైపుణ్యం, అవగాహ న లేకపోయినా పర్లేదు. ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా అడపాదడపా ఆర్ట్స్ బోధించే అధ్యాపకులు సైన్స్ జవాబు పత్రాలు దిద్దడం మనం చదివాం. ఫలితాలు త్వరగా ప్రకటించినంత మాత్రాన అధికారులకు అవార్డులు రావు. ఏ మాత్రం లోపాలు లేకుండా మూల్యాంకనం జరగడం విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడడం చాలా ముఖ్యం. ఆశించిన ఫలితాలు కానీ సున్నిత మనస్కులైన అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు అనేకం. లోప భూయిష్టమైన మూల్యాంకనానికి అమూల్యమైన జీవితాలు కోల్పోయిన విద్యార్థులు ఎందరో? భవిష్యత్తుపై ఎన్నో ఆశ లు పెట్టుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆశాభంగం చెందిన సంఘటనలు ఎన్నో. నిన్న మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో అన్ని సబ్జెక్టుల్లో 90శాతం పైగా మార్కులు సాధించి ఆంగ్లంలో కేవలం ఐదుమార్కులు రావడం నిర్లక్ష్యమా లేక మానవ తప్పిదమా? అదే అమ్మా యికి మొదటి సంవత్సరం ఆంగ్లంలో 94మార్కులు సాధించడం గమనార్హం. ఇంటర్ లేదా డిగ్రీఅడ్మిషన్లు దాదాపు ఆగస్టు సెప్టెంబర్ వరకు జరుగుతూనే ఉంటాయి. పోటీ పరీక్షలకు ఈ ఫలితాలు ఏమి అడ్డంకులుకావు కానీ ప్రభు త్వాలకు అధికారులకు తొందర ఎక్కువ. ఆదరా బాదరాగా పేపర్లు దిద్దించి అతి తక్కువ కాలంలోనే ఫలితాలు ప్రకటించాలనే తొందరలో జరిగే పొరపాట్లు విద్యార్థులకు గ్రహపాటుగా మారడం శోచనీయం. చివరికి ట్యాబులేషన్ దశలోనూ ఘోరమైన తప్పులు జరగడం విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు గొడ్డలి పెట్టుగా మారుతుంది. పరీక్షల నిర్వహణ మూల్యాంకనం ఈ రెండుప్రక్రియలు సరిగా జరగకపోతే విద్యార్థుల భవిష్యత్తు తారుమారు కావచ్చు. అగమ్యగోచరం కావచ్చు. వారు కొన్నిసార్లు తీవ్రమైన చర్యలకు పాల్పడవచ్చు. వీటిలో నిర్లక్ష్యం, ఉదాసీనత పనికిరావు. వీటిని ఒక యజ్ఞంలాగా మాత్రమే నిర్వహించాలి. సున్నితమైన విద్యార్థుల మనసులపై ఏరకమైన దుష్ప్రభావంపడకూడదు. ఏమాత్రం ఆదమరిచి ఉన్నా అది తీవ్రపరిణామాలకు దారితీస్తుంది. పరీక్షలు వాయిదాపడవచ్చు, తిరిగి నిర్వహించవలసిన అగత్యం ఏర్పడవచ్చు. ఈ పరీక్షల తర్వాత పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులపై అది దారుణమైన ప్రభావాన్ని చూపవచ్చు. గతవారం ఒక రాష్ట్రంలో నిర్వహించిన పరీక్షలన్నీ రద్దుచేసి మళ్లీ నిర్వహించుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు. ఎంబిబిఎస్ లాంటి ఉన్నతమైన వృత్తి విద్యా కోర్సుల్లో కూడా కాపీయింగ్ జరగడం దారుణం. వ్యాపం కుంభకోణం ఇంకా మన కళ్ల ముందు నుంచి చెదిరిపోలేదు. మార్కులే ప్రమాణంకాదు. ఫలితాలే గీటురాయి కాదు. పరీక్షలే జీవితానికి అంతిమ పరీక్షలుకావు. అసలు నాలుగవ తరగతి పూర్తి చేసిన విద్యార్థికి ఓఎంఆర్ జవాబు పత్రం ఇచ్చి అతని తెలివిని పరీక్షిస్తున్నామా లేదా అతని సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్నామా అనేది విజ్ఞులు ఆలోచించాలి. ఉపాధ్యాయులు లేదాపట్టభద్రులే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన ఓట్లు మునిగిపోతున్న రోజులివి. మనం ఎవరిని పరీక్షిస్తున్నాము ఎందుకు పరీక్షిస్తున్నాము ఏ విధంగా పరీక్షిస్తున్నాము అనే విషయాలు తెలియనంత కాలం పరీక్షలు, వాటి మూల్యాంకనం, ఫలితాలు అన్ని ఒక ప్రహసనంగానే నిలిచిపోతాయి. దారుణమైన మూల్యాంకనానికి విద్యార్థులు వారితల్లిదండ్రులు ఎంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. జవాబు ఎన్నిపేజీలు రాశాడో చూసి మార్కులు వేయడం, జవాబు పత్రం బరువును చూసి మార్కులువేయడం, ఇంగ్లీష్ మీడియం పేపర్లు తెలుగుమీడియం టీచర్లుదిద్దడం, తెలుగు మీడియం పేపర్లు ఇంగ్లీష్ మీడియం బోధించే టీచర్లు దిద్దడంలాంటి అసంబద్ధమైన విషయాలు మూల్యాంకనంలో చోటుచేసుకుని విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. విద్యార్థుల చేతిరాతచూసి కూడా మార్కులు వేస్తే అవి వారి తలరాతను మారుస్తున్నాయి. ఈప్రక్రియలు అన్నింటినీ సజావుగా లోపరహితంగా పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తే విద్యార్థిలోకం నిజంగా హర్షిస్తుంది. •

# ఆరోగ్యానికి ఆలంబన మాతాశిశు సంక్షేమం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆడ జన్మకు సార్థకత అమ్మతనం. కళ్ల ముందు నడిచే దైవం అమ్మ. పునర్జన్మను పొందిన మరో బిడ్డకు ప్రాణం పోసే అమ్మతనం మహిళలకు దేవుడిచ్చిన అపూర్వ అవకాశం. మాతృత్వం ఓ అద్భుత దైవకార్యంతో సమానం. ప్రాణాపాయం ఉంటుందని తెలిసి కూడా అమ్మతనమనే పేరును తెచ్చుకోవడానికి తాను గర్భిణిగా నవమాసాలు బిడ్డను మోసి, ప్రసవ వేదనను సంతోషంగా భరించి, కేరుకేరను ఏడ్చే నవజాత శిశువు స్వరాన్ని వింటూ నొప్పులను మరిచి మురిసిపోతుంది అమ్మ అయిన అతివ. గర్భిణిగా, ప్రసవంలో, ప్రసవానంతరం కూడా తల్లికి సురక్షిత ఆరోగ్యాన్ని అందించడం మన కనీస బాధ్యత. ప్రేమ, త్యాగం, అవధులు లేని ధైర్యంఅనే విలువలను ఇంధనాలుగా మలిచి మహిళ మాతృత్వాన్ని అనుభవిస్తుంది. ఒక సర్వే ప్రకారం ప్రపంచదేశాల్లో భారతీయ మహిళలు లేదాతల్లులు ప్రమాదకర వాతావరణాల్లో జీవితాలను గడుపుతున్నారని, ప్రపంచ గర్భిణి మహిళల మరణాల్లో 15 శాతం వరకు భారతంలోనే జరుగుతున్నట్లు తేలడం విచారకరం. సాలీనా 44,000 మంది మహిళలు ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో లేదా ప్రసవానంతరం సరైన వైద్యసేవలు అందని కారణంగా మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. మన దేశగర్భిణులు, ప్రసవ సమయంలో లేదా ప్రసవంతర్వాత తల్లులు 12శాతం వరకు మరణిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్త తల్లుల మరణాలు 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరగడం గమనార్హం. 190 నుంచి 2015 వరకు 44శాతం తల్లుల మరణాలు తగ్గడం, 2016 నుంచి 2030 వరకు ఒక లక్షతల్లుల్లో 70కన్న తక్కువ మరణాలునమోదు అయ్యేవిధంగా పలు కటుదిట్టమైన చర్యలుతీసుకోవడం జరుగుతున్నది. గ్రామీణ, పేదవర్గాలకు చెందిన మహిళలు అధికంగా ప్రమాదకర వాతావరణాల్లో బతుకులు ఈడ్చుడంజరుగుతున్నది. గర్భిణులు, ప్రసవ సమయం, ప్రసవానంతరం తల్లి, బిడ్డసురక్షకు నాణ్యమైన వైద్యఆరోగ్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల కనీసబాధ్యత అని తెలుసుకోవాలి. ఈ విధులకు సుశిక్షితులైన వైద్య సిబ్బందిని నియమించడం ప్రభుత్వాల కనీస కర్తవ్యం. మాతాశిశు సంక్షేమమే రేపటి ఆరోగ్యవంతమైన పౌరసమాజ స్థాపనకు పునాదులుగా తీసుకోవాలి. అమ్మతనం అమృతభావం. శిశువుకు తెలిసిన తొలి దైవం కన్నతల్లి మాత్రమే. ఇంట్లో కొలువైన అమాయకబాధ్య తగల ప్రేమ మూర్తి అమ్మ మాత్రమే. మాతృత్వం కోసం పరితపించే మహిళ నుంచి ప్రసవానంతర తల్లి వరకు అన్ని దశల్లో మాతృశిశు ఆరోగ్యాన్ని బలపరచడం మన కనీస బాధ్యత. అమ్మతనంపట్ల అవగాహన, తల్లులు లేదా గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రసవ సమయ సవాళ్లను అధిగమించడం, సురక్షిత ప్రసవం, ప్రసవానంతర చర్యలు తీసుకోవడంలాంటి అంశాలే కొనసాగాలి. అమ్మను ప్రసవ సమయంలో కోల్పోయిన బిడ్డలంత దురదృష్టవంతులులేరు. అమ్మ మనసు వెన్నంట మృదువు. అమ్మ ప్రేమ కలుషితం కాని అనుభవం. మాతృత్వానికి తలవంచి, నేటి భార్యను రేపటి తల్లిగా భావించి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మాతాశిశు సంక్షేమానికి గొడుగు పడదాం. •

# తగ్గే డిమాండ్‌పై అంశాలన్నీ ప్రభావితమే!

డాక్టర్. పి.ఎస్. చారి

సాధారణంగా సమిష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్టకాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగావర్ణిస్తారు. ప్రపంచ సమిష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటివి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయసంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కోవిడ్ మహమ్మారి పరిణామాలు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. ఇవేకాక వినియోగదారుల విశ్వాసం తగ్గడం, రుణస్థాయిలు పెరగడం, నిత్యావసర వస్తువులపై ఖర్చుతగ్గడం, ఉద్యోగ అభద్రత, వ్యాపార జాగ్రత్తలు వాతావరణ మార్పు వంటి పర్యావరణ అంశాలు సమిష్టి డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. సమిష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూలదేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచవృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది. ఇది చారిత్రక సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం బ్రెజిల్ వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమిష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. భారతదేశంలో తగ్గుతున్న మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే అంశాలు అనేక ఇతర ఆర్థికవ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడాతగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలో మొత్తం డిమాండ్లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏ దేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది, ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్నిరంగాలలో భిన్నపరిణామాలను కలిగిస్తుంది. ఆర్థికమాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపైప్రభావం, నిరర్థక ఆస్తులు వంటి విస్తృత ఆర్థికపరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార



పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యంవరకు వివిధ రంగాలలో అలలురేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినప్పుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6శాతం ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితంచేస్తుంది. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు. ప్రధాన ఆర్థికవ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కొవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ప్రభుత్వ సంస్కరణలు వస్తువులుసేవల పన్ను మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారతదేశంలో ప్రైవేట్ వినియోగం స్థూలదేశీయోత్పత్తిలో 64.8శాతం వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారత దేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగిఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశస్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10శాతం దోహదపడుతుంది. వచ్చే దశాబ్దంలో దాదాపు 9 10శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధిరేటు వద్ద వృద్ధి చెందుతుందని అంచనావేయబడింది. 2032 నాటికి దాదాపు 2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారత దేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది. 2024లో, ఏప్రిల్ డిసెంబర్ కాలంలో భారత దేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 27శాతం పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర తగ్గింది. 2024-25 ఆర్థికసంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది స్థూలదేశీయోత్పత్తిలో 19.4శాతం ఈభాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణవ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ఆర్థికవ్యవస్థను ఉత్తేజ పరిచేందుకు వారి బెంచ్ మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రతికూల వడ్డీరేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థికవ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థికవిధానాన్ని ఉపయోగించవచ్చు. చైనా బెల్ట్ అండ్రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటిపెద్దస్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. ఈ ప్రభావాల తీవ్రత, సమిష్టి డిమాండ్ తగ్గుదల పరిమాణం విధాన రూపకర్తలు, ఇతర ఆర్థిక ఏజెంట్ల ప్రతిస్పందనలపై ఆధారపడి ఉంటుంది. •

## సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : కమిషనరు

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్15,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని వార్డ్ సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. మంగళవారం బ్రాడీపేట, కోబాల్ట్ పేట, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం, ఏటి అగ్రహారం, చుట్టగుంట జంక్షన్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలతో మాట్లాడి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ తో మాట్లాడగా, వారు స్థానికంగా పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి కుక్కల సమస్యలపై తమ దృష్టికి తెచ్చారని, నగరంలోని 206 వార్డ్ సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరమత్తుల ఫైల్ ని అక్కడే ఓకే చేసి, త్వరగా పనులు ప్రారభించాలని డిఈఈని ఆదేశించారు. త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిజ్ మరమత్తుకు గురవ్వడం గమనించి, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బ్రాడీపేట వైపు పీకలవాగులో తీసిన సిల్ట్ తొలగించక పోవడం, స్థానికులు కూడా అక్కడే వ్యర్ధాలు వేయడం గమనించి తక్షణం తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కంకర గుంట ఆర్యుబి వద్ద జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి, వేగంగా చేపట్టాలన్నారు. చుట్టగుంట జంక్షన్ లో పర్యటించి, అవుట్ ఫాల్ డ్రైన్ విస్తరణ చేపట్టడానికి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, మధుసూదన్, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉపకరణాలు పంపిణీ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉపకరణాలను శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల కోసం అందించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఇంటర్‌లో విజయం సాధించిన విద్యార్థులకు అభినందన

**విజయవాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షల్లో 468/470 మార్కులు సాధించిన ఎ సుహాస్వీ చౌదరిని అభినందిస్తూ నారాయణ అమరావతి క్యాంపస్‌లో అభినందన సభ జరిగింది. కళాశాల డీన్ కె శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఎన్ ఆనంద్, మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణ, తమ అకడమిక్ ప్రోగ్రాం వల్లనే ఈ విజయం అందుకున్నామన్నారు. 460/470పైగా 28 మంది, 440పైగా మార్కులు



112 మంది విద్యార్థులు సాధించారన్నారు. కార్యక్రమంలో ఏజిఎం బి ఆంజనేయులు, ప్రిన్సిపల్ వి లెనిన్‌బాబు, ఏఓ రామిరెడ్డి, అద్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ

**-కన్నులు మిరుమిట్లు గొల్పుతున్న విద్యుత్ ప్రభలు-గ్రామంలో పండుగ వాతావరణం**

**-వివిధ రకాల షాపులతో కిక్కిరిసిన రోడ్లు-అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు**

**పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో వివిధ బజార్లలో విద్యుత్ ప్రభలను కొలువుదీర్చారు. ఈ ఏడాది పంటలు పుష్కలంగా పండడంతో రైతులు పెద్ద ఎత్తున చందాలు వేసుకొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తిరునాళ్ళ సందర్భంగా మిఠాయి అంగళ్ళు, వివిధ రకాల బొమ్మల అంగళ్ళు, రంగుల రాట్నాలు, జెయింట్ వీల్స్, చెరుకుగడల దుకాణాలు తదితరాలతో గ్రామం కిక్కిరిసిపోయింది. ఇక అత్యంత మహిమాన్విత ˊమైన అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు బారలు తీరారు. అమ్మవారికి పొంగళ్ళు, నారికేళాలు, కథలీఫలాలు తదితర నైవేద్యాలను సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి గ్రామంలో శిడిమానోత్సవం జరిగింది. శిడిమానుకు రైతులు పండించిన మొక్కజొన్న, జొన్న, వరికంకులు, మిరప, తదితర పంటలను వేలాడదీసి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామంలో శిడిమానోత్సవం భక్తులకు కనువిందు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్య కలుగకుండా దేవాలయం ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు. తిరునాళ్ళ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొమ్మీలు, దొంగతనాలు జరగకుండా రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.





## కారుణ్య నియామకాల ద్వారా ముగ్గురికి ఎంపిక పత్రాలు అందజేత

**గుంటూరు తూర్పు,ఏప్రిల్15,ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా మంగళవారం కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా అర్హులైన ముగ్గురు అభ్యర్థులకు ఆఫీసు సబర్డినేట్‌గా నియామక ఉత్తర్వులు అందజేశారు. మొహమ్మద్ యునస్‌ను కర్లపాలెం ఎంపీపీ కార్యాలయంలో కాకుమాను వినయ్‌ను చుండూరు కార్యాలయం లో ఎం. నంద కిషోర్ నాయక్ ను కొల్లిపర ఎంపీపీ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ లు గా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ నూతన సంవత్సరం ఒక మంచి పనితో ప్రారంభించడం చాలా ఆనందం గా వుంది అని అన్నారు .క్రొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పని చేయాలి అని, తప్పకుండా సి సి ఏ నిబంధనలు తెలుసుకొని పాటించాలి అని, ఆఫీసు లో ఇతర ఉద్యోగులతో మంచిగా ప్రవర్తించాలి అని, చెప్పారు. మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు , డిప్యూటి సీఈఓ సిహెచ్ కృష్ణ , అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్ ,ఎ సెక్షన్ ఏవో రాజా రత్నబాబు గారు పాల్గొన్నారు.



## కారంపూడిలో చలివేంద్రం ప్రారంభం

**కారంపూడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కారంపూడి లోని ఇందిరాగాంధీ సెంటర్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినం సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో పాదచారుల దాహార్తిని తీరేనచందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.



# అమరావతి వార్త

## మదమంచిపాడు తిరునాళ్ళ ఏర్పాట్లపై జీవీ సమీక్ష

**వినుకొండ,ఏప్రిల్15,ప్రభాతవార్త:** ఈ నెల 17న మండలంలోని మదమంచిపాడు వీరాంజనేయస్వామి తిరునాళ్ల ఏర్పాట్లపై ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తహశీల్ధార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు ్ల చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మజ్జిగ స్టాల్స్, వైద్య బృందం అందుబాటు లో ఉండాలని చెప్పారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌నాయక్, దేవదాయ శాఖ సుధాకర్‌రెడ్డి, ఫైర్‌స్టేషన్ నాగేశ్వరరావు, ఆర్ ్టసి డిఎం నాగేశ్వరరావు, సీఐ శోభన్‌బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకంగా శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం

**-ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలి**

**-స్థల సేకరణ, సర్వీసు రోడ్డునిర్మాణంలో ప్రణాళిక ఉండాలి**

**-ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**-అధికారులతో గుంటూరు ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి**

**గుంటూరు తూర్పు,ఏప్రిల్15,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా మూడు దశాబ్దాల కల శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి సూచించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్ అండ్ బీ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నసీర్ , గళ్లా మాధవి మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయం మంత్రి పెమ్మసాని కృషితో బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమమైందని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లర్ల మధ్య దూరం ఎంత ఉండాలి ? సర్వీసు రోడ్డు నిర్మాణ ఎంత మేర చేపట్టాలి ? రోడ్డు నిర్మాణం నాణ్యత ఎలా ఉండాలి ? ట్రాఫిక్ మళ్లింపునకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి ? స్థల సేకరణ ఎప్పటిలోగా పూర్తి చేయాలి ? ప్రజాభిప్రాయం ఎప్పుడు తీసుకోవాలి ? శంకుస్థాపనకు ఏర్పాటు ఎలా చేయాలి ? అనే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు.



## నోడల్ అధికారులు ప్రతి రోజు తప్పనిసరిగా అన్న క్యాంటీన్లను పరిశీలించాలి : కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్15,ప్రభాతవార్త :** అన్నక్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. మంగళవారం చుట్టగుంట జంక్షన్ వద్ద గల అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి అన్న క్యాంటీన్లలో ఆహారం అందించేలా, క్యాంటీన్లలో తగిన మౌలిక వసతులు అందేలా జిఎంసి సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు తప్పనిసరిగా క్యాంటీన్లను పరిశీలించాలన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని అక్షయపాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు.



## బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి : బాపట్లజిల్లా కలెక్టరు

**బాపట్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త:** బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వలన తల్లికి, పుట్టే బిడ్డలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకమునుపే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. పాఠశాలలో పిల్లలు డ్రాప్ ఔట్స్ లను గమనించి, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. పాఠశాలలో, కళాశాలలోనూ విద్యార్థులకు బాల్య వివాహాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు, చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులని, వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, చర్యలు తీసుకోబడతాయని తద్వారా ఇతరులకు ఈ విషయంపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. బాల్య వివాహాలపై పూజారులకు, ఇమామ్లకు, పాస్టర్ల కు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు అంగన్ వాడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని వాతావరణం సరిపడే విధంగా, పాఠశాలల్లోనే చదువుకునే విధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి ప్రతి ఒక్కరికి అప్పార్ ఐడి కార్డులను అందజేయాలని ఆయన అధికారులు సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదివి పాసై ఇంటర్మీడియట్ కు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, అన్ని మండల ఎంపీడీవోలు, ఎంఈవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎవరి మీదా ఆధారపడకుండా తమ పనులు చేసుకునేందుకు ఉపకరణాలు ఎంతగానో సహాయపడతాయని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్రాడీపేట శారదానికేతన్ ప్రాథమిక పాఠశాల ఆవరణక్ష ఉన్న జిల్లా ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆమె విచ్చేసి మాట్లాడుతూ జన్యుపరమైన ప్రమాదాల కారణాలు మా త్రమే కాకుండా ఎక్కువ శాతం మేనరికం, దగ్గర బంధువుతో పెళ్ళిళ్ళు చేసుకోవడం దా ్వరానే వివిధ రకాల లోపం కలిగిన చిన్నారులు జన్మిసు ్తన్నారని ఆమె తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేనరిక వివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుక మాట్లాడుతూ అలిమ్ కో సంస్థ మరియు సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, దివ్యాంగులకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లాలో ఈ క్యాంపు నిర్వహించి 237మందికి విలువైన పరికరాలను ఈ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 237మంది ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు 16రకాల విలువైన ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను జిల్లాలో భవిత కేం ద్రాల ద్వారా ఐఈఆర్ టిలు, తల్లిదండ్రులు సమక్షంలో అవసరమైన విద్యాబోదనలు, ఫిజియోథెరఫీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి.వి. రమణయ్య, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం

**-యువతను క్రికెట్ బెట్టింగ్‌లకు ప్రోత్సహించే వారిని ఉపేక్షించబోము -జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

**బాపట్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త:** క్రికెట్ బెట్టింగ్ లు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. సోమవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని హోటల్ లు, లాడ్జ్ లు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొత్త వ్యక్తులు, అనుమానితులను విచారించారు. బస చేసే ప్రతి ఒక్కరి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహుకు లకు తెలిపి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోటల్ లు, లాడ్జిలు, రిసార్ట్స్, దాబాలు, రెస్టారెంట్ లను రాత్రి పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్వార్థపరులు వారి స్వలాభం కోసం యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగే అవకాశం ఉందన్నారు. అటువంటి వారు ప్రధానంగా లాడ్జిలు, హోటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను అడ్డాలుగా చేసుకొని వారి కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చెయ్యాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ తనిఖీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహించినా, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎవరైన బెట్టింగ్ లకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉన్నయడల నిర్వాహుకులు సంబంధిత పోలీసులకు వివరాలు తెలపాలన్నారు. హోటల్లు, లాడ్జిలు, రిసార్ట్స్ లలో బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులను తనిఖీ చేసి వారి వివరాలను రికార్డులలో నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ లు ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100,112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.



## కేసుల నుండి తప్పించుకునేందుకే మాపై తప్పుడు ఆరోపణలు : పట్టణ సి.ఐ. బ్రహ్మయ్య

**సత్తెనపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన రౌడీషీటర్ ఖాశిం సైదా తనపై ఉన్న కేసుల నుండి తప్పించుకునేందుకు పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వీడియోను విడుదల చేయడాన్ని ట్టణ సి.ఐ. బ్రహ్మయ్య ఖండించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై ఉన్న కేసుల నుండి తప్పించుకునేందుకు ఖాశిం సైదా డ్రామా ఆడుతున్నారన్నారు. గతంలో జరిగిన కేసు సంభాషణను ఇప్పుడు లింక్ చేస్తూ కావాలని సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి తెర లేపారన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వారు చేస్తున్న ఆరోపణలలో ఎటువంటి వాస్తవం లేదని సి.ఐ. బ్రహ్మయ్య తెలియజేశారు.




## మా పాఠశాలను విలీనం చేయవద్దు

**కొల్లిపర,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఆరు దశాబ్దాల నుండి విద్యనందిస్తున్న ఘనచరిత్ర గలిగినటువంటి తూములూరు ప్రాథమిక పాఠశాల (రెగ్యులర్)ను రద్దు చేసి మోడల్ ప్రైమరీ పాఠశాలో విలీనం చేయటం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఏకమై అధికారులను కలవాలని నిర్ణయం తీసుకున్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవోలు సాల్మన్‌రాజు, ఝాన్సిలత లను కలిసారు. సమస్యను వివరించారు. బేసిక్ ప్రైమరీ పాఠశాలగానే కొనసాగించాలని..మోడల్ ప్రైమరీ పాఠశాలకు పంపిచటం మాకు ఇష్టం లేదంటూ తెలియ జేసారు. ప్రాథమిక పాఠశాల విలీన ప్రయత్నాన్ని విరమించుకోవాలని అదికారులకు వినతి పత్రం అందజేసారు.



## భక్తిశ్రద్ధలతో ఊంజల్‌సేవ

పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: పట్టణంలోని నేతాజీనగర్‌లో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీ స్వామివారికి భక్తిశ్రద్ధలతో ఊంజల్‌సేవ నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా పదహారు రోజుల పండుగ వరకు ఈ కార్యక్రమాన్ని ప్రతి నిత్యం నిర్వహిస్తామని దేవాలయం పాలకమండలి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మూల విరాట్‌లకు, ఉత్సవ మూర్తులకు వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. రాత్రికి శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా టేక్ ఉడ్‌తో తయారు చేయించిన ఊయలలో వేంచేపుచేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోతన శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.



## వికలాంగులకు కాలనీని ఏర్పాటు చేయండి : షేక్ పాషావలి

**మాచర్లటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఇల్లులైని వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దారు బి.కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాషావలి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాల్లో వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న వికలాంగులకు రాయితీతో కూడిన పథకాలను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. అనంతరం మాచర్ల తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అన్వర్‌బాషా, అబ్దుల్ కలాం సేవా సమితి వికలాంగుల విభాగం నాయకులు యు.అంజిబాబు, ఎం.శంకర్, టీవీ నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు దళితవాడలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్15,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత,విద్యకోసం అంబేద్కర్ రాజకీయాలకు అతీతంగా ఆయన చేసిన పోరాటం సదాస్ఫూర్తిదాయకమని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడుప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాత్రి తూర్పుదళితవాడలో బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ కమిటీ ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులను, పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రత్తిపాటి అభినందించారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించాలన్న మంచి ఆలోచన వచ్చిన వెంటనే దానిని ఆచరణలో పెట్టిన అంబేద్కర్ మెమోరియల్ కమిటీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఈ పోటీలలో జాతీయ స్థాయిలో రాణించిన జట్లు కూడా రావడం స్వాగతించాల్సిన విషయమని,వచ్చిన జట్లు అన్నీ మంచి క్రీడాస్ఫూర్తిని చాటాలని ప్రత్తిపాటి సూచించారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలను నిర్వాహకులు సమర్థవంతంగా నిర్వహించి చిలకలూరిపేటకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్మోహన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని సాయి, పిల్లి కోటి, పిల్లి కెనిన్, మైలా గణేష్, గేరా రాము, రాజ్కమల్, వడ్డాని సుబ్బారావు, వడ్డాని చిన్నా, కొప్పుల రాంబాబు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరి దురదృష్టకరం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ వైఖరి దురదృష్టకరంగా ఉందని ఎంఐఎం పట్టణ పార్టీ అధ్యక్షులు మౌలాలి అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్బోర్డు చట్టసవరణతో అధికారులు వ్యవహరిస్తున్న తీరు సక్రమంగా లేదన్నారు. చట్టసవరణపై నిరసన ర్యాలీలు జరుగుతుంటే ప్రభుత్వానికి వినిపించడం లేదన్నారు. గుంటూరు మస్తాన్ దర్గా నిర్వహణకు సంబంధించి రామ్మోహన్రావు ధర్మకర్తగా ఉన్నారని తెలిపారు. అయితే వక్ఫ్బోర్డు అధికారుల మంటూ దర్గా స్వాధీనానికి రావడం దారుణంగా ఉందన్నారు. ఈ నెల 14 వరకు గడువు కోరినా సమయం ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ వైఖరి మారాలని ఎంఐఎం నాయకులు మౌలాలి విజ్ఞప్తి చేశారు.

## కళాకారుల ఉత్తమ ప్రదర్శనలకు బహుమతుల ప్రదానం

**యడ్లపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మారుతున్న కంప్యూటర్ యుగంలోనూ అనాధిగా వస్తున్న అలవాట్లను క్రమం తప్పకుండా ముందుకు సాగుతున్నాయి. కళాకారులు, కళలు వారి అదరణకు నోచుకుంటున్నారంటే దీనికి ప్రధానంగా కళాపరిషత్లేనని వారి కృషి ఎనలేనిదని సమావేశానికి విచ్చేసిన ప్రముఖులు అభిప్రాయ పడ్డారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయ స్థాయి అహ్వాన పోటీల ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసన ప్రముఖులు విజ్ఞాన విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య తదితరులు ప్రసంగించి అనంతరం జరిగిన బహుమతుల ప్రధానం నిర్వహించారు.

**బహుమతులు పొందిన వారి వివరాలు :** జ్యూరీ అవార్డ్-ఉషోదయా కళానికేతన్ కట్రపాడు వారి కొడ్నాప్ నాటికలోని సౌమ్య పాత్రదారిణి ఎస్ పూజిత, జనరల్ బోగీలులో లాయర్గా నటించిన పి వినయ్, విడాకులు కావాలి నాటికలో పద్మావతిగా నటించిన జి వసంత యామిని. ఉత్తమ సంగీతం-27వ మైలు రాయి నాటికలోని లీలా మోహన్, ఉత్తమ రంగాలంకరణ-అసత్యం నాటిక కు ఎమ్ సత్తిబాబు. ఉత్తమ బాలనటుడు- కిడ్నాప్లో ఉదయ్గా చిరంజీవి లోకేష్, నాశత్రువు లో శ్వేతగా యష్విక్, ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్- చిగురు మేఘం నాటికలో చెన్నయ్య పాత్రదారి కావూరు సత్యనారాయణ, ఉత్తమ హాస్యనటుడు, నటి- యువభేరి థియేటర్స్ హైదరాబాద్ వారి నాశత్రువులో రత్తాలుగా జ్యోతిరాణి, ఉత్తమ విలన్-జనరల్ బోగీలు లో ఎస్సై పాత్రదారి గోపురాజు విజయ్, ఉత్తమ సహాయ నటుడు-జనరల్ బోగీలులో కె నాగేశ్వరరావు, కిడ్నాప్లో అమృత వర్షిణి, ఉత్తమ నటి- 27వ మైలురాయిలో వైదేహి పాత్రధారిణి సురభి ప్రభావతి, ఉత్తమ నటుడు- 27వ మైలురాయిలో రాజన్న పాత్రధారి పవన్, ఉత్తమ రచన-27వ



మైయిలురాయి పిటి మాధవ్, ఉత్తమ దర్శకుడు-అసత్యం నాటికకు బాలాజీనాయక్, ఉత్తమ తృతీయ ప్రదర్శన- సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి జనరల్ బోగీలు, ఉత్తమ ద్వితీయ ప్రదర్శన-యంగ్ థియేటర్ విజయవాడ వారి 27వ మైలురాయి, ఉత్తమ ప్రదర్శన-చైతన్య కళాస్రవంతి విజయవాడ వారి అసత్యం, ఉత్తమ జ్యూరీ ప్రదర్శన-యువభేరీ థియేటర్స్ హైదరాబాద్ వారి నా శత్రువు నాటికలలోని పాత్రలు, పాత్రదారులకు బహుమతులు అందజేసారు. మూడు రోజుల కార్యక్రమాలను కొండవీటి కళాపరిషత్ కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

## నాటక రంగస్థల ప్రముఖుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు కందుకూరి రాష్ట్రస్థాయి పురస్కారం

**చిలకలూరిపేట,ఏప్రిల్15,ప్రభాతవార్త:** చిలకలూరిపేటకు చెందిన ప్రముఖ నాటక రచయిత, రంగస్థల ప్రముఖుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కందుకూరి రాష్ట్ర పురస్కారాన్ని మంగళవారం ప్రభుత్వం ప్రకటించింది. కందిమళ్ల తెలుగు నాటకరంగం - నూతన ధోరణులు ప్రయోగాలు అనే అంశంపై పిహెచ్డీ చేశారు. గుంటూరు జిల్లా నాటకరంగ చరిత్ర అనే అంశంపై డిలిట్ పట్టాలను, నాగార్జున, బరంపురం విశ్వవిద్యాలయాల నుంచి పొందారు. నవల సంహారం, సైసై జోడెడ్ల బండి వంటి 18 నాటకాలు, నాటికలను రచించారు. ఉత్తమ నాటక రచయితగా నాగార్జున, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారాలను కందిమళ్ల పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళారత్న, ప్రపంచ తెలుగుమహాసభల పురస్కారాలతో గిడుగు తెలుగుభాషా పురస్కారాలను కూడా కందిమళ్ల పొందారు.



కందిమళ్ల రచించిన ఆధునిక భారతనాటకం చాట్ల శ్రీరాములు, తెలుగునాటక ఉద్యమ సేవాధ్యం, నాటక గ్రంథాలకు ప్రభుత్వ నందిపురస్కారాలు లభించాయి. సాంబశివరావు చిలకలూరిపేటలోని డిఆర్ఎన్ఎస్సివియస్ కళాశాల నుండి తెలుగు ప్రొఫెసర్గా ఉద్యోగ విరమణ చేశారు. కందుకూరి రాష్ట్ర పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు నాటకరంగ పురస్కారాన్ని పురస్కరించుకొని బుధవారం విజయవాడలో జరిగే సభలో ప్రధానం చేయనున్నారు.

## ఘనంగా ముగిసిన ఎస్ఆర్ఎం ఉద్యోగుల క్రీడా పోటీలు

**మంగళగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉద్యోగుల క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. సోమవారం



సాయంత్రం జరిగిన పోటీల ముగింపు సభలో విజేతలకు ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ నెల ఒకటో తేదీన వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా పోటీలను ప్రారంభించారు. యూనివర్సిటీకి చెందిన మానవ వనదులు, స్పోర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రికెట్, త్రో బాల్, క్యారమ్స్, చెస్, బాడ్మింటన్ శ్రీకాంశాల్లో పోటీలు జరిగాయి. యూనివర్సిటీ లోని అన్ని విభాగాలకు చెందిన 340 మంది ఉద్యోగులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.క్రికెట్ పోటీల్లో సీఎస్ఈ ప్రొఫెసర్స్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్స్ గా అడ్మిన్ టీమ్ నిలిచింది. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ఉదయరాజ్, బెస్ట్ బౌలర్ గా హెస్ఆర్ అన్వేష్, బెస్ట్ పీల్డర్గా డాక్టర్ రంజిత్ భాపాలు ఎంపిక కాగా



ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను ఉదయరాజ్ దక్కించుకున్నారు. మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను వేదశ్రీ తో పాటు మోని కైవసం చేసుకున్నారు. త్రోబాల్ పోటీల్లో ఆడ్మిన్ టీమ్ విజేతగా నిలిచింది. కాగా క్యారమ్స్ లో కె శ్రీనివాసరావు నవ్యకళలు విజేతలు కాగా, రోప్ స్కిప్పింగ్లో రేణుకుబాబు, రత్నప్రభ, బాడ్మింటన్ సింగెల్స్ లో ఉదయరాజులు విజేతలుగా నిలిచారు. విజేతలకు యూనివర్సిటీ వీసీ మనోజ్ కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ సీ బామి, హెచ్ డైరెక్టర్ ఐజర్ సామల జిరార్జ్, డైరెక్టర్ జి. సూప్ సూర్యవంశీ కులను ప్రదానం చేశారు. కాగా క్రీడా పోటీలను స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి. అసిస్టెంట్ డైరెక్టర్ సుస్మిత. కోచ్ వంశీలు సర్యవేక్షించారు.

## మే10న జాతీయ లోక్ అదాలత్

**చిలకలూరిపేట,ఏప్రిల్15,ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార సంస్ద న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్ద అమరావతి,జిల్లా న్యాయసేవాధికార సంస్ద గుంటూరు వారి ఆదేశాల ప్రకారం ది 10-5-2025 వ తేదిన చిలకలూరిపేట మండల న్యాయసేవాధికార సంస్ద ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్ద చైర్మన్, మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి తెలిపారు. ఈ లోక్ అదాలత్లో రాజీపడదగిన క్రిమినల్,సివిల్, భరణం,చెక్బౌన్స్, మరియు ముందస్తు రాజీ కేసులు లోక్ అదాలత్ పరిష్కరించబడతాయని తెలిపారు. కావున కక్షిదారులు మరియు ప్రజలు ఈ అవకాశమును ఉపయోగించుకొని చిలకలూరిపేట పట్టణంలో రెండు న్యాయస్దానములలో పెండింగ్లో ఉన్న రాజీపడదగిన పరిష్కరించుకోవలసినదిగా వారు కోరారు. మరియు ప్రతిరోజు కోర్టులో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా వారు కోరారు.

## సేవా కార్యక్రమాల్ని ప్రోత్సహించాలి

### -స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు కాశీ విశ్వనాథం

**గురజాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్ని ప్రోత్సహించాలని స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తులు, వృద్ధులు, అనాథలు, యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. మండలంలోని చర్లగుడిపాడుకు చెందిన శివతేజ లైటింగ్,



డేకరేషన్ ప్రొప్రయిటర్ అంబిరాజు అన్నదానంకు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథం మాట్లాడుతూ దానాల్లో అన్నదానం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కటికల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బండి రవి, కనకం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ను భారతదేశం ఎన్నటికీ మరచిపోదు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** భారతదేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తున్న రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను దేశం ఎన్నటికి మరచిపోదని శ్రీ సరస్వతి కమిటీ స్కూల్ డైరెక్టర్



సిహెచ్ ఆనందరావు తెలిపారు.ఈ మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా శ్రీ సరస్వతి కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల డైరెక్టర్ ఆనందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా సమానత్వపు హక్కులతో జీవించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు.విద్య ద్వారానే అణగారిన వర్గాలు వృద్ధిలోకి వస్తాయని బలంగా నమ్మిన స్వాతంత్య్ర సమరయోధుడు అంబేద్కర్ అని తెలిపారు. కార్యక్రమంలో బిజెఎంటి అధ్యక్షుడు బండి రామప్రభ,పాఠశాల ప్రధానోపాధ్యాయిని మానసవీణ,ఉపాధ్యాయులు జయరామ్,నాగమోని పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

## వైకాపా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పర్యటించారు. గ్రామానికి చెందిన దేవనబోయిన లింగయ్య కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. లింగయ్య కనుమూయడంతో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహ

**మంగళగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** పారిశుధ్యం పై స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. రోడ్డు పక్కన వేసిన చెత్తను, డంపింగ్లను తొలగించి, పారిశుధ్య కార్మికులతో కలిసి నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కార్పొరేషన్ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు సహకరించాలని వారు కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని పిల్ల వద్దకు వచ్చే వాహనాలలో వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. స్థానిక ప్రజలు




తమ సమస్యలను తెలుపగా తప్పకుండా పరిష్కార చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, కూటమి నాయకులు, నగర పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ టీచర్స్ న్యాయపరమైన డిమాండ్స్ నెరవేర్చాలి

### -సోమరౌతు శ్రీనివాసరావు,అధ్యక్షులు ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** మున్సిపల్ టీచర్స్ న్యాయపరమైన డిమాండ్స్ నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు.మున్సిపల్ టీచర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆయన మాట్లాడారు.గతనెల 29వ తేదిన కమిషనర్ స్కూల్ఎడ్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ వారికి మున్సిపల్ టీచర్స్ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ధర్నా కార్యక్రమం నిర్వహించుటకు నోటీసు ఇవ్వడం జరిగింది.నాటినుండి మున్సిపల్ టీచర్స్ డిమాండ్లను తెలియజేస్తూ పత్రికా ప్రకటనలు ఇవ్వడం,ఏపీసీఎల్ ఏర్పాటు చేయడం జరిగింది.సర్కిల్ ఇన్స్పెక్టర్,మంగళగిరి రూరల్ పోలీస్స్టేషన్కి ధర్నా సమాచారం ఇచ్చి,శాంతి యుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించుటకు అనుమతి కోరడం జరిగింది.స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ ఆఫీసులో పనిచేస్తున్న జిల్లా పరిషత్,ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీవోలు యూనిట్గా అపాయింట్మెంట్ బదిలీలు మరియు పదోన్నతులు నిర్వహిస్తూ,మున్సిపల్ టీచర్స్కి మాత్రం బదిలీలకు ,పదోన్నతులకు జిల్లా యూనిట్గా ఎందుకు నిర్వహించారు.అందుకే మా న్యాయమైన డిమాండ్లు సాధన కొరకు "చలో కమిషనరేట్" పేరిట ఏప్రిల్ 17వ తేదిన ధర్నా కార్యక్రమం నిర్వహించుటకు నిర్ణయించడం జరిగింది. ...జీఓ 84వచ్చి 3సంవత్సరాలు అయింది.ఒక్క స్కూల్లో కూడా పోస్టులు మంజూరుకాలేదు.ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు నిర్వహించడం,ఆ తర్వాత మున్సిపల్ పాఠశాల్లో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను మున్సిపల్ పాఠశాలలకు డెప్యూటేషన్ వేయడం జరిగింది.ఎంతోమంది మున్సిపల్ టీచర్స్ విద్యావాలంటీర్లను ఉద్యోగం రావడం వల్ల వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తున్నారు.గత 7, 8 సంవత్సరాలుగా మున్సిపల్ టీచర్స్కి అంతర్ జిల్లా బదిలీలు నిర్వహించలేదు.జీపీఎఫ్ ఖాతాలు ఏర్పాటు కాలేదు.మున్సిపల్ ఉర్దూ పాఠశాలల సమస్యలు పరిష్కారం కాలేదు.మున్సిపల్ టీచర్స్కి ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల అవకాశాల్లేవు.దీనివల్ల 2000సంవత్సరం డీఎస్సీ ద్వారా ఎన్నికైన మున్సిపల్ టీచర్స్ ఇంకా అదే స్థాయిలో కొనసాగుతున్నారు. 70: 30 పదోన్నతుల ఇవ్వాలని డిమాండ్ చేయడం,ప్రభుత్వ జీవోలు అమలు చేయాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం మున్సిపల్ టీచర్స్ దురదృష్టం,కనుక రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ మున్సిపల్ టీచర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా ల్సిందిగా కోరడమైంది..

## ఘనంగా మున్సిపల్ మాజీ చైర్మన్ గుప్తా జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబుతో పాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. మాజీ కౌన్సిలర్లు, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు, అధికారులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. పూల బొకేలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. భారీ కేక్లను ఏర్పాటు చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేటలో విద్యాసంస్థల ద్వారా, వ్యాపార



రంగంలోనూ, ఆధ్యాత్మిక రంగానికి సంబంధించి దేవాలయాల నిర్వహణలోనూ, సేవా కార్యక్రమాలలోనూ సహకారం అందిస్తున్న అన్నివర్గాల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా తన జన్మదినం రోజున వేడుకలకు హాజరైన వారికి అభినందనలను నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే అరవింద్బాబు జన్మదిన వేడుకలు

**నరసరావుపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గుంటూరురోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీస్, రెవిన్యూ, వైద్యులు, వివిధశాఖల అధికారులు పెద్ద సంఖ్యలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపేందుకు తరలివచ్చారు. పట్టణంలోని వివిధ వార్డులతో పాటు నరసరావుపేట, రొంపిచర్ల మండలాల్లోని వివిధ గ్రామాల నుండి పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడు డాక్టర్ అరవింద్బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భారీ కేక్లను ఏర్పాటు చేసి మిఠాయిలను పంచిపెట్టారు. గజమాలలతో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్బాబును సత్కరించారు. ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వివిధ కుల సంఘాల నాయకులు ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తామన్నారు. ఎన్నికలలో తనను గెలిపించి తన జన్మదినం రోజున శుభాకాంక్షలు తెలిపేందుకు వేల సంఖ్యలో తరలివచ్చిన ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్బాబు తెలియజేశారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**వినుకొండ,ఏప్రిల్15,ప్రభాతవార్త:** అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆర్టిసి బస్టాండ్, వెన్నెల సూపర్ మార్కెట్, కీర్తి సినిమా హాలు




నందు సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డెమో ద్వారా వివరించడం జరిగింది. కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రం అధికారి బి. నాగేశ్వరరావు, లీడింద్ ఫైర్మాన్ కె. శ్రీనివాసరావు, డ్రైవర్, ఆపరేటర్స్ ఎస్వీ రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్మ్యాన్స్ కేశవబాబు, జి. ప్రభాకర్రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె మస్తాన్, ఎం. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎం కళాశాల క్రీడాకారిణుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని ఎంపిఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎం.ఆర్.శేషగిరిరావు, డైరెక్టర్ శ్రావ్యలు క్రీడాకారిణులను అభినందించారు. డైరెక్టర్ శ్రావ్య మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు చిలకలూరిపేటలో జరిగిన అంబేద్కర్ మెమోరియల్ టోర్నమెంట్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు. తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని



పేర్కొన్నారు. శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడారంగంలో తమ విద్యార్థులు ఎదిగేందుకు తగిన శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిపవన్, ప్రిన్సిపాల్ ఎస్.రామారావు, పి.డి.శంకర్, డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇష్టానుసారంగా పడవేయవద్దు : కమిషనర్

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇష్టానుసారంగా రోడ్ల వెంబడి పడవేయవద్దని కమిషనర్ ఎం.జశ్వంత్రావు మంగళవారం కోరారు. సురక్షితమైన పద్ధతిలో వాటిని రీ సైక్లింగ్ చేసే వారికి ఇవ్వాలన్నారు. విలువైన పదార్థాలు, భాగాలను సైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇష్టానుసారంగా పర్యావరణానికి హాని కలిగించవద్దన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువుల వలన ప్రజల ఆరోగ్యం ఇబ్బందిగా మారుతుందన్నారు. ఈ వ్యర్థాలలో రసాయనాలు మానవ ఆరోగ్యానికి ప్రమాదమన్నారు. సీసం, పాదరసం, బ్రొమినేటెడ్, కాడ్మియం వంటివి, మూత్రపిండాలు, నరాలు, కండరాలను దెబ్బతీస్తాయని ఈ సందర్భంగా కమిషనర్ జశ్వంత్రావు తెలియజేశారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఏవో

**నూజెండ్ల, ఏప్రిల్15,ప్రభాతవార్త:** మండలంలోని గాంధీనగర్, రవ్వారం గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి,మినప పంట పొలాలను ఏవో సుగుణాబేగం మంగళవారం పరిశీలించారు. పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వల్ల గింజలు రాలి కొంతమేరకు



దిగుబడులు తగ్గుతున్నట్లు పేర్కొన్నారు. పంట నష్ట వివరాలను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత దశలో రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, జాహ్నవి, సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో కోరో హెల్త్ సంస్థ ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. ఈ సందర్భంగా వివరాలను కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఆధునిక ప్రపంచంలో సాఫ్ట్వేర్ సంబంధిత ఉద్యోగ అవకాశాలు భారీగా వస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కోడింగ్ ముఖ్యమైందని తెలిపారు. బిఫార్మసీ, ఎంఫార్మసీ, ఫార్మా-డి విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వారిలో 30 మంది విద్యార్థులు మెడికల్ కోడింగ్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ భార్గవభూషణ్రావు, డీన్ డాక్టర్ లక్ష్మిసురేఖ, అధ్యాపకులు మురళీకృష్ణ అభినందించారు.

## వీరాంజనేయస్వామి ఆలయంలో చోరీ

**రొంపిచర్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండలంలోని మర్రిచెట్టుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ఎటువంటి చోరీ జరగలేదని ఎస్.ఐ. మణికృష్ణ తెలియజేశారు. కాగా సోషల్ మీడియాలో ఆలయంలో చోరీ అని వచ్చే వార్తలు పూర్తిగా అవాస్తవం అన్నారు. వీరాంజనేయస్వామి ఆలయంలో పట్టపగలే ఆలయంలోకి ప్రవేశించి సి.సి.కెమేరాల మానిటర్లను అపహరించుకువెళ్ళారని కొందరు ప్రచారం చేశారన్నారు. అయితే సి.సి.కెమేరాలకు మరమ్మత్తులు చేసేందుకు టెక్నీషియన్లు వాటిని తీసుకెళ్ళాని, అదే దృశ్యాలు సి.సి.కెమేరాలో నమోదయ్యాయని ఎస్.ఐ. వివరించారు.

## వేసవి క్రీడా శిక్షణా శిబిరాల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారిక సంస్థ వైస్ ఛైర్మన్ ఆదేశాల మేరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అధికారి పి.నరసింహారెడ్డి తెలియజేశారు. జిల్లాలో మే 1 నుండి మే 31 వరకు 50 ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 8-14 సంవత్సరాల వయస్సు ఉన్న 25 మంది బాల బాలికలకు శిక్షణా శిబిరాన్ని నిర్వహించాలన్నారు. ఆసక్తి ఉన్న క్రీడా అసోసియేషన్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలలతో దరఖాస్తులను జిల్లా స్టేడియంలో అందజేయాలన్నారు. అదే విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందించే అత్యున్నత పద్మ పురస్కారాలు అందుకునేందుకు ప్రతిభ ఉన్న క్రీడాకారులు దరఖాస్తులు అందజేయాలన్నారు. వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శాప్ విజయవాడ వెబ్సైట్లో క్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 26వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ఈ అవకాశం ఉంటుందని జిల్లా అధికారి నరసింహారెడ్డి తెలిపారు.

## మేటర్ తొలి అంతర్జాతీయ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్

**విజయవాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** భారతదేశంలో మొట్టమొదటి తయారీ గేర్డ్ ఎలక్ట్రిక్ మోటార్బైక్ల ఉత్పత్తి అహ్మదాబాద్లోని చంగోదర్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్చే ప్రారంభించబడి స్థానిక ఆవిష్కరణలను పెంచి మేక్ ఇన్ ఇండియా, ఇన్నోవేట్ ఇన్ ఇండియా మద్దతుగా మేటర్ తయారీ కేంద్రం ఎంవోయు కింద వచ్చే మూడు సంవత్సరాల్లో 2000కుపై ఉద్యోగాలను కల్పించనుందని మోహన్లాల్ భాయ్, వ్యవస్థాపకుడు మరియు గ్రూప్ సిఈవో మేటర్ తెలిపారు.

## దేవాలయాలలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సత్తెనపల్లి రోడ్డులోని సాయిబాబా దేవాలయంతో పాటు పాతూరు శివాలయంలో, కోటప్పకొండ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలోనూ, వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రార్ధనా మందిరాలలోనూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలను అందించారు.



తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి శేష వస్త్రాలతో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరవింద్‌బాబును సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆయన భగవంతుణ్ణి వేడుకున్నట్లు తెలిపారు.

## ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన పాలకవర్గ కార్యదర్శి

చిలకలూరిపేట,ఏప్రిల్15,ప్రభాతవార్త: ఎస్‌కెకె, ఎస్‌సివియస్ జూనియర్ కళాశాలకు చెందిన



విద్యార్థిని, విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి మంగళవారం సాయంత్రం కళాశాల అవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో కళాశాల పాలకవర్గ కార్యదర్శి మైలవరపు శివానందకుమార్ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ బైపిపి గ్రూప్‌లో 1000 మార్కులకు గాను 974 సాధించి పట్టణంలో ప్రథమంగా నిలిచిన షేక్ తమన్నా ముస్కానాను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించిన షేక్ బాజావలి, కాటం తేజ, బొబ్బేపల్లి తేజ, దీపిక, స్రవంతి, లక్ష్మీ చైతన్య, షాహీనరిహనా, పి వెంకటేశ్వరరావులను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సంయుక్త కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, ప్రిన్సిపల్ యం వెంకటేశ్వర రావులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు,పథకాలు అందాలి

**- భాజపా ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు**

**చిలకలూరిపేట, టౌన్, ఏప్రిల్15, ప్రభాతవార్త:** అంత్యోదయ మూల సిద్ధాంతంతో అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ ఫలాలు,పథకాలు అందాలి అనే నినాదంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్



ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్నామని బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 14వతేదీనుండి 25వ తేదీవరకు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పార్టీ చేపట్టిందని తెలిపారు. గ్రామగ్రామాన అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హరిసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి లక్ష్మణ్, కువ్వం కళ్యాణ దుర్గారావు, దడబడ పుల్లయ్య, గుమ్మా బాలకృష్ణ, పోతవరం సుభాని, ఊటుకూరి నాగేశ్వరరావు, మాదల శ్రీనివాసరావు, జోలపురం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాసభ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం

పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఇటీవల సమాఖ్యలోకి నూతనంగా ఎన్నుకున్న సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. బ్రాహ్మణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ, రాష్ట్ర కోశాధికారి పులిపాక సత్యసాయి వరప్రసాద్(ఆడిటర్ ప్రసాద్) చేతుల మీదుగా ఇటీవల నియామకమైన అర్చక విభాగం రాష్ట్ర కార్యదర్శి చిలకపాటి లక్ష్మణ రామాచార్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాఖ్య ప్రమాణం చేసిన సభ్యులను దుశ్శాలువాలతో,మెమొంటోలతో ఘనంగా సత్కరించింది.



## అవగాహనతోనే ప్రమాదాలను నివారించవచ్చు

**-అగ్నిమాపకశాఖాధికారి కె.ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** ప్రజలు అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉంటే



నివారించడం తేలికవుతుందని అగ్నిమాపకశాఖాధికారి కె.ప్రసాదరావు సూచించారు. వేసవిలో జరిగే ప్రమాదాలను నివారించేందుకే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రూపొందించిన కరపత్రాలను ఆర్టీసీ బస్టాండ్, జీటీసీరోడ్డు, రైల్వే స్టేషన్, తదితర చోట్ల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా..? గ్యాస్ లీకేజి వల్ల జరిగిందా..? ఇంకేదైనా కారణం వల్ల జరిగిందా..? తెలియజేస్తే ప్రమాదాన్ని నివారించడం సులభమవుతుందన్నారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ పట్టణంలో పలు కూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈసందర్భంగా బలాద్ సెంటర్‌లో అగ్నిమాపకశాఖ సిబ్బంది డెమో నిర్వహించారు.

## అవయవదానంపై అవగాహన అవసరం

**-పునర్జన్మ నిచ్చే గొప్ప అవకాశం -కెఎల్‌యు విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్**

**తాడేపల్లి, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** అవయవాలు విఫలమై,మరణానికి చేరువైనవారి ప్రాణాలు నిలిపి పునర్జన్మనిచ్చే గొప్ప మార్గం అవయవదానమని,చనిపోయిన మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించే అవయవదానంపై అవగాహన అవసరమని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్ సూచించారు. మంగళవారం మంగళగిరి మండలంలోని ఆత్మకూరులో కెఎల్‌యు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి అవయవదానంపై అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ వైద్యశాల,జీవన్‌దాన్ కార్యక్రమంలో తమపేర్లు నమోదు చేసుకోవచ్చని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలియపరిచారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొఫెసర్ విసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్ తదితరులు అభినందించారు.





## పద్మ పురస్కారాలకై క్రీడాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందించబోయే అత్యున్నత పద్మ పురస్కారాలు-2026 సంవత్సరానికి పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు) కొరకు అంతర్జాతీయ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన క్రీడాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానించుచున్నారని శాప్,వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలియపరిచారు.దరఖాస్తు వివరాలను **www.padmaawards.gov.in** వెబ్‌సైట్ ను పొందవచ్చున్నారు.

## శాంసంగ్ నుండి ఏఐ ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్, ట్రబుల్‌షూటింగ్ టూల్

**విజయవాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** తమ హోం అప్లియెన్సెస్ రిమోట్ మేనేజ్‌మెంట్ సాధనాన్ని ప్రారంభించినట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిధులు వెల్లడించారు. సేవా నిరీక్షణ సమయం తగ్గింపుతో పాటు కస్టమర్ల అనుభవాన్ని మెరుగుపరిచేలా రిమోట్ డయాగ్నసిస్, ట్రబుల్‌షూటింగ్ పరిష్కారాన్ని ఏఐ ఆధారిత రిమోట్ ను ఆవిష్కరించామన్నారు.

## టాబ్లెట్స్‌కు స్మార్ట్ చాయిస్ ప్రోగ్రాంను విస్తరించిన అమేజాన్

**విజయవాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ల్యాప్‌టాప్ శ్రేణిలో ఘనవిజయం సాధించిన అనంతరం ప్రస్తుతం తమ స్మార్ట్ చాయిస్ ప్రోగ్రాంను టాబ్లెట్స్‌కు విస్తరించినట్లు అమేజాన్ ప్రతినిధులు ప్రకటించారు. నిర్దిష్ట కస్టమర్ల అవసరాలు, వాడకం ప్రాధాన్యం ఆధారంగా నిపుణుల సిఫార్సు మేరకు ప్రోగ్రాం డీల్స్ ఎంపికను సరళం చేశామన్నారు.

## వివేకానంద సేవాశ్రమంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

**మాచర్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలం రహదారిలో గల వివేకానంద సేవశ్రమంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి



ముఖ్యఅతిథులుగా వచ్చిన మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, స్పోకెన్ ఇంగ్లీష్ కాకుండా వేసవి సెలవుల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు కూడా ప్రారంభిం చడం విద్యార్థినీ విద్యార్థులపై ఆయనకు గల అభిమానానికి నిదర్శనం అన్నారు. ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలి : బాపట్లజిల్లా కలెక్టరు

బాపట్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త: గృహ నిర్మాణాలలో లక్ష్యాల మేరకు అధికారులు పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



అన్నారు. గృహ నిర్మాణాలపై ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మంజూరు చేస్తున్న పక్కా గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్య సాధనలో నిర్లిప్తంగా ఉండరాదన్నారు. పక్కా గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గృహాల నిర్మాణాలలో చీరాల డివిజన్ పురోగతి లేకపోవడంపై సంబంధిత డిఈ ని ప్రశ్నించారు. గృహాలు మంజూరైన వారికి ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని తాజాగా నిర్వహించిన సర్వేలో 13 వేల మంది ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలు మంజూరయ్యేలా కుల, ఆదాయ, నివాస, పొజిషన్ ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. 15,321 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులను ఎంపిక చేయగా 3,576 మందికి గృహాలను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పటికీ ఎందుకు నిర్మించుకోవడంలేదని అధికారులను నిలదీశారు. మార్టూరు మండలంలో 532 పక్కా గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 31 గృహాలు మాత్రమే నిర్మించడం ఏమిటని ప్రశ్నించారు. పురోగతి 5.39 శాతంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాపట్ల మండలంలో 1,121 గృహాలు నిర్మించాలని లక్ష్యం కాగా, 52 పూర్తి చేయడం ఏమిటన్నారు. సాధించిన లక్ష్యం 4.40 శాతం ఉండడం ఏమిటన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సమస్యలు రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం పురోగతి కనిపించాలన్నారు. పి ఎం ఏ వై గ్రామీణ్ లో చీరాల డిఈ పనితీరు సరిగా లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలలో చెరుకుపల్లి, కారంచేడు, చుండూరు, ఇంకొల్లు, పర్చూరు, వేటపాలెం మండలాలలో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గడిచిన 40 రోజులుగా ఆ మండలాలలో ఒక్క మరుగుదొడ్డి నిర్మించలేకపోవటం ఏమిటని నిలదీశారు. ఇంజినీరింగ్ అధికారులు పద్ధతి మార్చుకొని పనిచేయాలని హెచ్చరించారు. పునాది దశ, లెంటల్, స్లాబ్, నిర్మాణం పూర్తి దశలో ఉంటే ప్రతి వారం రోజులకు పురోగతి కనిపించాలన్నారు. అలా లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. అద్దంకి, చీరాల, చినగంజాం మండలాలలో గృహ నిర్మాణ పనులు జరగకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలలో గృహ నిర్మాణాలు, ధ్రువీకరణ పత్రాల జారీ, బిల్లుల చెల్లింపులు, తదితరమైన వాటిపై ప్రతి వారం లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ మేరకు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, డిఈలు, ఏఇలు, తదితరులు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి రంగారావు**

**పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ బి.వి రంగారావు ఆదేశించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల మొత్తం కలియతిరిగారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బందికి సంబంధించిన హాజరుపట్టి తదితర రికార్డులను పరిశీలించారు.



లేబర్ రూము, ఎక్స్‌రేల్యాబ్, స్కానింగ్ రూమ్, తదితర పరికరాలను ఆయన పరిశీలించి, వాటి యొక్క పనితీరును ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్‌ఖాన్‌ను అడిగి తెలుసుకొన్నారు. వైద్యులు, సిబ్బంది ముఖ ఆధారిత హాజరు తప్పని సరిగా వేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పలువురు రోగులను పలకరించారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకొన్నారు.

## విజ్ఞాన్స్‌ను సందర్శించి యూఎస్‌ఏలోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి

**పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని యూఎస్‌లోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి



ప్రొఫెసర్ డాక్టర్ సి.అగర్వాల్ మహేష్ సందర్శించారు. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, ఆఫీస్ ఆఫ్ ఐక్యూఏసీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గానన్ యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ సి. అగర్వాల్ మహేష్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర భంగా వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ వర్సిటీ, యనైటెడ్ స్టేట్స్‌లోని గానన్ యూనివర్సిటీ మధ్య మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యా, పరిశోధనా రంగాల్లో సహకారాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో మూడు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. అందులో ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, కోలాబొరేటివ్ హరైజన్స్, జాయింట్ రీసెర్చ్ ఇనిషియేటివ్స్, ట్విన్నింగ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లున్నాయన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇరువురు విశ్వవిద్యాలయాల అధ్యాపకులు పరస్పర విజిట్లు చేయడం ద్వారా నూతన బోధనా పద్ధతులు, పరిశోధనా పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అధ్యయన, పరిశోధన అవకాశాలు అందనున్నాయన్నారు. ట్విన్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు మొదటి రెండు సంవత్సరాలు విజ్ఞాన్ యూనివర్సిటీలో, తదుపరి రెండు సంవత్సరాలు గానన్ యూనివర్సిటీలో చదివి, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన డిగ్రీ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఒప్పందాల ద్వారా విద్యా, పరిశోధన, సాంకేతిక పరస్పర మార్పిడితోపాటు, విద్యార్థుల కు గ్లోబల్ ప్రొఫెషనల్ ప్రొఫైల్ అభివృద్ధి చేసే అవకాశాలు విస్తరించనున్నాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నూరుశాతం ఈకెవైసి పూర్తి చేయాల్సిందే

**-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్**

**పొన్నూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** రేషన్‌కార్డు దారులకు సంబంధించిన ఈకెవైసీని నూరుశాతం పూర్తి చేసేవిధంగా డీలర్లు, ఎండియు ఆపరేటర్లు కృషి చేయాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలోని రేషన్ షాపును మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈకెవైసి యొక్క ప్రగతిని పరిశీలించారు. రేషన్ డీలర్లు నిర్దేశించిన



సమయంలో షాపు వద్దే ఉండి రేషన్ కార్డుదారులకు సంబంధించిన ఈకెవైసిని పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ డీలర్లు విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. తహశీల్దార్ వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, విఆర్వో మహేష్ తదితరులున్నారు.

## ఇంటర్‌లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

**మాచర్లటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో 980



మార్కులతో ఎస్‌కే సమీర్ కళాశాల ప్రథమస్థానాన్ని సాధించాడు. బైపీసీలో 955 మార్కులతో ఉప్పు రూప పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. 953 మార్కులతో ఎజ్జల సౌమ్య పట్టణ ద్వితీయస్థానం, 941 మార్కులతో తప్పెట తెరిస్సా పట్టణ తృతీయస్థానం కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ వెంకటరామయ్య తెలిపారు. సీఈసీలో 909 మార్కులతో షేక్ నాగూల్‌మీరా పట్టణ ద్వితీయ స్థానం సాధించాడు. 900పైగా మార్కులు 21 మంది సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో 461 మార్కులతో షేక్ షాజియా కళాశాల ప్రథమం, 459 మార్కులతో జి.కనకమహాలక్ష్మి పట్టణ ద్వితీయ స్థానాన్ని సాధించారు. సీఈసీలో 455 మార్కులతో జె.లక్ష్మీప్రసన్న ప్రథమస్థానం సాధించింది. జూనియర్ ఇంటర్లో 400 పైగా మార్కులు 24 మంది సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. ఘన విజయాన్ని సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రారంభించినప్పటి నుంచి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, టౌన్‌ఫస్ట్‌గా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక విద్యాసంస్థ కృష్ణవేణి జూనియర్ కాలేజీ అని ఆయన ఉద్ఘాటించారు. తమ విద్యార్థులు ఎంసెట్ ఫలితాల్లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలు పూర్తిగా విఫలం : మాజీ ఎమ్మెల్యే రఘుపతి

**బాపట్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ



పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు కోన రఘుపతి అన్నారు.విదేశి పర్యటను ముగించుకొని మంగళవారం బాపట్లకు వచ్చిన కోన రఘుపతి దంపతులకు నియోజకవర్గ వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఏడాది వ్యవధిలోనే వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రజల్ని ఓటు అడిగే అర్హతను కోల్పోయిందని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆలోచన చేసే పరిస్థితి వచ్చేసిందని కోన రఘుపతి అన్నారు. దీన్నిబట్టి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఏ మేరకు ప్రజల్ని ఇబ్బందులకు గురి చేశాయనే విషయం స్పష్టమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జన రంజక పాలన అందించిన జగన్ ప్రభుత్వం పాలనంటే ఇలా ఉండాలనేలా ప్రజల మన్నలను పొందిందన్నారు. ఏడాది కూడా గడవకముందే అస్తవ్యస్త పాలనతో కూటమి పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భవిష్యత్తు లేని కూటమికి స్థానిక సంస్థల ఎన్నికలతోనే పతనం ప్రారంభమవుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటినుండే వైసీపీ పార్టీ శ్రేణులు కంకణ బద్దులు కావాల్సిన పరిస్థితి ఆసన్న మైందని పేర్కొన్నారు. బలమైన నాయకత్వంతో స్థానిక సంస్థల్లో వైసీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలతోనే కూటమి ప్రభుత్వానికి పతనం ప్రారంభ మవుతుందని చెప్పారు. పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూర్‌భాష చక్క మస్తాన్‌కు నివాళులర్పించిన డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని 27వ వార్డుకు చెందిన నూరు భాష చెక్క మస్తాన్ మంగళవారం గుండెపోటుతో కనుమూశారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి మస్తాన్ నివాసానికి వెళ్ళి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మస్తాన్ మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



కార్యక్రమంలో డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, వైస్ ఛైర్మన్ నాగూర్ మీరన్, పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు గోరా జలీల్, సిటి కేబుల్ ఖాజా, యూనస్, ఖాజా, రఫీ తదితరులు ఉన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర అధికారి ఎం.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, తాలూకా సెంటర్,



రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలలో వారోత్సవాలలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్‌మెన్ శ్రీనివాసరావు, సి.హెచ్.సాగర్‌బాబు, ఫైర్‌మెన్‌లు ఎం.మోహన్‌బాబు, నాగేశ్వరరావు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## పీరా మస్తాన్ అకాల మరణం



**సత్తెనపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణానికి చెందిన పీరా మస్తాన్ కనుమూశారు. చక్క మస్తాన్‌గా ఆయన అందరికీ పరిచయస్తులు. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోనూ చురుగ్గా ఉండేవారు. రాజకీయాలలో ఉన్నప్పటికీ ఆయన వివాద రహితునిగా ఉన్నారు. ఆయన మృతిపట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


## టిటిడి గోశాలపై వైకాపా విషప్రచారం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** టిటిడి గోశాలపై వైకాపా విష ప్రచారం చేస్తుందని నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టిటిడి గోశాలలో 100 గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టిటిడి పవిత్రతను మళ్ళీ దెబ్బతీయాలనే ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమే అవుతుందన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో తిరుమల పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైకాపా ప్రభుత్వ పాలను అసహ్యించుకున్నారన్నారు. శ్రీవారిని అడ్డు పెట్టుకొని టిటిడిని అడ్డగోలుగా దోచుకొని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకొని, ఎర్రచందనం కూడా స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్‌రెడ్డి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టుపట్టించి, ఏటిఎంలా వాడుకొని, చివరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. టిటిడి గో మరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం, మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. భూమన కరుణాకరరెడ్డికి దమ్ముంటే గోశాలకు వచ్చి తాను చేసిన ఆరోపణలు నిరూపించాలని..ఆరోపణలు నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం తీసుకోవాలని మద్దిరాల గంగాధర్ హెచ్చరించారు.

# 'కుబేర' ఫస్ట్ సింగిల్ డేట్ అనౌన్స్‌మెంట్

శేఖర్ కమ్ముల కుబేర ఫస్ట్ సింగిల్ ఏప్రిల్ 20, 2025న విడుదల కానుంది. డేట్‌ని అనౌన్స్ చేశారు. పాట యొక్క మరిన్ని వివరాలతో ప్రోమోను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శేఖర్ కమ్ముల కుబేర దేవి శ్రీ ప్రసాద్ మ్యూజికల్, ఇది నేషనల్ అవార్డు గ్రహీత దర్శకుడు శేఖర్ కమ్ముల, నేషనల్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు డీఎస్పీ మొదటిసారి కలిసి చేస్తున్న చిత్రం! మరో ఎక్స్‌యిటింగ్ విషయం ఏమిటంటే నేషనల్ అవార్డు గ్రహీత ధనుష్ ఫ్రేమ్‌లో ఉన్నారు! ఈ ముగ్గురూ కలిసి మాస్ డ్యాన్స్ నంబర్ ఇవ్వడం ఇదే మొదటిసారి. విడుదల చేసిన పోస్టర్‌లో ధనుష్ డ్యాన్స్, విజిల్స్‌తో వేడుక వాతావరణం ఉంది. బ్యాక్ డ్రాప్‌లో డ్యాన్స్ చేస్తూ పెద్ద సంఖ్యలో జనం పండుగ మూడ్‌లో కనిపించారు. ఈ పాట ఫుట్ ట్యాపింగ్ మ్యూజిక్‌తో కూడిన మాస్ సాంగ్ అని హామీ ఇచ్చింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా చిత్రం కుబేర.



ధనుష్, నాగార్జున అక్కినేని, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా నిలుస్తుంది. శేఖర్ కమ్ముల కుబేర ఎపిక్ సోషల్ డ్రామా రూపొందుతోంది. ఈ చిత్రం తమిళం, తెలుగు భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో చిత్రీకరించబడుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తారు. అద్భుతమైన తారాగణం, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్, ఆసక్తికరమైన కథాంశంతో సంచలనం సృష్టించబోతున్న శేఖర్ కమ్ముల కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# ఎమోషనల్ మూవీ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **అర్జున్ S/O వైజయంతి మూవీ ఎలా స్టార్ట్ అయింది?** కళ్యాణ్ రామ్‌తో ఒక సినిమా చేయాలనుకున్నాం. ఆయన ఎక్స్పెరి మెంటల్ ఫిలిమ్స్ ఎక్కువగా చేస్తున్నారు. ఒక మాస్ కమర్షియల్ సినిమాని ఆయనతో చేయాలని ఈ కథని సిద్ధం చేయించాం. కథ ఆలోచన దగ్గర నుంచి ప్రతిదీ కళ్యాణ్ రామ్ కోసం తయారుచేసినవే.



**దర్శకుడిగా ప్రదీప్‌ని ఎంపిక చేసుకోవడానికి కారణం?** ప్రదీప్‌తో నేనొక వెబ్ ఫిల్మ్ చేశాను. ఆయనతో నాకు మంచి ఎక్స్పీరియన్స్ ఉంది. అయినా కమర్షియల్ మీటర్ తెలిసిన డైరెక్టర్. ఈ కథకు ఆయన బెటర్ అనిపించింది. హై ఎమోషన్ వున్న ఈ సినిమాని ఆయన అద్భుతంగా తీశారు. **అశోక్ మీరు అలా ఎలా సినిమా చేసి పదేళ్లు అవుతుంది. మళ్లీ ఈ సినిమా చేయడం ఎలా అనిపించింది?** అలా ఎలా సినిమా నా ఫ్రెండ్ అనీస్ కోసం చేశాను. అందులో సునీల్ కూడా ఉన్నారు. ఆ సినిమాని సునీల్ నే ప్రమోట్ చేశారు. కళ్యాణ్ నా ఫ్రెండ్. అందరం కలసి ఒక సినిమా చేద్దామని ఈ ప్రాజెక్ట్ చేయడం జరిగింది. **విజయశాంతి పాత్ర గురించి?** లేడీ పోలీస్ ఆఫీసర్ అనగానే విజయశాంతి గుర్తుకు వస్తారు. కర్తవ్యం సినిమా స్ఫూర్తితో తీర్చిదిద్దిన పాత్రలో కనిపిస్తారు. ఈ కథని ఆమె ఓకే చేస్తారని మాకు గట్టి నమ్మకం. మా నమ్మకం ప్రకారం ఈ సినిమాని ఆమె ఒప్పుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇందులో చాలా పవర్ ఫుల్ రోల్ చేశారు. **ఫైనల్ అవుట్ ఫుట్ చూసుకున్నాక మీ అంచనాలు అందుకున్నట్లు అనిపించిందా?** కచ్చితంగా. మేము అనుకున్న దాని కంటే సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.




# 'ఓదెల 2' ప్రిరిలీజ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. చార్మింగ్ స్టార్ శర్వా చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రిరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్లో హీరో శర్వా



మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కొన్ని కొన్ని సినిమాలు ప్లాన్ చేయాల్సిన అవసరం లేదు. ఆ మంచి వాటంత అదే జరిగిపోతుంది. ఓదెల 2 టీజర్ చూడగానే అరుంధతి, అమ్మోరు సినిమాలు చూసిన ఫీలింగ్ వచ్చింది. ఏదో మ్యాజిక్ జరగబోతుందనే ఫీలింగ్ నాకుంది. సంపత్ నందితో ఏడాదిగా ట్రావెల్ చేస్తున్నాను ఆయన ఒక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు సినిమాలు చేశారంటే మామూలు విషయం కాదు. తమన్నాని హీరోయిన్ అని పిలవడం నాకు ఇష్టం లేదు తను వండర్ఫుల్ ఆర్టిస్ట్ అన్నారు. హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా ఏప్రిల్ 17న పాన్ ఇండియా థియేటర్స్‌లో వస్తుంది. తప్పకుండా వెళ్లి చూడండి. ఈ సినిమా సంపత్, మధు కోసం గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. 20 ఏళ్లుగా ఎన్నో ప్రొడక్షన్స్ లో పనిచేశాను. కానీ ఇంత పాషన్ వున్న ప్రొడ్యూసర్, క్రియేటర్స్ చాలా అరుదుగా ఉంటారు. ఈ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. శివశక్తి పాత్ర, ఈ సినిమా నా కెరీర్లో చాలా స్పెషల్‌గా ఉండబోతుంది. 17 ఏప్రిల్ కోసం చాలా ఈగర్ వెయిట్ చేస్తున్నాను. మధు ఈ సినిమాని చాలా అద్భుతంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మించారు. ప్రతి ప్రమోషన్ మెమోరబుల్‌గా చేశారు. ఈ ఈవెంట్ కొచ్చి మమ్మల్ని విష్ చేసిన శర్వానంద్‌కి థాంక్యూ. శర్వానంద్, నేను ఎప్పుడూ మీట్ కాలేదు. ఆయనతో కలిసి నటించాలనుంది. శివశక్తి పాత్రను నాకు ఇచ్చినందుకు సంపత్, అశోక్ తేజకు కృతజ్ఞతలు. వశిష్ఠ అద్భుతంగా నటించారు. అజినీస్ ఈ సినిమాకి సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.

# శ్రీ లక్ష్మీ మూవీస్ 'మదరాసి'

శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మదరాసి. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది. ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ యాక్షన్ ప్యాక్డ్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు.



సెప్టెంబర్ 5నసినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో శివకార్తికేయన్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్స్‌యిటింగ్ యాక్షన్‌ప్యాక్డ్ కథను చూపించబోతున్నారు. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్ స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు.

# 'డియర్ ఉమ' విడుదలకు రెడీ

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా సుమయ రెడ్డి మీడియాతో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

**సుమయ రెడ్డి మీ నేపథ్యం ఏంటి?**
మాది అనంతపూర్. మోడలింగ్ రంగం నుంచి ఇటు వైపు వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఇష్టం. మొదట్లో సినిమాలు చేయడం అంటే చాలా ఈజీ అనుకున్నాను. కానీ అది అంత సులభం కాదు అని అర్థమైంది.

**డియర్ ఉమ కథను రాయడానికి, సినిమా చేయడానికి స్ఫూర్తి ఏంటి?** కరోనా టైంలో నాకు ప్రతీ రోజూ ఓ కల వస్తూనే ఉండేది. అది నన్ను వెంటాడుతూ ఉన్నట్టుగా అనిపించింది. అలా ఆ కలలో వచ్చిన పాయింట్ మీదే కథను రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా మా చిత్రం ఉంటుంది. **డియర్ ఉమ చిత్రంలోకి పృథ్వీ అంబర్ ఎలా వచ్చారు?** తెలుగు హీరోని ట్రై చేశాం. కానీ చాలా కారణాల వల్ల మిస్ అవుతూ వచ్చాం. కానీ పృథ్వీ అంబర్‌కి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. కొత్త ప్రొడక్షన్ అని కూడా చూడకుండా కథ నచ్చిన వెంటనే ఓకే చెప్పారు.

**డియర్ ఉమ చిత్రంలో వైద్య రంగం మీద విమర్శలు గుప్పిస్తున్నారా?**
కార్పొరేట్ హాస్పిటల్స్ లో జరిగే వాటిని చూపించబోతున్నాం. డాక్టర్లు, పేషెంట్స్‌కి మధ్యలో ఉండే పర్సన్స్ సరిగ్గా లేకపోతే ఏం జరుగుతుందో చూపిస్తాం.

**డియర్ ఉమ చిత్రం ఎలా ఉండబోతోంది?**
డియర్ ఉమ చిత్రం కాస్త ఫిక్షనల్. కాస్త రియల్. సోషల్ మెసెజ్ అని కాకుండా ఓ సొల్యూషన్‌ని కూడా చెబుతాం. అందరికీ అవగాహన కల్పించేలా చిత్రం ఉంటుంది. హీరోయిన్‌గా ఉండి నిర్మాతగానూ సినిమాను చేయాలని అనుకోలేదు. కానీ అలా చేయాల్సి వచ్చింది.

**ఈ చిత్రానికి బడ్జెట్ పెరిగిందా?**
డియర్ ఉమ సినిమాకి ముందు అనుకున్న దానికంటే ఎక్కువే పెరిగింది. కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ ఇలా అందరినీ పెద్ద వాళ్లని తీసుకున్నాం. ఆర్టిస్టుల్ని కూడా చాలా పెద్ద వాళ్లని తీసుకున్నాం. అలా ముందుకు వెళ్తూ ఉన్న కొద్దీ బడ్జెట్ పెరుగు తూనే వచ్చింది.




# 'శంబాల' మేకింగ్ వీడియో రిలీజ్

యంగ్ హీరో ఆది సాయి కుమార్ కెరీర్ డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అవుతోంది. ప్రతి సినిమాలో వైవిధ్యం చూపిస్తూ దూసుకుపోతున్న ఈ హీరో ప్రస్తుతం ఆడియెన్స్‌ను నూతన ప్రపంచంలోకి తీసుకెళ్లే సినిమా చేస్తున్నారు. ఆ సినిమానే శంబాలా. కాల్పనిక ప్రపంచంలో జరిగే అద్భుతమైన ఘట్టాల్ని చూసి ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లేలా శంబాల చిత్రాన్ని పూర్తి చేస్తున్నారు ఆది సాయికుమార్. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహిధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకు ఏ ఏడ్ ఇన్ఫినిటిమ్ ఫేమ్ డైరెక్టర్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఖర్చులకు ఎక్కడా రాజీ పడకుండా భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఆది సాయి కుమార్ సరసన అర్చన అయ్యర్ కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుతున్న దర్శకనిర్మాతలు.. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇప్పటికే శంబాల మూవీ నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మొదలుకొని.. వరుసగా వస్తున్న అన్ని అప్ డేట్స్ సినిమాపై అంచనాలు క్రియేట్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా శంబాలా మేకింగ్ వీడియో వదిలారు మేకర్స్. టీజర్ లోడింగ్ అంటూ వదిలిన ఈవీడియోలో సినిమా కోసం చిత్రయూనిట్ ఏ రేంజ్‌లో కష్టపడుతోందో చూపిస్తూ ఆసక్తిరేకెత్తించారు. తాజాగా విడుదల చేసిన ఈ వీడియో సినిమాపై ఉన్న అంచనాలకు రెక్కలు కట్టింది. చిత్రంలో భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చూడబోతున్నామని ఈ వీడియో చెప్పకనే చెప్పింది. ఈ శంబాల చిత్రంలో ఆది సాయి కుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. సూర్య 45వ చిత్రంలో భాగమైన శ్వాసిక ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండగా.. రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై ఇదివరకెన్నడూ టచ్ చేయని పాయింట్, కథతో ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో ఫిల్మ్ మేకింగ్‌లో శిక్షణ పొందిన యుగంధర్ ముని హాలీవుడ్ స్థాయి నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందిస్తున్నారు. ఈ మూవీలో విజువల్స్, సాంకేతికత అత్యున్నత స్థాయిలో ఉండేలా చూసుకుంటున్నారు. ఈ చిత్రానికి భారతీయ సంగీత విద్వాంసుడు శ్రీరామ్ మద్దూరి సంగీతాన్ని అందిస్తున్నారు. అతి త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్ సహా మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ వదులుతామని చిత్రయూనిట్ చెబుతోంది.



# థియేట్రికల్ ఫీలింగ్ మూవీ 'హిట్: ది థర్డ్ కేస్'

నేచురల్ స్టార్ నాని తన అప్ కమింగ్ 'హిట్: ది థర్డ్ కేస్'లో మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా గ్లింప్స్, టీజర్, పాటలు, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు. 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ వైజాగ్ సంగమ్ థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో లాంచ్ చేశారు. అనంతరం హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పొద్దున్న వైజాగ్‌లో ట్రైలర్ లాంచ్ చేసాం. ట్రైలర్‌రిలీజ్ అయినప్పటి నుంచి నా ఫోన్ మెసేజ్‌లతో ఫుల్ అయింది. ట్రైలర్‌కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ ఇది. చాలా ఆనందాన్నిచ్చింది. గత కొన్ని రోజులుగా మా టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. ఈ



మధ్యకాలంలో లాస్ట్ మినిట్‌లో ట్రైలర్స్ ఇస్తున్నారు. ఇంతకుముందు 20 రోజులు ముందు ట్రైలర్ వచ్చేది. ఆ నోస్టాల్జియా ఫీలింగ్ మళ్లీ ఇద్దామని ట్రైలర్‌ని ముందుగానే రిలీజ్ చేసాము. ట్రైలర్ కోసం టీం అంత డే అండ్ నైట్ పనిచేసింది. ట్రైలర్‌కి వస్తున్న రెస్పాన్స్ కారణం శైలేష్ అండ్ టీం. వారందరికీ థాంక్యూ అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ, మీడియా ఫ్రెండ్స్ అందరికీ థాంక్యూ. ట్రైలర్ చూశారు. యూనిక్‌గా క్రియేట్ చేసాము. నాతో కలిసి ఈ సినిమా చేసిన నా టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. డిఓపి సాను జాన్ వర్గీస్ మాట్లాడుతూ, తెలుగులో నాలుగు సినిమాలు చేశాను. ఈ నాలుగు సినిమాలు కూడా నానితోనే వర్క్ చేశాను. ఈ సినిమా కూడా అలరిస్తుంది. ఇందులో నాని చాలా డిఫరెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. ఈ సినిమా చాలా మంచి ఎక్స్పీరియన్స్ అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీ నాగేంద్ర మాట్లాడుతూ, నానితో ఇది నా ఫస్ట్ మూవీ. నా కెరీర్‌కి చాలా బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది.

# అల్లరి ఫరియా క్యూట్ అందం

జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఫరియా అబ్దుల్లా అందరి దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు సొంతం చేసుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కాస్త ఎక్కువ హైట్ ఉండటం వల్ల ఈమెకు ఆఫర్లు తక్కువ వస్తున్నాయి అనేది కొందరి అభిప్రాయం. హైదరాబాదీ అమ్మాయి అయినా కూడా టాలీవుడ్‌లో ఇతర తెలుగు అమ్మాయిలతో పోల్చితే ఎక్కువ ఆఫర్లు సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ అంతే కాకుండా నటనతో మెప్పించే స్వభావం కారణంగా అడపాదడపా ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మిలియన్ ఫాలోవర్స్ కంటే ఎక్కువగానే అభిమానులను సొంతం చేసుకున్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటిలాగే ఈ అమ్మడు అందమైన ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు, చిలిపితనంతో కూడిన ఫోజ్ ఇవ్వడంలో ఫరియా అబ్దుల్లా ఎప్పుడూ ముందు ఉంటుంది అంటారు. అన్నట్లుగానే ఈ అమ్మడు మరోసారి ఈమె తన అల్లరి ఫోజ్‌లతో ఆకట్టుకుంది. సాధారణంగా హీరోయిన్స్ కవ్వించే చూపులతో అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్ అందంగా కనిపించడంతో పాటు క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ చూపు తిప్పుకోనివ్వదు. తాజా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. స్కిన్ షో చేయకున్నా స్వచ్ఛమైన నవ్వుతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో, అల్లరి ఫోజ్ ఇస్తూ క్యూట్‌గా అందంగా ఫరియా అబ్దుల్లా ఉంది అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్ చేస్తున్నారు. పాపం ఫరియా ఇంత అందంగా ఉన్నా, నటనతో మెప్పిస్తున్నా కూడా లక్ కలిసి రావడం లేదని, అంతే కాకుండా తెలుగు అమ్మాయి కావడం వల్ల ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కెరీర్ ఆరంభంలో వరుసగా సినిమాలు చేసిన ఫరియా అబ్దుల్లా ఈమధ్య కాలంలో కాస్త స్లో అయింది. తిరిగి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా కచ్చితంగా పాపులారిటీని సొంతం చేసుకుని వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జాతిరత్నాలు సినిమాలో నవీన్ పొలిశెట్టికి జోడీగా నటించి చిట్టి పాత్రలో మెప్పించింది.



16-4Pg5exJMWQE.qxd:16-4Pg5exJMWQE.qxd 16/04/25 9:55 PM Page 1



# ఎగుమతులు నిలిపివేసి చైనాషాక్

## ఆందోళనలో అగ్రరాజ్యం



**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యుఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యుఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయంవల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీ కండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90 శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54 శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్ మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాలు కోసం జీబింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే సుంకాల విషయంలో చైనాతో పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు యుఎస్ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.



# అయోధ్య గర్భగుడి శిఖరంపై ఎత్తయిన కలశం

**అయోధ్య, ఏప్రిల్ 15:** అయోధ్య రామాలయం లోని గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల ఎత్తైన కలశాన్ని ప్రతిష్ఠించారు. వేద ఆచార్యులు ఈ మహత్తర కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. దీంతో జన్మస్థల సముదాయంలో నిర్మించిన ఆలయాలలో శబ్ద రుషుల ప్రతిష్ఠ కూడా పూర్తైంది. ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న పరకోటలోని 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాన్ని మరికొద్ది రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం ఆలయ నిర్మాణ కార్మికులు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.

**గర్భగుడి శిఖరం పని పూర్తి:** బైశాఖీ పర్వదినం, డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ జయంతి నాటికి శ్రీరాముడి ఆలయ గర్భగుడి శిఖరం పని పూర్తయిందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. సోమవారం ఉదయం 9.15 గంటలకు కలశ ప్రతిష్ఠ పూజలతో ప్రారంభింభమైందని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు శిఖరంపై కలశ ప్రతిష్ఠ పూర్తైందని వెల్లడించారు. గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల కలశం ఆలయ సముదాయంలోని పరకోట నిర్మిస్తున్న 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాలు ఏర్పాటు చేస్తాం. ఆలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రామ్ లాల్లా కూర్చుని ఉన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్ ఉంది. 6 ఆలయాలలో దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అంతేకాకుండా సత్య మందిరాలలో విగ్రహాల ప్రతిష్ఠ పూర్తయింది. మిగిలిన శేషావతార్ ఆలయం ఈ ఏడాది పూర్తవుతుందని చంపత్ రాయ్ తెలిపారు.

**రామాలయానికి బెదిరింపులు:** కాగా, అయోధ్య రామాలయానికి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ రావడం వల్ల కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను మరింత పెంచారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్ ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల అయోధ్య రామాల యంలో శ్రీరామనవమి వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి కావడం వల్ల సంబరాలు అంబరాన్నంటాయి. రామయ్య దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై సూర్యతిలకం చూసి భక్తులు తన్మయత్వం చెందారు.



# అజిత్ సినిమా మేకర్స్‌కు ఇళయరాజా నోటీసులు

**చెన్నై, ఏప్రిల్ 15:** కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ఖిగుడ్ బ్యాడ్ అగ్లీ. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ నెల 10న రిలీజైన సినిమా మంచి టాక్ దక్కించుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్‌కు షాక్ తగిలింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా మేకర్స్‌కు లీగల్ నోటీసులు పంపారు. గతంలో ఆయన మ్యూజిక్ అందించిన మూడు పాటలను అనుమతి లేకుండా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో వాడుకున్నారని నోటీసుల్లో పేర్కొన్నారు. అందుకుగానూ రూ.5 కోట్ల పరిహారం డిమాండ్ చేశారు. అంతేకాకుండా తక్షణమే సినిమా నుంచి ఆ పాటలను తొలగించి, క్షమాపణ చెప్పాలని కోరారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా గతేడాది ఓ మలయాళ సినిమాకు కూడా ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. యుత్‌ఫుల్ హిట్‌గా నిలిచిన మంజుమ్మేల్ బాయ్స్ సినిమాలో వాడిన ఓ పాటకు సంబంధించి హక్కులు తనవేనని ఇళయరాజా క్లెయిమ్ చేసుకున్నారు. ఈమేరకు రూ.2కోట్లు పరిహారం డిమాండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంలో మూవీమేకర్స్ రూ.60లక్షలు చెల్లించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. ఇక భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమాకు ఓవర్సీస్ ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ లభిస్తోంది. రీసెంట్‌గా అక్కడ ఈ సినిమా వన్‌మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరిపోయింది. ఈవిషయాన్ని తెలుపుతూ మేకర్స్ పోస్ట్‌చేశారు. కాగా, ఈసినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికేరూ.150కోట్లు వసూలుచేసింది. తమిళనాడులోనే రూ.80 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఇదే వారంలోనే రూ.200కోట్ల క్లబ్‌లో చేరడం పక్కా అని ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు.

# అణ్వాయుధాలు వీడకపోతే సైనిక చర్య

## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అణుఒప్పందంపై ఇరాన్‌తో అమెరికా ఒకవైపు చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను మర్చిపోవాలని, లేకపోతే ఆ దేశంలోని అణు స్థావరాలపై సైనిక చర్యకు దిగుతామని పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా మరిచిపోవాలి. లేదంటే ఆ దేశంలోని అణుస్థావరాలపై సైనిక చర్యకు దిగుతా. న్యూక్లియర్ ఒప్పందానికి మేము వారితో చాలా దగ్గరగా ఉన్నాం. అయితే, ఆ దేశం కావాలనే ఈ ఒప్పందంపై తాత్సారం చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్ తమను మోసం చేస్తున్నట్లు కన్పిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, న్యూక్లియర్ డీల్‌పై ఇటీవల ఒమన్‌లో తొలి విడత చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన చర్చలు ఈ శనివారం రోమ్‌లో జరగనున్నాయి. ఒమన్‌లో జరిగిన తొలి విడత చర్చలు సజావుగా సాగాయని ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ పేర్కొంది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు పాల్గొన్నారు. సమావేశానంతరం అరాగ్చీ ఇరాన్ ప్రభుత్వ టివితో మాట్లాడుతూ ఈ విషయంపై మరోసారి సమావేశమవుతామన్నారు. ఈ పరోక్ష సమా వేశంలో చర్చలు కొనసాగించాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి. అందులో భాగంగానే ఈ శనివారం మరోసారి సమావేశం కానున్నాయి. కాగా ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్న ప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రం గానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి ఎన్నో యేళ్లుగా పరోక్ష చర్చలు విఫలమ య్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. పరోక్ష చర్చలకు ఇరాన్ సైతం అంగీకరించింది. అయితే, అణు ఒప్పం దానికి టెహ్రాన్ అంగీకరించకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



# పాకిస్థాన్‌పై బలోచ్ తిరుగుబాటుదారుల పంజా

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 15:** భద్రతా బలగాలను తీసుకెళుతున్న వాహనమే లక్ష్యంగా మంగళవారం పాకిస్థాన్‌లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు భద్రతాధికారులు మరణించగా మరో 18 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో వాయువ్య పాకిస్థాన్‌లో ఇద్దరు పోలియో వర్కర్లను కిడ్నాప్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని మస్టంగ్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది వాహనంపై తొలిసారి దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షహిద్ రిండ్ వెల్లడించారు. దీనిలో ది బలోచిస్థాన్ కానిస్టేబుళ్ల బృందం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బృందం కలాత్ నుంచి తిరిగివస్తుండగా వేర్పాటువాదులు గురిపెట్టినట్లు వెల్లడించారు. ఈ దాడికి ఐఇడిని వాడినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఏ గ్రూప్ ఈ దాడికి బాధ్యత వహించలేదు. దాడి జరిగిన సమయంలో వాహనంలో 40 మంది పోలీసులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని క్వెట్టాకు తరలించగా.. స్వల్పగాయాలతో బయటపడిన వారిని స్థానిక వైద్యశాలలో చేర్చారు. ఈ దాడిని పాక్ అధ్యక్షుడు జర్దారీ, ప్రధాని హెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఉగ్రవాదులపై యుద్ధం ఆగదని ఈ సందర్భంగా షరీఫ్ వెల్లడించారు. గత నెలలో బలోచిస్థాన్‌లో భద్రతా దళాలను తరలిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలునే వేర్పాటువాదులు హైజాక్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతం క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీ స్థాయిలో కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా వారు దాదాపు 182 మంది బందీలను పట్టుకోవడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొన్ని గంటల పాటు పాక్ దళాలు శ్రమించి చివరికి రైలును స్వాధీనం చేసుకొన్నారు. పాకిస్థాన్‌లోని దాదాపు 44 శాతం భూభాగం తన సొంతమైన బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. కోటిన్నర జనాభా గల ఈ పర్వత రాష్ట్రంలో మాత్రం అత్యధిక పేదరికం ఉంది. ప్రత్యేక దేశంలో ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్ధాలుగా పోరాడుతున్నారు.

# సూడాన్ దాడుల్లో 300మందికి పైగా పౌరులు మృతి



**ఖర్టూమ్, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సుడాన్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దాడులతో అతలాకుతలమోతోంది. డార్ఫర్ ప్రాంతంలో రెండు రోజులపాటు జరిగిన దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ వెల్లడించింది. గత శుక్ర, శనివారం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్ ప్రాంతంలోని జామ్జామ్, అబూషాక్ క్యాంపులపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించినట్లు ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ పేర్కొంది. మృతుల్లో 10 మంది రిలీఫ్ ఇంటర్నేషనల్‌కు చెందిన మానవతా సిబ్బంది కూడా ఉన్నట్లు పేర్కొంది. వాళ్లంతా జామ్జామ్ శిబిరంలోని ఆరోగ్య కేంద్రాల్లో తమ విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. మృతుల్లో 23 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ దాడులను యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తీవ్రంగా ఖండించారు. శత్రుత్వాన్ని వెంటనే ముగించి పౌరులకు, మానవతా సిబ్బందికి రక్షణ కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, జామ్జామ్ క్యాంపుపై ఆర్ఎస్ఎఫ్ దాడులు కారణంగా గత రెండు రోజుల్లో 60 నుంచి 80 వేల కుటుంబాలను నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి వలస సంస్థ ప్రకటించింది. ఇక 16 వేల మంది పౌరులు జామ్జామ్ శిబిరాన్ని వీడినట్లు తెలుస్తోంది. సుడాన్ అంతర్యుద్ధం రెండేళ్ల కిందట మొదలైంది. 2023 ఏప్రిల్ 15న సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్ ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో ఇరువర్గాల మధ్య దాడులు మొదలయ్యాయి. సుడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ రెండు వర్గాల మధ్య జరిగిన దాడుల్లో 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 29,600 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులను తీవ్ర స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనవీ అని ఐక్యరాజ్య సమితి అప్పట్లోనే పేర్కొంది. ఈ ఘర్షణల వల్ల దాదాపు కోటి 30 లక్షల మంది సుడాన్ వదిలి పొరుగు దేశాలకు వలస వెళ్లినట్లు ఐక్యరాజ్య సమితి గణాంకాలు చెబుతున్నాయి.

# శిశు అక్రమరవాణా చేస్తే ఆసుపత్రుల లైసెన్స్ రద్దు

## సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నవజాత శిశువుల అక్రమ రవాణా కేసుల విషయంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కనబరుస్తున్న తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏ ఆసుపత్రిలో అయినా చిన్నారుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత అధికారులతోపాటు ప్రభుత్వానికి మంగళవారం కఠిన మార్గదర్శకాలు నిర్దేశించింది. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ ఆసుపత్రిలో నవజాత శిశువు అపహరణకు గురయ్యాడు. దీంతో వెంటనే ఆ చిన్నారి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి ఆ చిన్నారిని విక్రయించాడు. అయితే నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా, అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసును పై విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దీంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసును సుప్రీంకోర్టు విచారించింది. చిన్నారుల అక్రమ రవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరు, నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన అలహాబాద్ హైకోర్టుపై సీరియస్ అయింది. అక్రమ రవాణా పెండింగ్ కేసులకు సంబంధించి విచారణ ఎలా కొనసాగుతోందో తెలియజేయాలని దేశవ్యాప్తంగా హైకోర్టులను జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నిందితుడి బెయిల్ రద్దు చేసింది.

**విచారణ ఆరు నెలల్లోపు పూర్తి కావాలి:** ఇలాంటి కేసులకు సంబంధించిన విచారణను 6 నెలల లోపు పూర్తిచేయాలని, రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కుమారుడిని పొందేందుకు ఆశపడిన నిందితుడు, రూ.4 లక్షలకు చిన్నారిని పొందాడని వ్యాఖ్యానించింది. ఒకవేళ నిజంగా బిడ్డ కావాలని అనుకుంటే అక్రమ రవాణా చేసేవారిని సంప్రదించాల్సింది కాదని పేర్కొంది. ఆ చిన్నారిని దొంగతనం చేసి తనకు అందించారనే విషయం నిందితుడికి బాగా తెలుసని చెప్పింది. ఇలాంటివారు సమాజానికి ముప్పు అని వ్యాఖ్యానించింది. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని ధర్మాసనం తెలిపింది.

# 14యేళ్లుగా మోడీకోసం పాదరక్షలు వేసుకోని కశ్యప్ అభిమానికి స్వయంగా బూట్లు ఇచ్చిన ప్రధాని మోడీ



**హర్యానా, ఏప్రిల్ 15:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హరియాణా పర్యటనలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. మోదీ ప్రధాని కావాలని, ఆయన్ను కలిసిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానంటూ 14ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేసిన రామ్‌పాల్ కశ్యప్ అనే అభిమానినికలిశారు. దీంతో ఆ అభి మానికి బూట్లు గిఫ్ట్‌గా అందజేసిన ప్రధాని మోదీ వాటిని తొడుక్కొనేందుకూ సాయం చేశారు. యమునానగర్‌లో కైతాల్‌కు చెందిన రామ్‌పాల్ కశ్యప్‌ని కలిశాను. నేను ప్రధాన మంత్రి అయిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానని అతడు 14 ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేశారు. ఈరోజు ఆయన వచ్చి నన్ను కలిశారు. ఇలాంటి వ్యక్తుల ఆప్యాయత, ప్రేమను అంగీకరిస్తాను. కానీ, దయచేసి సామాజిక కృషి, దేశ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టండి" అని ప్రధానమంత్రి సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో వీడియోను షేర్ చేసుకున్నారు. 14 ఏళ్లుగా తాను పాదరక్షలు లేకుండానే ఉన్నట్లు కశ్యప్ మోదీకి తెలిపారు. ఆ తర్వాత బూడిద రంగులో ఉన్న స్పోర్ట్స్ షూ ఆయనకు అందజేశారు. భవిష్య త్తులో ఇలా చేయొద్దని కశ్యప్‌కు ప్రధాని సూచించారు.

# మళ్లీ మా నాన్నే బీహార్ ముఖ్యమంత్రి: నిషాంత్‌కుమార్

**పాట్నా, ఏప్రిల్ 15:** ఈ యేడాది చివరలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున సిఎం అభ్యర్థి ఎవరనే విషయంలో విపక్షాల వాదనలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనయుడు నిషాంత్‌కుమార్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఎన్డీయే తరఫున తన తండ్రే సిఎం అభ్యర్థి అని, నితీష్ నాయకత్వంలోనే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పాట్నాలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమిలో నితీష్ కుమార్ నాయకత్వాన్ని కేంద్రమంత్రి అమిత్‌షా, బీహార్ బిజెపి అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి కూడా ధ్రువీకరించారని చెప్పారు. ఎన్నికల తర్వాత నితీష్‌కుమార్‌ను తప్పిస్తారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై నిషాంత్ స్పందిస్తూ.. 'ఆయన సిఎం ఎందుకు కాకూడదు? అమిత్‌షా చెప్పారు. సామ్రాట్ చెప్పారు. దానిపై ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. నితీష్‌కుమార్ ఆరోగ్యంపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా నిషాంత్ కొట్టివేశారు.

# జెనీవాలో వేలానికి గోల్కొండ నీలివజ్రం



**జెనీవా, ఏప్రిల్ 14:** ఒకనాటి గోల్కొండ రాజ్యంలోని వజ్రాల గనుల్లో దొరికిన అరుదైన 'గోల్కొండనీలి'వజ్రం' వేలానికి రానుంది. ప్రఖ్యాత క్రిస్టీస్ సంస్థ స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మే 14వ తేదీన ఈ వజ్రాన్ని విక్రయించనుంది. రాచ వారసత్వం, విభిన్నమైన నీలిరంగులో, 23.24 కేరట్ల పరిమాణంతో ఉండటంతో 'గోల్కొండ బ్లూ'కు మంచి ధర పలుకుతుందని క్రిస్టీస్ సంస్థ ప్రతినిధి రాహుల్ కడాకియా తెలిపారు. ప్రస్తుతం ఒక ఉంగరానికి అమర్చి ఉన్న ఈ వజ్రానికి రూ.300 కోట్ల నుంచి రూ.430 కోట్ల వరకు పలుకుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. 'గోల్కొండ బ్లూ' వజ్రం గురించి తెలిసిన చరిత్ర ప్రకారం.. మొదట్లో అది ఇండోర్ రాజు మహారాజా యశ్వంత్‌రావు హోల్కర్2 వద్ద ఉండేది. 1923 సమయంలో చేతికి ధరించే బ్రాస్‌లెట్‌లో ఈ వజ్రాన్ని పొదిగారు. తర్వాత ఇండోర్ పియర్స్‌గా పిలిచే మరో రెండు వజ్రాలతో కలిపి 'గోల్కొండ బ్లూ'ను మహారాణి ధరించే నెక్లస్‌లో అమర్చారు. ఆ కాలంలో ఇండోర్‌కు వచ్చిన ఫ్రెంచ్ చిత్రకారుడు బెర్నార్డ్ బౌటెట్ గీసిన చిత్రంలో మహారాణి ఈ నెక్లెస్‌ను ధరించి ఉండటం గమనార్హం. 1947లో నాటి ప్రఖ్యాత ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్‌స్టన్ చేతికి 'గోల్కొండ బ్లూ' వజ్రం చేరింది. తర్వాత బరోడా మహారాజు దాన్నికొనుగోలు చేశారు. కొంతకాలం అనంతరం మళ్లీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి పోయింది. తాజాగా జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్‌లో వేలం వేయనున్నారు. సాధారణంగా స్వచ్ఛమైన నీలంరంగులో ఉండే వజ్రాలకు డిమాండ్ ఎక్కువ. ఇంతకు ముందు 14.62 కేరట్ల 'ఓపెన్‌హైమర్ బ్లూ' వజ్రం ఏకంగా రూ.495 కోట్లకు అమ్ముడవడం గమనార్హం.

# వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా విదేశాంగ శాఖ వీసాలు రద్దు చేయటాన్ని సవాల్ చేస్తూ పలువురు విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేక పోతున్నామని, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు సహా మేరీల్యాండ్, ఒహియో స్టేట్ వంటి ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్య అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించిన వారిలో ఉన్నారు. హమాస్‌కు మద్దతుగా జరిగిన క్యాంపస్ ఆందోళనల్లో పాల్గొన్నారంటూ కొందరు విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ సర్కార్ రద్దు చేసింది. అయితే ఆందోళనల్లో పాల్గొనని విద్యార్థుల వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. కొందరు విద్యార్థులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినందుకు వీసా రద్దు చేసినట్లు చెప్తుండగా, మరికొందరి విషయంలో అధికారులు సరైన కారణాలు చెప్పటం లేదని బాధితులు కోర్టుకు విన్నవించారు. ఇలాంటి కారణాలతో వీసాలు రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి లేదని విద్యార్థులు వాదిస్తున్నారు. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన విద్యార్థులతోపాటు, అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని కూడా ట్రంప్ సర్కార్ దేశంవిడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. తరువాత పలు యూనివర్సిటీ విద్యా ర్థుల వీసాలను కూడా రద్దు చేసింది. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను, హమాస్ లాంటి ఉగ్రవాద సంస్థలకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఇప్పుడు అన్నంత పని చేశారు.

**విద్యార్థి వీసాలు ఎలా పని చేస్తాయి?**

అమెరికాలో విద్య అభ్యసించాలంటే విదేశీ విద్యార్థులు ఎఫ్1 వీసా తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం అమెరికాలోని ఓ విద్యా సంస్థలో ప్రవేశం పొందిన తరువాత, విద్యార్థులు అమెరికా రాయబార కార్యాలయంలో లేదా విదేశాల్లోని కాన్సులేట్‌ల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడ వారిని ఇంటర్వ్యూ చేసి, అన్ని అర్హతలు ఉంటే ఎఫ్1 వీసాను జారీ చేస్తారు. అయితే ఇలా ఎఫ్1 వీసా పొందాలంటే, విద్యార్థులు తమ చదువుకయ్యే ఆర్థిక వనరులు తమ దగ్గర ఉన్నాయని నిరూపించుకోవాలి. అలాగే వాళ్ల అకడమిక్స్ చాలా బాగుండాలి. ఈ ఎంట్రీ వీసాలను స్టేట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తూ ఉంటుంది. ఎప్పుడైతే విదేశీ విద్యార్థులు అమెరికాలో అడుగుపెడతారో, అప్పటి నుంచి వారి కార్యకలాపాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్‌సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేసే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ పర్యవేక్షిస్తుంది. అయితే ఇటీవలి కాలంలో, ఈ హోంల్యాండ్ సెక్యూరిటీ తన డేటా బేస్ నుంచి పలువురు విదేశీ విద్యార్థుల చట్టపరమైన నివాస స్థితిని తొలగించింది. దీనితో ఆ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి వీలులేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పుడు ఆ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



# తమిళనాడు స్వయంప్రతిపత్తిపై ప్రత్యేక కమిటీ



**చెన్నై ఏప్రిల్ 15:** గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేప థ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయం ప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈమేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రక టన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఎఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివే దికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

16-4Pg6exHMNWJQE.qxd:16-4Pg6exHMNWJQE.qxd 16/04/25 12:22 AM Page 1



# రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

**విజయవాడ,ఏప్రిల్ 15.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కుంచే జ్ఞానవేణిని ఎస్‌డీసీ, ఎన్‌హెచ్ 16, విశాఖపట్నంగా నియమించింది. ఎం రామ సుబ్బయ్యను ఎస్‌డీసీ, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, సత్య సాయి జిల్లా. కె. భవానీని పశ్చిమ గోదావరి జిల్లాలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. కె. ఉమారాణి, వైఎస్ఆర్ కడప జిల్లాలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. బి. నారాయణ.. కృష్ణా జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. టి. చిరంజీవిని.. కర్నూలు జిల్లా హైసింగ్ పీడీగా నియమించింది. డి. హుస్సేన్ సాహెచ్, నెల్లూరు జిల్లా టీజీపీ హౌసింగ్, స్పెషల్ కలెక్టర్‌గా నియమించింది. జి. మమ్మి.. కాకినాడ జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. పి.రామాంజనమ్మ.. వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్‌డీసీ, కేఆర్‌ఆర్‌సీగా నియమించింది. జి సువర్ణమ్మ. తిరుపతి టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమించారు. టి. నవరమ్మ..విజయనగరంలోని చీపురుపల్లిలో తోటపల్లి బ్యారేజ్ యూనిట్ 2 ఎస్‌డీసీగా నియమించింది. కే. శ్రీనివాస్, గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా..జిల్లేపల్లి మాధవిని విశాఖపట్నం జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమించింది.బి. లీలా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరాజంపేట బదిలీ చేశారు.శ్రీ పి. వెంకట రమణను తిశి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ జనరల్ మేనేజర్‌గా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ టి. వెంకట సునీలు టిటిడి డిప్యూటీ ఈఓగా నియమించారు.

# ప్రపంచ ఆహార పథకంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆహార పథకం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం కుదిరింది.మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార పథకం సంస్థతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వ్యవసాయ వాతావరణ మార్పులు ,వాటిని తట్టుకునే వివిధ అంశాలపై కీలకంగా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు శ్రీలంక మరియు భారతదేశం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులకు అనుగుణమైన వాతావరణ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక పై ఒప్పంద పత్రం ను మార్చుకున్నారు . ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పంద పత్రం లపై సంతకాలు చేశారు. ఈ పథకాన్ని మన దేశములో ఆంధ్ర ప్రదేశ్,ఒడిశా మరియు తమిళ నాడు రాష్ట్రములో 5 సంవత్సరముల వరకు అమలు పరచడం జరుగుతుంది . సన్న ,చిన్న కారు ,మహిళా రైతులను వ్యవసాయ రంగములో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన స్థానిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిస్తూ , ఆ పరిస్థితులను తట్టుకుని వారిని బలోపేతం చేయడం పథక ఉద్దేశము అని తెలిపారు. మన రాష్ట్రములో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యములో మొట్ట మొదటగా వైఎస్ఆర్ కడప జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మరియు ఆహార పథకం భాగస్వాయంతో అమలు పరచడం జరుగుతుంది. ఈ పథక డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ మాట్లాడుతూ ,ఈ పథకం ద్వారా అమలు పరిచే విధానాల వల్ల సన్న ,చిన్న ,మహిళా రైతులు తీవ్రంగా మారుతున్న వ్యవసాయ వాతావరణ పరిస్థితులకు తట్టుకుని సుస్థిర వ్యవసాయం సాధించే దిశగా వారిని బలోపేతం చేయడానికి దోహదపడుతుంది అని తెలిపారు .

బుడితి రాజశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల చిన్న రైతులకు వారి ప్రాంతాలకు అనుగుణమైన స్థానిక సమాచార సూచనలను పొందటం వల్ల ఎప్పటికప్పుడు

మార్పులు చేసుకుంటూ ,వాతావరణ వ్యతిరేక పరిస్థితులనుండి పంటలను రక్షించుకునే అవకాశం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీ చలపతి రావు ఐఎఫ్ఎస్,రాష్ట్ర చీఫ్ ఫారెస్ట్ అధికారి ,అటవీ శాఖ; డాక్టర్ శారద జయలక్ష్మీ ,వైస్ ఛాన్సలర్,ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ సుదర్శన్ మాయసేన్ ,

ఆహార పథక కోఆర్డినేటర్ ,బి రామా రావు ఐఏఎస్,రైతు సాధికార సంస్థ ,కరుణ సాగర్వ,వాతావరణ శాఖ,వివి విజయ లక్ష్మీ , డి హరిబాబు చౌదరి వ్యవసాయ శాఖ నుండి పాల్గొన్నారు.


:ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

# అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని చూస్తున్నారు: మంత్రి అనిత

## అరాచశక్తులను నిర్ధాక్షిణ్యంగా అణచివేస్తాం

## రెల్లి కులస్తులకు ఒక శాతం రిజర్వేషన్



**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి: సమాన, స్వేచ్ఛ హక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమనిరెల్లి కులస్థులకు కూడా 1శాతం** రిజర్వేషన్ కల్పించామని ఏపీ అంతరంగిక(హోం) మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.రాష్ట్రంలో అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని కొన్ని అరాచకశక్తులు ప్రయత్నిస్తున్నామన్నారు.అటువంటి శక్తులను నిర్ధాక్షిణ్యంగా అణచివేస్తామన్నారు.మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడంపై దృష్టిఎట్టామన్నారు.తేదీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉపవర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటుతనం మరియు సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది: గ్రూప్। (12 కులాలు) 1శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు.తిరుపతి అనేది పవిత్ర స్థలం..సున్నితమైన అంశంతిరుమల తిరుపతి దేవస్థానంగా గతంలో ఛైర్మన్ గా చేసి రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గం అన్నారు.మత ఘర్షణలు, శాంతిభద్రతలను దెబ్బతీయాలనేదే విపక్షాల కుట్ర అన్నారు.టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని యత్నించారుగతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేశారు పాస్టర్ ప్రవీణ్ మృతిపైనా తప్పుడు ప్రచారం చేశారురాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని వైసీపీ ప్రయత్నిస్తోందిశాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారుసిట్ విచారణ పూర్తి చేస్తాం.. బాధ్యులపై చర్యలు తప్పవుఆర్కియాలజీ డిపార్ట్మెంట్ లేదన్నా పింక్ డైమండ్‌పై విషప్రచారం టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారుఅనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పారు, అసత్య కథనాలు రాశారు1100 మందితో జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని చెబితే మోహరింపు అని ఒక పత్రిక రాసిందిప్రవీణ్ పగడాల

ఘటనను కూడా మత ఘర్షణలకోసం శతవిధాల ప్రయత్నించారునిజాలు చెప్పడం, వాస్తవాలను వెల్లడించడానికే ప్రభుత్వం చాలా బ్యాలెన్స్‌గా వ్యవహరించింది నరసన్నపేటలోని టెంపుల్ దగ్గర జీసస్ వాక్యాలు రాయించారు..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించారుజగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనంజగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నాం.

# విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## - ఘనంగా జేఆర్‌సి-లైఫ్ స్కిల్స్ విద్యాసంస్థల విద్యార్థుల అభినందనోత్సవం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు చదువులతోపాటు సగటు పౌరులుగా సామాజిక-రాజకీయ పరిణామాలను అవగాహన చేసుకుని రాష్ట్ర-దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి విద్యార్థుల అభినందనోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ రాజగోపాల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు గ్రూపుల్లో ప్రతిభ ప్రదర్శిస్తూ విద్యార్థులు రాష్ట్ర, పట్టణస్థాయిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు, వారి తలిదండ్రుల అభినందిస్తూ సత్కరించారు. జెఆర్‌సి పూర్వ విద్యార్థి టి శ్రీధృతి స్పెయిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్‌పోలో ద్వితీయ బహుమతి సాధించి 5 వేల యూరోల క్యాష్ ప్రైజ్ గెలుచుకున్న సందర్భాన్ని అభినందిస్తూ సభలో ధృతిని ఘనంగా సన్మానించారు. అలాగే మరొక పూర్వ విద్యార్థిని కె నాగిని సిఎంఏ పరీక్షల్లో ఆల్ ఇండియా 12వ ర్యాంక్, సిఏ ఇంటర్‌లో ఆల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించటాన్ని ప్రశంసిస్తూ సత్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ఖ్యాతిని విద్యార్థులు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి అబ్బులు, వైస్‌ప్రిన్సిపాల్ కెవిన్ రమేష్, లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ కాలేజీప్రిన్సిపాల్ టివి రాజు, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, కమిటి సభ్యులు అప్పన ఉదయభాస్కర్ అధ్యాపకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర-జిల్లా-నియోజకవర్గ స్థాయిల్లో ఆల్‌టైమ్ రికార్డులతో నూతన శకాన్ని ఆవిష్కరిస్తుండటం అభినందనీయమని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ప్రశంశించారు. ఈసందర్భంగా మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయక కోర్సుల కంటే వృత్తి విద్యా కోర్సుల ద్వారా సత్వర ఉద్యోగ, ఉపాధులు పొందవచ్చునన్నారు. ఎవరైతే ఎక్కువ ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతారో వారు వృత్తి విద్యా ఉన్నత శిఖరాలను అధిగమిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ప్రకటించిన ఒకేషనల్ సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మరోకసారి తమ రికార్డులను తామే అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో సెకండ్, జిల్లాస్థాయిలో ఫస్ట్, నియోజకవర్గస్థాయిలో ఆల్‌టైమ్ ఫస్ట్ రికార్డులు సొంతం చేసుకోవటం సామాన్యమైన ప్రతిభ కాదని హర్షం వ్యక్తంచేశారు. రికార్డులు సృష్టించిన పి రాణి, పి సుస్మిత, కె శైలజ, యు క్రాంతితేజ, జూనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో ఇ చైతన్య, డి త్రివేణి, యు ఉమామహేశ్వరకి, ఎల్ భువనేశ్వరీలను వారి తలిదండ్రులను, ప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ఆర్ నరసింహారావు, కొత్తమాసు మల్లిఖార్జునరావు, జల్లా తిరుపతిరావు, పెనుగొండ వెంకటరాజీవ్, వంగరి వెంకటలక్ష్మి మ్నారాయణ, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెవి రమేష్ అభినందనలు తెలిపారు.


లైఫ్ స్కిల్స్ ర్యాంకర్లను అభినందిస్తూ జ్ఞాపికలు బహూకరిస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు.

# సమాచార, పౌరసంబంధాల సంచాలకులు హిమాన్షు శుక్లా ఔదార్యం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**.కర్నూలు జిల్లా మంత్రాలయం కు చెందిన కుటుంబం ఒక సమస్యతో ఏపీ సచివాలయానికి వచ్చింది.తమ సమస్యను ఎవ్వరికి వివరించాల్లో తెలియక అయోమంలో అక్కడే ఆ కుటుంబసభ్యులు.అటుగా వచ్చిన సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా. చేసి,వారెందుకు వచ్చారో దగ్గరకు వెళ్ళి అడిగారు.వారు తమ సమస్యను ఆయనకు వివరించారు.వెంటనే ఆ జిల్లా కలెక్టర్ తో హిమాన్షు శుక్లా తక్షణమే ఫోన్‌లో మాట్లాడారు. వారి ముందే సమస్యను పరిష్కిరించారు.. అది ఆయన సమస్యపై స్పందించే తీరుకు సమస్య పట్ల చిత్తశుద్ధికి ఈ సంఘటన నిదర్శనం. నిత్యం వందలాది మంది తమ సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారుల దగ్గరకు వస్తుంటారు. అయితే ఇక్కడ పేద దంపతులు తమ సమస్య పరిష్కారానికి కూడా వచ్చారు. అయితే వారికి లోపలికి ఎలా వెళ్లాలో తెలియదు.. ఎవరిని కలవాలో తెలియదు.. మామూలుగా అయితే అధికారులు తమ పనిఒత్తిడి వల్ల సహజంగా ఎవ్వర్నీ పట్టించుకోరు.. అయితే సహజంగానే ప్రజా సమస్యల శుక్లా స్పందిస్తారు.ఈ రోజు అదే జరిగింది. తమ సమస్యను తమ సమస్యగా భావించి వారు ఎక్కడ నుంచి వచ్చారో తెలుసుకుని సమస్య పరిష్కారంలో తన వంతు చేసి పరిష్కరించిన హిమాన్షుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# అరవింద్ పనగరియాకు మంత్రి పయ్యావుల ఘనస్వాగతం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** 16 వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ అరవింద్ పనగరియా,ఇతర సభ్యులకు విజయవాడకు మంగళవారం రాత్రి చేరుకున్నారు.వారికి విజయవాడ(గన్నవరం)ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈరోజు రాత్రి వారు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో బసచేస్తారు.బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.సీఎం చంద్రబాబు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో వారు పలు అంశాలపై చర్చిస్తారు.

రాష్ట్రంలో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి నాలుగు రోజుల పాటు పర్యటించనున్న ఫైనాన్స్ కమిషన్ బృందం.

నాలుగు రోజుల పర్యటనలో విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనున్న పనగారియా బృందం.

# అంబేద్కర్ విగ్రహానికి అవమానం

## బాబా సాహెబ్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులు

### దళిత సంఘాలు నిరసన - సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 15 ప్రభాతవార్త** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న శుభతరంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన సంఘటన చోటుచేసుకుంది.సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకారులతో చర్చించారు. దీనికి సంబంధించి స్థానికులు అన్నవరం పోలీసులు తెలిపినవరాల ప్రకారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ లోగల శంఖవరం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానపరిచారు. అంబేద్కర్ మెడలో చెప్పులు దండను ఉదయం గమనించిన స్థానికులు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు. చేశారు దీంతో భారీ ఎత్తున దళిత సంఘాల నేతలు గ్రామాని చేరుకుని రహదారిపై ఆందోళన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న అడ్మిన్ ఎస్ పి భాస్కరరావు పోలీసు బలగాలతో సంఘటన ప్రాంతాన్ని చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చే దళిత సంఘాల నేతలను నిలిపివేశారు సాయంత్రం సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకాలతో చర్చించారు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ ఆధారంగా 24 గంటల్లో నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని ఎవరు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని ఇప్పటికే విస్తృతంగా పోలీసు బలగాలు గాలిస్తున్నాయని దళితుల్లో 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు . సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించిన వారికి తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందని పోలీసులు ప్రకటించారు నిందితులు దొరికేవరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అడ్మిన్ ఎస్పీ భాస్కరరావు శంకవరంలో ఉంటారని తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి,అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి -మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమనిఇ , గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెరవేరేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. 202425 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 202526 బడ్జెట్ లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనంటే మంత్రి సవిత స్పష్టంచేశారు.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు.

# కుమారుడి వివాహేతర బంధం... దారుణ హత్యకు గురైన తండ్రి

**అచ్చంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఇద్దరు మధ్య ఉన్న అక్రమ సంబంధం పట్టపగలే ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన బోరం వీరయ్య (53) కు ఇద్దరు కుమారులు. వ్యవసాయమే ఆ కుటుంబానికి జీవనాధారం. వీరయ్య రెండో కుమారుడు పరమేష్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. వీరయ్య కుమారుడు పరమేష్ గ్రామంలో వివాహేతర బంధం పెటుకున్న మహిళను తీసుకొని ఏపీలోని గుంటూరు జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న మహిళా కుటుంబ సభ్యులు వీరిద్దరిని తీసుకొచ్చి గ్రామంలో పంచాయతీ పెట్టారు. ఒకరి వద్దకు మరొకరు వెళ్ళొద్దని గ్రామస్తుల సమక్షంలో రెండు కుటుంబాల వాళ్ళు ఒప్పందం చేసుకున్నారు. మహిళను భర్త దగ్గరకు పంపించారు. గ్రామానికి చెందిన మహేష్‌గౌడుతో సదరు మహిళలకు చాలా సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కాగా కొద్ది రోజుల నుంచి సదరు మహిళతో పరమేష్ సన్నిహితంగా ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య పరిచయం కాస్త పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోని కొద్ది రోజుల కిందట వీరిద్దరూ గ్రామం నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత వారిద్దరిని గ్రామానికి తీసుకొచ్చారు. ఆ తర్వాత మహిళ బంధువులు పరమేష్‌పై దాడి చేశారు. దీని గురించి అప్పట్లోనే అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు కేసు పెట్టకుండా నిర్లక్ష్యం వహించారని మృతుని బంధువులు ఆరోపించారు. కాగా మంగళవారం మధ్యాహ్నం భూరం వీరయ్య తన పెద్ద కొడుకు వెంకటేష్, మరో యువకుడు కలిసి తమ ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుంచి గ్రామ సమీపంలోని ఇటుకల బట్టి వద్దకు రాగానే వెనకనుంచి కారులో వీరిని అనుసరిస్తూ వస్తున్న మహేష్‌గౌడ్, అతని బావమరిది శివ, మరో శివలు వీరయ్య వస్తున్న బైకును అచ్చంపేట-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెనుక భాగం నుంచి ఢీకొట్టారు.

# రాష్ట్రానికి ఈ ఏడాది వానలు ఎక్కువే , మరో మూడు నెలలు ఎండలు ఎక్కువే-ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి వార్త తెలిపింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది.ము ఢ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వాన తాకిడి ఎక్కువగా ఉందని వివరించారు. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు. ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం. నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి.

# పెళ్లయిన రెండు నెలలకు పుట్టింటికి వచ్చి మృతదేహమైన యువతి

## - పరువు హత్యకు పాల్పడ్డారని భర్తతరపు బంధువులు ఆరోపణ

**చిత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రేమించి పెళ్ళి చేసుకోవడమే ఆ యువతికి శాపంగా మారింది. ఇంట్లో పెళ్ళి కుదిర్చిన అబ్బాయిని కాదని ఇంట్లో నుండి పారిపోయి ప్రేమించిన అబ్బాయిని పెళ్ళి చేసుకుని రెండు నెలల అనంతరం పుట్టింటికి వచ్చిన ఆ పెళ్ళికుతూరు తిరిగి అత్తారింటికి వెళ్ళకుండా పరలోకంకు వెళ్ళిపోయింది. ఇతర కులానికి చెందిన వాడిని పెళ్ళి చేసుకోవడంతో పుట్టింటి వారి వేధింపులు తాళలేక నూతన వధువు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఓ వైపు, పుట్టింటి వారే పరువు హత్య చేశారని పెళ్ళికుమారుడి బంధువులు మరోవైపు ఆరోపణలు చేస్తుండటంతో అసలు ఏం జరిగిందనే విషయాలను పోలీసులు నిర్ధారించాల్సి వుంది. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ కాలనీలో చోటు చేసుకున్న ఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. బాలాజీకాలనీలో షౌకత్‌ఆలీ, ముంతాజ్‌లు దంపతులు. వీరికి ముగ్గురు కుమార్తెలు. ఇందులో చివరి కుమార్తె యాస్మిన్(26) చిత్తూరు ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఎ పూర్తి చేసుకుని ఉద్యోగ వేటలో ఇంటి వద్దనే వుండేది. ఈ క్రమంలో ఆర్‌ఎంపి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యాస్మిన్ తండ్రి షౌకత్‌ఆలీ చిన్న కుమార్తె యాస్మిన్‌కు పెళ్ళి సంబంధం ఫిక్స్ చేశాడు. చిత్తూరు రామ్‌నగర్‌కాలనీలో ఒక ముస్లీం కుటుంబంతో సంబంధం పెట్టుకోవాలని నిర్ణయించి యాస్మిన్ పెళ్ళి ముహుర్తం ఖరారు చేశాడు. యాస్మిన్‌కు ఫిబ్రవరి 9వ తేదీ వైభవంగా పెళ్ళి చేయడానికి షౌకత్‌ఆలీ కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో యాస్మిన్ ఆ కుటుంబానికి పెద్ద షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి 9వ తేదీ పెళ్ళి ముహుర్తం ఖరారు అయితే యాస్మిన్ ఫిబ్రవరి 6వ తేదీ ఇంట్లో నుండి పారిపోయింది. యాస్మిన్ ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఎ చదివే సమయంలో తన సహచర విద్యార్థి పూతలపట్టు మండలం పోటుకనుమ గ్రామంకు చెందిన సాయితేజ్‌ను ప్రేమించింది.

# ప్రపంచానికి అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత!

## - రైల్వేలో అధికారికంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 15,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు పేర్కొన్నారు. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పరిస్థితుల్లో ఆనాడు అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్,ప్రభుతులు ఎదుర్కొన్న కష్టాల ఫలితమే నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమావేశంలో రైల్వే అధికారులు హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్,మధుసూదనరావు,జి వాలి, యల్లయ్య,శ్రావణ్ కుమార్,మణికంత, అభిరామ్,సుదర్శన్‌రెడ్డి,మంగాచార్యులు,యం విజయకుమార్,ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్ డివిజనల్ కార్యదర్శి మురళీకృష్ణ,కార్మిక సంఘాల నాయకులు ప్రభాకర్,యస్ విజయకుమార్,మల్లికార్జున,వెటరన్ నాయకులు జి రాముడు,రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,అధికారులు పాల్గొన్నారు.

16-04pg7exHMNWJQE.qxd:16-04pg7exHMNWJQE.qxd 16/04/25 12:22 AM Page 1



# బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల వర్గాల వారికి 42శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శంషాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కుల గణన సర్వే ప్రామాణికంగా సమాచారాన్ని లక్ష మంది ఉద్యోగుల ద్వారా చేయడాన్ని రాహుల్ గాంధీ కూడా ప్రశంసించారని ఆయన తెలిపారు.
కుల గణన దాని తరువాత జరిగిన ప్రక్రియ సబ్ కమిటీ,బీసీ డెడికేటెడ్ కమిషన్ కేబినెట్ అప్రూవల్ జరిగిందని తెలిపారు. సభలో యాక్ట్ 2,3 ద్వారా బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలు,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల ఏప్రిల్ 8 న ఆమోదం పొందింది అని అన్నారు. గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. బిసి ల రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళిందని ఆయన వివరించారు.
ఇటీవల సుప్రీంకోర్టు కూడా బిల్లులను రెండు నెలల్లో విషయాన్ని తేల్చాలని చెప్పిందని తప్పకుండా సానుకూలంగా రాష్ట్రపతినుంచి కూడా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శాసన సభలో బిసి ల రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి .న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సమాచార సేకరణ జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బిసి ల నాయకులు ,కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు ,బీసీ మేధావులను పిలిచి చారిత్రాత్మక ప్రక్రియను పూర్తిచేశామని తెలిపారు. 1931 స్వాతంత్ర్య ఉద్యమ తరువాత జరిగిన కుల సర్వే మళ్ళీ ఇప్పుడు మాత్రమే జరిగిందని ఆయన వివరించారు. ప్రజలకు కులగణనపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ అంశాన్ని సానుకూలంగా పార్టీ పరంగా ప్రజలంతా మనవైపు చూసేలా కార్యక్రమాలు నిర్వహించాలని శాసన సభ్యులు ,మండలి సభ్యులు , పార్లమెంట్ సభ్యులకు కోరడం జరిగింది. దేశంలోనే.ఈ అంశాన్ని తీసుకొని ప్రజల్లో పెద్ద ఎత్తున పార్టీ నేతలు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.



# ప్రతీ ఎమ్మెల్యే వేతనం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలి

### రియల్ లీడర్ అద్దంకి దయాకర్.. సగం జీతం వాళ్లకే: సీఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి విరాళంగా ఇవ్వాలని చెప్పారు. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తే అంటే కుదరదని, భయపడే పరిస్థితిలో పార్టీ లేదని సీఎం హెచ్చరించారు. అద్దంకి దయాకర్ లాగా ఓపికతో ఉండాలని, దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టి.ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం అన్నారు. అద్దంకి దయాకర్‌కు ముందు టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. కానీ సడన్‌గా కొన్ని ప్రత్యేక కారణాల వల్ల కాంగ్రెస్ వెనక్కి తగ్గిందన్నారు.కానీ అద్దంకి దయాకర్ మాత్రం తొందరపడకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఓపికగా పనిచేశారని కొనియాడారు. ఇలా అందరూ కార్యకర్తలు అలాగే పార్టీ నేతలు పని చేయాలని కోరారు. అద్దంకి దయాకర్ తన జీతంలో 10శాతం ఎవరికి, 15శాతం పీసీసీ జీతం ఇస్తున్నారని కొనియాడారు. రెండోసారి ప్రభుత్వాన్ని తీసుకురావడమే మన టార్గెట్ అని చెప్పారు. త్వరలోనే ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా అపాయింట్‌మెంట్లు ఉంటాయిన.. రెండోసారి గెలవడానికి మీ నియోజకవర్గాల్లో ప్రభావితం చేసే పనులను తీసుకురండని.. దగ్గరుండి తానే చేయిస్తానని సీఎం చెప్పారు.



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇబ్రహీంపేట ఐకెపి సెంటర్ దగ్గర అకాల వర్షానికి వడ్లు తడుస్తుండగా అటుగా వెళ్తూ వాహనాన్ని ఆపి ధాన్యంపై కవర్లు కప్పి రైతులకు సహాయం చేస్తున్న జవాన్లు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకురూ.20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ.20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని, ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సిఎం రేవంత్ =12 మంది లబ్ధిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారన్నారు.
మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణానికి సంబంధించి బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామన్నారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ఎఫ్‌టికి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలన్నారు.అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామన్నారు.

# స్త్రీ నిధి నిర్వహణ బాధ్యతలు ఐఏఎస్ అధికారికి అప్పగించాలి

### మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** మహిళలకు రూ.20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్న మాట నిజమే అయితే సంబంధించిన జీవో బయటపెట్టాలని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలకు రెండు సార్లు ఆవే చెక్కులు ఇచ్చినా ఇప్పటికి చెల్లుబాటు కాకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.నవంబర్ 19, 2024 నాడు వరంగల్ లో స్వయం సహాయక సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను సీఎం అందించారు. మళ్ళీ అవే చెక్కులను మార్చి 8, 2025 నాడు ఇందిరా మహిళా శక్తి పేరిట హైదరాబాద్ లో నిర్వహించిన సభలో సీఎం అందించారు.అయితే ఇప్పటివరకు అవి క్లియర్ గాక మహిళా సంఘాల సభ్యులు ఎదురు చూస్తు న్నారని పేర్కొన్నారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు 50 రూపాయలు ఇచ్చి, 75 రూపాయలు ఇస్తున్నం అని ప్రచారం చేసుకున్నరు. మేము నిలదీస్తే మిగతా 25 రూపాయలు విడుదల చేశారు, కానీ ఇవి ఇంకా మహిళలకు చేరలేదు. వెంటనే చెల్లించండి.ప్రతి విద్యార్థి కొలతలు స్వయంగా వెళ్లి తీసుకోవాలని షరతు పెట్టారు.మీరు ఇచ్చే 75 రూపాయలు ఎలా సరిపోతాయి. ఈ కుట్టు ఛార్జీలు 150 రూపాయలకు పెంచాలని మహిళా సంఘాల తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇచ్చే శ్రీనిధి నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం దురదృష్టకరమని చెప్పారు. మొత్తం రుణాలలో 40శాతం వాటా నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ) ఉండటం శ్రీనిధి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నదన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించి శ్రీనిధి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. వడ్డీ లేని రుణాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని, లేదంటే మహిళలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

# రేవంత్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో 2016లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గోపనపల్లిలోని భూ వివాదానికి సంబంధించి రేవంత్‌పై కేసు నమోదు కాగా, రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ పిటీషన్ వేశారు. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

# మిస్‌వరల్డ్‌పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా అధికారులు మంగళవారం చౌమొహల్లా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆధ్వర్యంలోన జరిగిన ఈ సమావేశంలో మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా అతిధులకు ఎటువంటి లోటుపాట్లు జరకుండా చూడాలని, అతిథ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రతకు సంబంధించి ఎటువంటి పొరపాట్లు జరిగినా అంతర్జాతీయంగా అపఖ్యాతి మూటకట్టుకోవాల్సి వస్తుందన్నారు.

# మానసికస్థితి సరిగాలేని ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధి లోని ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో అక్కాచెల్లెళ్లు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. సకాలంలో వివాహం కాకపోవడంతోపాటు ఇద్దరి మానసికస్థితి సరిగా లేకపోవడంతో మనస్తాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డారు. రెండు రోజుల క్రితం అపార్ట్‌మెంట్‌లో నుండి దుర్వాసన వస్తుండడం గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు 100కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించారు. అపార్ట్‌మెంటులోని నాలుగవ అంతస్తులో నివాసముంటున్న వీణ, మీనా నివాసం నుండి దుర్వాసన వస్తుండడాన్ని గమనించిన పోలీసులు తలుపు తెరిచిచూడగా కుళ్లినస్థితిలో హాల్‌లోని మంచంపై వారి మృతదేహాలు గుర్తిం చారు. వెంటనే కార్ఖానా పోలీసులు వారి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కార్ఖానాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వీణ(60), మీనా(59) అక్కాచెల్లెళ్లు 12 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరూ ఒకే ఫ్లాట్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీణ, మీనా తన చెల్లెలు సాధనతో తరచుగా ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేవారని, పదిరోజుల క్రితం చివరగా ఫోన్‌చేసినట్లు తెలిపారు. వీరి కుటుంబంలో ఏడుగురు కుమా ర్తెలు, ఒక కుమారుడు ఉండగా,, వారిలో ఇద్దరు ఇదివరకే మృతి చెందారని పోలీసులు పేర్కొన్నారు. వీరి తండ్రి ఆర్మీలో ఉద్యోగం చేస్తూ పదవీవిరమణ పొందినట్లు పోలీసులు తెలిపారు. అపార్ట్‌మెంట్ వాసులతో మీనా, వీణ సరిగా మాట్లాడేవారు కాదని, వారి మానసికస్థితి కూడా సరిగా ఉండేది కాదని పోలీ సులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వారం రోజుల క్రితమే అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో

# 30 మంది విద్యార్థులకు అస్వస్థత

### ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన ఐదుగురు విద్యార్థులు

### నిలకడగా ఆరోగ్య పరిస్థితి



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ కావడం వల్ల జ్వరంతో బాధపడుతుండగ కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ అవుతుందని దీంతో జ్వరం రావడం వల్ల పిల్లలు అస్వస్థత లోనయ్యారని వారికి సరైన సమయంలో చికిత్స అందించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన దృష్ట్యా కళాశాలలో పనిచేసి స్థానిక ఏ ఎస్ .ఎం. వారిని వెంట బెట్టుకుని అల్లమయగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించగా వైద్యాధికారి డాక్టర్ శివాని వారిని పరిశీలించి చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలను కోరుట్ల ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయగా అక్కడి వైద్యాధికారులు పరిశీలించి వారిని అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం టీ హబులోని ల్యాబ్ కు పంపించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాల సెలవులు ముగిశాక విద్యార్థులు ఎండలో తిరుగకుండా పగటి సమయంలో ఆటలు ఆడకుండా ఉదయము, సాయంత్రం సమయాలలో మాత్రమే ఆటలు ఆడుకో వాల్సిం దిగా సూచించారు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలో వెళ్లాల్సి వచ్చినప్పుడు తలకు టోపీలు గాని, టవల్స్ గాని చుట్టుకోవాలని తెలిపాడు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. విషయం తెలిసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఐడియా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ అంకం సురేశ్, వైద్యాధికారులు డాక్టర్ సమీన, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి వెంకటరమణ, ఎపిడమాలజిస్ట్ వంశీ, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీధర్, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 136 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ

### ముఖ్యమంత్రికి ఆర్టీసీ ఉద్యోగుల కృతజ్ఞతలు



ప్రజావాణికి తరలి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రజావాణీ చొరవతో 136 మంది ఆర్టీసీ ఉద్యోగులను ఆర్టీసీ యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, డా.చిన్నారెడ్డి.దివ్యలకు ఆర్టీసీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేసారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణీ కార్యక్రమానికి ఆర్టీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించిన 136మందిని ఆర్టీసీ తిరిగి విధుల్లోకి తీసుకుంది.ఇందులో కండక్టర్లు, డ్రైవర్లు,మెకానిక్‌లు,సెక్యూరిటీ గార్డులు ఉన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన సుమారు 472మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ తప్పు లను క్షమించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం ప్రజావాణీలో ఇంచార్జి డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలను కొన్ని నెలల క్రితం కల్సి విజ్ఞప్తి చేసారు. చిన్నారెడ్డి, దివ్యలు ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఛైర్మన్‌గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మెంబర్ కన్వీనర్ గా కమిటీని వేసారు.త్రీమెన్ కమిటీ ఆర్టీసీ ఉద్యోగుల విషయాన్ని పరిశీలించి తొలి విడతగా 136మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్వర్వులు జారీ చేసారు.మిగిలిన 336మంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వినేందుకు బ్యాచ్ వారీగా తేదీలను ఖరారు చేసి షెడ్యూల్ ప్రకటించారు. ప్రజాభవన్‌లో మంగళ వారం జరిగిన సిఎం ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు చిన్నారెడ్డి. దివ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 274**

మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 274దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబం ధించి 53, విద్యుత్ శాఖకు సంబంధించి 39, రెవెన్యూ శాఖకు సంబంధించి 51, ఇంది రమ్మ ఇళ్ల కోసం 70 దరఖాస్తులు వచ్చాయి.ప్రవాసీ ప్రజావాణికి 1, ఇతర శాఖలకు సంబంధించి 166 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# పెరిగిన చలివేంద్రాల సంఖ్య

### అత్యవసర నీటిసమస్యల పరిష్కారానికి జిల్లాకు రూ.1 కోటి కేటాయింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పట్టణ, గ్రామీణ కేంద్రాల్లోని బాట సారులు త్రాగు నీటి సమస్యల పరిష్కారం కోసం పంచాయితీరాజ్‌శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో తొలి 6 వేలకు పైగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో అధికారులు 8,090 చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఎక్కడ త్రాగు నీటి సమస్య ఉన్నా పంచాయితీరాజ్ శాఖ నిధుల నుంచి 31 జల్లాలకు కోటి రూపాయల ప్రత్యేక నిధులను విడుదల చేసి వాటిని అత్యవసర తాగు నీటి అవసరాలకు వినియోగించుకునే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలను జారీ చేసింది.గతంలో ఫైనాన్స్ శాఖ నుంచి ప్రత్యేక నిధుల కోసం అనుమతులు ఇచ్చేవారు. కానీ ఏ ఒక్కఏడాది కూడా వాటిని విడుదల చేసిన సందర్భాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు పెట్టుకుని అత్యవసర తాగు నీటి సమస్యల పరిష్కారం కోసం పంచాయితీరాజ్‌శాఖ ఈ కోటి రూపాయాలను కేటాయించింది. ఏదైనా సమస్యతో మిషన్ భగీరథ నీరు అందకపోయినా తమకు కేటాయించిన ప్రత్యేక నిధిని ఖర్చు చేసి ప్రజలకు నీటి సమస్యలు రాకుండా చర్యలు సంబంధిత జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోనున్నారు.

## కంట్లో స్క్రూడ్రైవర్ గుచ్చుకున్న యువకుడికి

# గాంధీ ఆస్పత్రిలో ఆపరేషన్

**హైదరాబాద్ (సికిందరాబాద్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కంటిపైభాగంలో దిగబడిన స్క్రూడ్రైవర్‌ను సికింద్రాబాద్ గాంధీ వైద్యులు విజయవంతంగా తొలగించారు.




రంజిత్ ఆపరేషన్‌కు ముందు, తరువాత

సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి తెలిపిన వివరాలు ప్రకారం మెదక్‌జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన రంజిత్ (21) ఎలక్ట్రికల్ మెకానిక్. ఈనెల 8వ తేదిన మెకానిక్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు స్క్రూడ్రైవర్ కుడి కంటి పైభాగంలో బలంగా దిగబడింది. అదేరోజు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేటు కంటి ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. అక్కడి వైద్యులు 9వ తేదిన నిమ్స్‌కు తీసుకువెల్లానని సూచించారు. నిమ్స్‌లో పరిశీలించిన వైద్యులు 10వ తేదిన గాంధీఆస్పత్రికి రిఫర్ చేశారు. గాంధీ ఆప్తమాలజీ వైద్యులు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి కంటికి ఎటువంటి గాయం కాలేదని, కంటి పైభాగంలో స్క్రూడ్రైవర్ గుచ్చుకుందని నిర్ధారించి న్యూరోసర్జరీ విభాగానికి తరలించారు. గాంధీ న్యూరోసర్జరీ వైద్యులు సుమారు రెండు గంటల పాటు శ్రమించి అరుదైన ఆపరేషన్ నిర్వహించి బాధితరోగి కంటిపై భాగంలో గుచ్చుకున్న స్క్రూడ్రైవర్‌ను విజయవంతంగా తొలగించారు. సర్జరీ అనంతరం రోగి రంజిత్ కోలుకుంటున్నాడని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు.

## వంద రోజులపాటు ప్లాట్‌ఫామ్‌ల మూసివేత

# 120 రైళ్ల దారిమళ్లింపు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రైల్వే ప్రయాణికులకు తాత్కా లికంగా అసౌకర్యం తప్పడంలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభమవుతున్న వేళ రైల్వే ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్టేషన్‌లో భారి స్థాయిలో జరుగబోయే ఆధునీకరణ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థను ఆధునీకరించడంపై విశేషంగా దృష్టి పెట్టడంతో దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాల తరహాలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో బాగంగా దక్షిణ మధ్యరైల్వే అధికారులు స్టేషన్‌ను కూడా ఆధునీకరణలో భాగంగా ఆరు ఫ్లాట్ ఫామ్‌లను వంద రోజుల పాటు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటిం చారు. ఈ మేరకు 100 రోజుల పాటు స్టేషన్ పరిధిలోని మొత్తం ఆరు ప్లాట్‌ఫామ్‌లను మూసివేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో దాదాపు 120 రైళ్లను చర్లపల్లి రైల్వే జంక్షన్, కాచిగూడ,నాంపల్లి, స్టేషన్లకు దారి మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంలో భాగంగా రూ. 720 కోట్ల వ్యయంతో రైల్వే శాఖ ఆధునీకరిస్తుంది. స్టేషన్‌లో ప్రపంచ స్థాయిలో సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. భారీ స్కై కాంకోర్స్, లిఫ్టులు,ఎస్కలేటర్లు, ఫుటవర్ బ్రిడ్జను నిర్మించననున్నారు. ఇందులో 110 మీటర్ల వెడల్పు, 120 మీటర్ల పొడవుతో నిర్మించనున్న భారీ స్కై కాంకోర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందులో రిటైల్ ఔట్లెట్స్, రెస్టారెంట్లు, కియోస్క్ ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ప్లాట్ఫాం నెం.23, 45లలో దాదాపు 50 రోజుల పాటు పనులు కొనసాగనున్నాయి. అక్కడ పనులు పూర్తి అయిన వెంటనే నాలుగు ప్లాట్ఫామ్‌లను పున ప్రారంభించి ప్రారంభిస్తున్నారు. అనంతరం ప్లాట్ఫామ్ నంబర్ 10 వైపు పనులు ప్రారంభిస్తారు. కాగా స్టేషన్ అధునీకరణలో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ భవనం చరిత్రలో కలిసిపోయింది. నాజాం హాయాంలో హైదరాబాద్ స్టేట్ రైల్వేస్ పేరుతో వెలుగు వెలిగిన ఈ స్టేషన్ భవనాన్ని ఆదునీకరణలో భాగంగా ఇప్పటికే నేల మట్టం చేసిన సంగతి తెలిసిందే. ప్రతి రోజు ఈ స్టేషన్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు దాదాపు 3 లక్షల మంది ప్రయాణిస్తుంటారు.

# గన్నవరంలో విమానాశ్రయం ఉండగా.. అమరావతిలో ఎందుకు?

### కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే మళ్లీ భూసేకరణ

### బిఎస్పీ ఎపి సమన్వయకర్త, మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు




మంగళవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిఎస్పీ ఎపి సమన్వయకర్త, మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు, వందన్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అమరావతిలో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం కడతామంటూ, ఇప్పుడు ఏకంగా 44వేల ఎకరాల భూ సేకరణకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని, ఇది రైతుల ప్రయో జనాలకు శరాఘాతమని బీఎస్పీ ఏపీ సమన్వ యకర్త, మాజీ డిజిపి డాక్టర్ పూర్ణచందర్ రావు మండిపడ్డారు. మంగ ళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే మళ్లీ భూసేకరణ చేస్తున్నారుని రైతుల అతి ముఖ్యమైన సమస్యలను పట్టించు కోవడంలేదని ప్రభుత్వంపై మండి పడ్డారు. ప్రస్తుతం ఉన్న భూమిని సమర్థవం తంగా అభివృద్ధి చేస్తే, దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న 288 మంది రైతులకు లాభం కలుగు తుందని కానీ ప్రభుత్వం కార్పొరేట్ అవసరాలపై దృష్టి పెడుతూ, రైతుల భవిష్యత్తును పూర్తిగా విస్మరించడం బాధాకరన్నారు. వ్యవస్థలను బాగు చేస్తారని పాలకులను ఎన్నుకుంటే, వాళ్ల మరింత అవస్థల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతికి ఇప్పటికే 54 వేల ఎకరాల భూమి ఉంది. అది చాలదన్నట్లు మరో 44 వేల ఎకరాలు సేకరిస్తు న్నారన్నారు. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం కడతామని చెబుతున్నారు. విజయవాడ, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా లున్నాయని భోగాపురంలో 2,700 ఎకరాల్లోనే కడుతుంటే ఇక్కడ 57 వేల ఎకరాలు ఎందుకు? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో 5,200 ఎకరాల్లో విమానాశ్రయం ఉంటే, అందులో వాడుతున్నది 750 ఎకరాలు మాత్రమేనని అందులోనే టెర్మినల్స్ అన్నీ ఉన్నాయని 2.8 కోట్ల మంది ప్రయాణికులు దీన్ని వాడుతున్నారన్నారు. అమరావతిలో 2 కోట్ల మంది ప్రయాణికులు రావాలన్నా కనీసం 40 సంవత్సరాలు పడు తుంది. మరి అమరావతి విమానాశ్రయానికి 57వేల ఎకరాలు ఎందుకు? అని ప్రశ్నించారు. పక్క నే ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని విస్తరిస్తే సరి పోతుంది కదా? అని సూచించారు. త్వరలోనే గుంటూరులో భారీ బహిరంగసభ నిర్వహించి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవ గాహన కల్పిస్తాం అని పూర్ణచంద్రరావు పేర్కొ న్నారు. కార్యక్రమంలో బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మాజీ డైరెక్టర్ వందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16-1pg10.qxd:16-1pg10.qxd 16/04/25 10:00 PM Page 1





క్రిస్ గేల్


షాన్ మార్ష్


విరాట్ కోహ్లి


డేవిడ్ వార్నర్


రాబిన్ ఉతప్ప


రుతురాజ్ గైక్వాడ్

# ఆరెంజ్ క్యాప్ హీరో?

## అత్యధిక రన్స్‌పై పోటీ

## అత్యధికసార్లు క్యాప్ గెలిచిన వార్నర్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టైటిల్ వేట రసవత్తరంగా సాగుతోంది. చాలా మ్యాచుల్లో లాస్ట్ ఓవర్ వరకు గెలుపు దోబూచులాడుతోంది. ప్రతి టీమ్‌లో నిమిషాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల హిట్టర్లు ఉండటంతో చివరి వరకు ఎవరు గెలుస్తారో అంచనా వేయలేని పరిస్థితి. అయితే కొందరు ప్లేయర్‌లు స్థిరంగా పరుగులు చేస్తూ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ అటువంటి వారికి ప్రతి సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ అవార్డు ప్రత్యేకం. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి ఆరెంజ్ క్యాప్ ఇస్తారు. ఇప్పటికే ఈ రేసులో చాలా మంది ఉన్నారు. టోర్నీ ముగిసే సరికి పోటీ అమాంతం పెరుగుతుంది. మరి ఇంత పోటీ ఉండే అవార్డును వరుసగా రెండు సీజన్లలో గెలుచుకోవడం అంటే సాధారణ విషయమా? అవును ఐపిఎల్ చరిత్రలో ఏకైక ప్లేయర్ ఈ ఘనత దక్కింది. ఐపిఎల్ హిస్టరీలో వరుసగా రెండు సీజన్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న రికార్డ్ వెస్టిండీస్ స్టార్ క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ వరుసగా రెండు సంవత్సరాలు 2011, 2012లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2011లో ఆర్సీబీ తరఫున 608 రన్స్ కొట్టాడు. ఈ సీజన్‌లో బెంగళూరు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, చెన్నై చేతిలో ఫైనల్‌ఓడిపోయింది. 2012 ఆర్సీబీలో గేల్ 733 పరుగులు చేశాడు. దురదృష్టవశాత్తు ఈ సారి బెంగళూరు ప్లేఆఫ్స్‌కి కూడా చేరలేదు. 2008లో ఐపిఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఆరెంజ్ క్యాప్ ఉంది. మొదటి విజేత ఆస్ట్రేలియాకు చెందిన షాన్ మార్ష్. కింగ్స్ఎలెవన్ పంజాబ్ తరఫున 616 పరుగులు చేశాడు. ఇక కోహ్లికి 2016 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరఫున 973 పరుగులు చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఇవే ఇప్పటికీ ఒక సీజన్‌లో సాధించిన అత్యధిక పరుగులు కావడం గమనార్హం. 2024లో కూడా విరాట్ కోహ్లి 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సాధించాడు. అలాగే డేవిడ్ వార్నర్ అత్యధిక సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2015, 2017 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. ఒకే సంవత్సరంలో ఆరెంజ్ క్యాప్, ఐపిఎల్ ట్రోఫీని ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే గెలుచుకున్నారు. 2014లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున రాబిన్ ఉతప్ప, 2021లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున రుతురాజ్ గైక్వాడ్ ఈ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు.


దివ్య


వైశాలి


హంపీ

# దివ్య విజయంతో శుభారంభం

## హంపీ, వైశాలి డ్రా.. హారిక ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఈ సిరీస్‌లో భాగంగా తొలి రోజు నలుగురు భారత్ క్రీడాకారిణులు పాల్గొనగా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్ దివ్య విజయంతో శుభారంభం చేసింది. ఇక భారత్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి తమ గేమ్‌లను డ్రా చేసుకోగా, ద్రోణవల్లి హారిక పరాజయం చవిచూసింది. పుణేలో జరిగిన తొలి రౌండ్ గేముల్లో భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్ వైశాలితో నల్ల పావులతో ఆడిన ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి 53 ఎత్తుల్లో డ్రా చేసుకుంది. చైనా గ్రాండ్ మాస్టర్ జూ జినెర్ 53 ఎత్తుల్లో హారికపై గెలుపొందింది. బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో పోటీపడ్డ దివ్య దేశ్‌ముఖ్ 53 ఎత్తుల్లో నెగ్గడం విశేషం. భారత్ ప్లేయర్ల గేమ్‌లన్నీ 53 ఎత్తుల్లోనే ముగియడం గమనార్హం. ఇతర తొలి రౌండ్ గేముల్లో బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 85 ఎత్తుల్లో జార్జియాకు చెందిన మెలియా సలోమీపైన, రష్యాకు చెందిఇన పొలీనా షువలోవా 57 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయపై గెలుపొందారు. మొత్తం 10 మంది ప్లేయర్ల మధ్య తొమ్మిది రౌండ్‌ల పాటు ఈ టోర్నీ జరగనుంది.

## ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా శ్రేయస్




**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును ఇండియన్ స్టయిలిష్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గెలుచుకున్నాడు. మార్చి నెలకు గాను ఈ ప్రతిష్టాత్మక పురుస్కారాన్ని అందుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్ర నుంచి పోటీ వచ్చినా, ఆ రేసులో అయ్యర్ టాప్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియన్ బ్యాటర్ అత్యధికంగా 243 రన్స్ స్కోర్ చేశాడు. భారత జట్టు గెలుపుతో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే వరుసగా ఇద్దరు ఇండియన్లకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి నెలలో శుభమన్ గిల్ ఐసిసి మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు వశం చేసుకున్నాడు. మిడల్ ఆర్డర్‌లో అయ్యర్ ఇటీవల కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అద్భుతమైన స్ట్రోక్ ప్లే ప్రదర్శించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. జట్టు ట్రోఫీ గెలవడంతో కీలకంగా వ్యవహించాడు. మొత్తంగా మార్చిలో ఆడిన మూడు వన్డేల్లో అతను 57 సగటుతో 172 రన్స్ చేశాడు. గ్రూపు ఏ మ్యాచ్‌లో కివీస్‌పై 79 రన్స్, ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 45 రన్స్, ఇక ఫైనల్లో 48 రన్స్ చేశాడు. దీనిపై స్పందిస్తూ మార్చి నెలకు ఐసిసి అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అయ్యర్ తెలిపాడు. ఈ గౌరవం తనకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలోనే ఆ అవార్డు రావడంతో నిజంగా ఆ జ్ఞాపకాలను మరిచిపోలేమన్నారు.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..

# ధీరజ్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆర్చరీ-2025 సీజన్ తొలి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారులు తమ సత్తాను చాటారు. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో ముగిసిన ప్రపంచ కప్ స్టేజ్-1 టోర్నమెంట్‌లో భారత్ నాలుగు పతకాలు గెల్చుకుంది. చివరి రోజు పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్ నవంబర్ వన్ బొమ్మదేవర ధీరజ్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కాంస్య పతక మ్యాచ్‌లో 23 ఏళ్ల ధీరజ్ 6-4 (28-28, 28-29, 29-29, 29-28, 30-29) సెట్ పాయింట్లతో స్పెయిన్‌కు చెందిన అండ్రెస్ టెమినో మెడీల్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు సెమీ ఫైనల్లో ధీరజ్ 1-7 (27-28, 28-30, 29-29, 26-30) సెట్ పాయింట్లతో జర్మనీకి చెందిన ఫ్లోరియన్ ఉన్‌రా చేతిలో ఓడిపోయి కాంస్య పతక పోరుకు అర్హత సాధించాడు. ఇక క్వాలిఫయింగ్‌లో 666 పాయింట్లు స్కోరు చేసి ఆరో స్థానంలో నిలిచిన ధీరజ్ బెర్ముడాకు చెందిన కెమిరిన్ పికెరింగ్, రెండో రౌండ్‌లో 7-1తో మెక్సికోకు చెందిన కార్లోస్ రొజాస్, మూడో రౌండ్‌లో 7-3తో భారత్‌కే చెందిన అతాను దాస్‌పై గెలుపొందాడు. అలాగే క్వార్టర్ ఫైనల్లో 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన థామస్ చిరాల్ట్‌పై విజయం సాధించాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 11వ స్థానంలో ఉన్న ధీరజ్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా పనిచేస్తున్నాడు. ఇక ఇదే టోర్నీలో ధీరజ్ రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో అతాను దాస్, తరుణ్‌దీప్ రాయ్‌లతో కలిసి భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. అలాగే ఇదే టోర్నీలో భారత్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ సహచరుడు రిషభ్ యాదవ్‌తో కలిసి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించింది. అభిషేక్ వర్మ, రిషబ్‌యాదవ్, ఓజస్ ప్రవీణ్‌లతో కూడిన భారత్ పురుషుల జట్టు కాంపౌండ్ టీమ్ విభాగంలో కాస్య పతకాన్ని దక్కించుకుంది.

## మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..

# పాక్ చేతిలో వెస్టిండీస్ చిత్తు



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీల్లో పాకిస్థాన్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో పాక్ హ్యాట్రిక్ విజయాలు సాధిస్తోంది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై పాకిస్థాన్ 65 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లలో అఫ్ ఫ్లెచర్, హేలీ మాథ్యూస్, కరిష్మ, రాష్మరాక్ తలో రెండు వికెట్లు తీయగా, అష్మిని మునిసర్, అలియా అలెన్ చెరో వికెట్‌ను దక్కించుకున్నారు. పాకిస్థాన్ బ్యాటర్లలో సిద్రా అమీన్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, మునీబా అలీ 33 పరుగులు, సిద్రానవాజ్ 23 పరుగులు, అలియా రియాజ్ 20 పరుగులు, ఒమైమా సోహైల్ 16 పరుగులు, ఫాతిమా సనా 15 రెండంకెల స్కోర్లు చేశారు.. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన విండీస్ ఫాతిమా సనా (7-0-16-3), రమీన్ షమీమ్ (8.2-1-26-2), నష్రా సంధు (10-0-31-2), సదియా ఇక్బాల్ (8-1-31-1) రెచ్చిపోవడంతో 39.2 ఓవర్లలో 126 పరుగులకే కుప్పకూలింది.

## వాణిజ్యం

# ‘బోయింగ్’ డెలివరీలు తీసుకోవద్దు: చైనా

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా, తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడి భాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్‌లో 20శాతం వాటా చైనాదే అన్న అంచనాలు న్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనా నుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు




బోయింగ్‌కు లభించలేదు. అమెరికా-చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా, డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ‘ఉన్నతాధికారులతో బేరసారాలు’..వదలని పోలీసులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** భారత సిబిఐ అధికారుల కోరిక మేరకు ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. రూ.13,500 కోట్ల పంజాబ్‌నేషనల్‌బ్యాంకు మోసం కేసులో మెహుల్‌పై అభియోగాలున్నాయి. దాంతో అతడిని అప్పగించాలని భారత్ కోరింది. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేసినట్లు తెలిసింది. చోక్సీని త్వరలోనే భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేందుకు గతంలో విశ్వప్రయత్నాలు చేసినట్లు కొన్నిసంస్థలు తెలిపాయి. ఈ మేరకు భారత్‌లోని ఉన్నతాధికారులకు లంచాలు కూడా ఇచ్చినట్లు గతంలో ఆలోపణలున్నాయి. చోక్సీ లంచాల భాగోతంపై ప్రముఖరిపోర్టర్ కెన్నెత్ రిజోక్ తన బ్లాగ్‌లో గతంలో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో అప్పట్లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్‌పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి ఆడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన చోక్సీ ఆంటిగ్వాలో పెద్దఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆయనకు సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో పోలీసు ఉన్నతాధికారి హెన్రీని పలు మార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఛీక్సీ హెన్రీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని సైతం ప్రభావితం చేశారని హైలెట్ చేశారు. క్లార్క్, హెన్రీలు కుట్రపన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాదారాలు తనవద్ద ఉన్నాయని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 15:** వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను తాత్కాలి కంగా వాయిదా వేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఆ సుంకాల జాబితా నుంచి తొలగిస్తూ చేసిన ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 1500 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ 500 పాయింట్లు పైకెగసింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులో రూ.8.7లక్షల కోట్లు పెరిగి రూ.410.24 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 76,852.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,907.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 1577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 500 పాయింట్లు లాభపడి 23,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.77గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నేడు 3 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 1577 రాణించడంలో ఈ రెండు బ్యాంకులే దాదాపు 638 పాయింట్ల మేర దోహదపడ్డాయి. ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుంచి మినహాయింపు లభిస్తుందన్న అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ మంగళవారం 3 శాతం మేర లాభపడింది. సంవర్ధనా మదర్‌సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. అమెరికా మార్కెట్లతో పాటు నేడు ఆసియా మార్కెట్లు రాణించడమూ మన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. జపాన్, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ బలహీన పడదం మనలాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసి వస్తోందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు తరలిరావడం వల్ల రూపాయి మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.



# టిసిఎస్ ఉద్యోగులకు ప్రమోషన్లు

**ముంబై, ఏప్రిల్ 15:** మన దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) గత ఆర్థిక సంవత్సరంలో 1.10 లక్షల మంది నిపుణులకు పదోన్నతులు (ప్రమోషన్లు) కల్పించింది. వృద్ధిని సమర్థవం తంగా నిర్వహించడానికి, ఉద్యోగుల వలసలను నిరోధించడానికి ఈ చర్య తీసుకుంది. వార్షిక వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ ఉద్యోగుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని దీనిని బట్టి తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా గత సంవత్సరం మాదిరిగానే 42,000మంది ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని టీసీఎస్ యోచిస్తోంది. పదోన్నతులు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల వల్ల కంపెనీ ఆర్థిక గణాంకాలపై దాదాపు 1 శాతం ప్రభావం పడిందని సీఎఫ్‌ఓ సమీర్ వెల్లడించారు. గతేడాది డిజిటల్ నైపుణ్యాలు కలిగిన వారిని టీసీఎస్ ఎక్కువగా నియమించుకుంది. మొత్తం నియామకాల్లో ఈ విభాగం వాటా 40 శాతానికి పెరిగింది. అంతకుముందు ఏడాది చూస్తే ఇది కేవలం 17 శాతంగా ఉంది. ప్రారంభ స్థాయి ఉద్యోగుల కోసం టీసీఎస్ నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్‌ను నిర్వహిస్తోంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని ప్రైమ్, డిజిటల్, నింజా వంటి వివిధ విభాగాల్లో నియమిస్తోంది. సంఖ్య 6,07,979కి చేరుకుంది. పూర్తి ఆర్థిక సంవత్సరంలో నికరంగా 6,433 మంది ఉద్యోగులు పెరిగారు. వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ వేరియబుల్ పే చెల్లింపులను కొనసాగిస్తోంది. నాల్గవ త్రైమాసికంలో 70 శాతం మంది ఉద్యోగులకు పూర్తి వేరియబుల్ పే చెల్లించగా, మిగిలిన వారికి వారి పనితీరు ఆధారంగా చెల్లింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఇక ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో తీవ్ర ఒడుదొడుకులకు లోనైన టీసీఎస్ స్టాక్ ఇప్పుడు పుంజుకుంటోంది. మంగళవారం ఇంట్రాడేలో దాదాపు 3 శాతం లాభంతో రూ.3314.40వద్ద గరిష్టాన్ని తాకినా మళ్లీ వెనక్కి తగ్గింది.




# లేఆఫ్స్‌పై డా.రెడ్డీస్ క్లారిటీ

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, 25శాతం ఉద్యోగులను తగ్గించుకునే అవకాశం ఉందనే వార్తలపై తాజాగా సంస్థ అధికారికంగా స్పందించింది. ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఇలా వస్తున్న వార్తలను ఖండించింది. ఇది అవాస్తవమని స్పష్టం చేసింది. అలాంటి చర్యలేమీ తీసుకోలేది వివరించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే కంపెనీ లేఆఫ్స్ కార్యక్రమాన్ని చేపట్టనుందని ఇటీవల వార్తలొచ్చాయి. కంపెనీలోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న 50 నుంచి 55 సంవత్సరాల వయసున్న ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ఆఫర్ చేసినట్లు పుకార్లు వచ్చాయి. అంతేకాకుండా వివిధ విభాగాల్లో యేడాదికి కోటి రూపాయల జీతం పొందుతున్న అనేక మంది ఉద్యోగులను రాజీనామా చేయాలని సంస్థ ఇప్పటికే కోరినట్లు ఆయా వార్తల్లో తెలిపారు. జాతీయ మీడియా సంస్థలతో సహా చాలా ప్రాంతీయ సంస్థలు ఈ మేరకు కథనాలు ప్రచురించాయి. దీనిపై కంపెనీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. సంస్థలో సిబ్బంది తగ్గింపు వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14